THE ANDHRA PATRIKA-MADRAS

త్వరపడుడు! త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం సిందూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం: సూరంపూడి సీతారాం
ఒక్కొక్క భాగము వెల 380
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1

Regd. No M, 1118 సంపుటం 39 సంచిక 36 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 7-5-1952 వెల 1 అణా హాలి 0-1-2

భారత రిపబ్లిక్ అధ్యక్షపదవికి తిరిగి రాజేన్‌బాబు ఎన్నిక

స్పీకర్ పోటీలో శివషణ్ముఖం గెలుపు

శివషణ్ముఖం పిళ్ళై

162 వోట్లుమాత్రమే వచ్చి ఫ్రంట్ అభ్యర్థి ఓటమి

మదరాసు, మే 6 శ్రీ జె శివషణ్ముఖంపిళ్లై 44వోట్ల మెజారిటీతో మదరాసు అసెంబ్లీ స్పీకరు పదవికి నేటి ఉదయం జరిగిన ఎన్నికలలో గెలిచారు. ప్రభుత్వపక్షమైన కాంగ్రెసుపార్టీ బలపర్చిన శ్రీ పిళ్లైగారికి మొత్తం పోలైన 370 వోట్లలో, 206 వోట్లు వచ్చాయి యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంటు బలపర్చిన వారి ప్రత్యర్థి శ్రీ స్వయంప్రకాశంగారికి 162 వోట్లు వచ్చాయి 2 వోట్లు చెల్లలేదు

డిప్యూటీ స్పీకరుగభక్తవత్సలం నాయుడు ఎన్నిక

భక్తవత్సలం నాయుడు (స్వ) డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికయినారు ఆయనకు 198, ఆయన ప్రత్యర్థి విశ్వనాథన్ గారికి 164వోట్లు వచ్చినవి ఒక వోటు చెల్లలేదు

భక్తవత్సలం నాయుడు గారు ఆర్కోణం నాస్తవ్యులు ఈయన్ను కాంగ్రెసుపార్టీ బలపరిచింది

ఇవ్వాళ ఉదయం 11 గంటలకు మౌంటురోడ్ ప్రభుత్వ ఎస్టేటు ఆవరణలోని అసెంబ్లీభవనములో జరిగిన అసెంబ్లీ సమావేశానికి గవర్నరుగారు నియమించిన తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ టి రాజన్ అధ్యక్షతవహించారు.

శ్రీరాజన్ స్పీకరు స్థానములోనికి రాగానే సభ్యులంతా గౌరవసూచకంగా నిలబడ్డారు పంబాపే తాను బాటి కార్యక్రమమును వివరించి సభ్యులంతా ప్రమాణం తీసుకోవటం పూర్తి అయినదని తరువాతి, అంశమైన స్పీకరు, డిప్యూటి స్పీకరు పదవులకు ఎన్నిక జరుగగలదని ప్రకటించి స్పీకరు పదవికి శ్రీజె శివషణ్ముఖంపిళ్లై, శ్రీస్వయం ప్రకాశంగార్ల నామినేషనులు దాఖలయినవని తెలిసి వారిని ప్రతిపాదించిన, బలపర్చినవారి పేర్లను కూడ చదివారు

శ్రీ జె శివషణ్ముఖం గారి పేరును గొతు లచ్చన్న, రాజా సాగి సత్యనారాయణరాజాగార్లు ప్రతిపాదించారు శ్రీపి. తిమ్మారెడ్డి, శ్రీజి సూర్యనారాయణగార్లు బలపర్చారు

స్పీకరు పదవికి ఇద్దరిపేర్లు ప్రతిపాదించబడినందున ఎన్నిక జరుగవలసి వుందని తాత్కాలిక స్పీకరు తెలిపి ఎన్నుకోవలసిన పద్ధతిని వివరించారు తరువాతి స్పీకరు కోరికమీద శ్రీవాగిశగౌడ్ కన్నడములో శ్రీపట్టాభిరామారావు తెలుగులో పుట్టి కృష్ణనాయర్ మళయాళంలో ఎన్నికవిధానమును సభ్యులకు వివరించర్చారు.

ఆపైన శ్రీ రాజన్ డిప్యూటి స్పీకరు ఎన్నికను ఇప్పుడు ఎన్నుకోబడే స్పీకరు జరుపుతారనీ దానికి కూడ ఎన్నుకోవలసిన పద్ధతి ఇదేనని అన్నారు

అభ్యర్థులుగ వున్న శ్రీ స్వయం ప్రకాశం, శ్రీ శివషణ్ముఖం పిళ్లైగార్లు తాము ఓటింగ్ హక్కును వదలుకుంటున్నట్లు తెలియబర్చినట్లు కూడ రాజన్ చెప్పడించి సదాచారమును ఏర్పాటు చేసినందుకు వారిని రాజన్ అభినందించారు

తరువాతి స్పీకరు కార్యదర్శులను అక్షర క్రమంలో సభ్యులను పిలవకలసిందిగ ఆదేశించారు కార్యదర్శులు శ్రీ ఆర్ వి కృష్ణయ్యర్, శ్రీ హనుమంతప్ప గార్లు పేర్లు పిలవగా ఒక్కొక్కరు లేచి స్పీకరు స్థానమునకు ముందువుంచిన రెండు బాలెటు పెట్టెలలో ఓటు చేశారు సభ్యులు ఎవరికి ఓటు చేయదలచిందీ తెలియకుండుటకు గాను స్పీకరు స్థానమునకు ఇరు ప్రక్కల కర్టెనులతో గదులు అమర్చారు

అస్సెంబ్లీలుగ వున్నందున అసెంబ్లీ కార్యదర్శి గారు బాలెటు పెట్టెను కల్యాణసుందరం, వరదాచారి గార్లదగ్గరకు తీసుకొనివెళ్లి వారిచేత ఓటు చేయించారు

ఎన్నిక ఫలితం ప్రకటించ బడే వరకు సభ్యులందరూ ఏమవుతుందా అనే ఆదుర్దాలో వున్నట్లు కనిపించారు పార్టీ విప్‌లు ఎన్నిక ప్రారంభ మయ్యేవరకు చాల చలాకీగ హుషారుగ వున్నట్లు కనిపించారు పది ప్రారంభమైన 15 నిమిషాల వరకు శ్రీమతి కోటమ్మరెడ్డిగారు ఎదిలో కనబడనందున శ్రీమతి సౌందరన్ రామచంద్రన్ ఎన్నికలో పాల్గొనలేదు

ఎన్నికలో పాల్గొనగలసిన మొత్తం 4057 మంది సభ్యులలో నూ 3559 మంది వోటు చేశారు ఇందులో 78 చెల్లలేదు వోటు చేసిన వారిలో ఇద్దరు మాత్రమే పోస్టుద్వారా వోటు చేశారు మొత్తం 6,90,557 వోట్లలో 6,05,886 వోట్లు పోలు అయినవి అందులో 84% రాజేన్ బాబుకూ, 15% ప్రొ షాకూ, మిగిలిన వారందరికీ కలిపి 1% వచ్చినవి

చాలా రాష్ట్రాల్లో రాజేన్‌బాబుకు అత్యధిక సంఖ్యాబలం వచ్చింది అందులోనూ కాశ్మీర్, భూపాల్ రాష్ట్రాలు పూర్తిగా ఆయనకే వోటు చెసినవి ప్రొ॥ షాకు మద్రాసు, హైదరాబాద్, ఒరిస్సా, పెప్సూ, పశ్చిమ బెంగాల్ ఇలో ఎక్కువబలం వచ్చింది.

మొత్తం 628 మంది పార్లమెంటు సభ్యులోను వోట్ల పంపిణీ ఈ విధంగా ఉన్నది- రాజేన్‌బాబు 569, ప్రొ॥ షా 88, భట్టీ 4, చౌధరీ హరీ రాం 2.

వివిధ రాష్ట్రాల్లోనూ రాజేన్‌బాబు, ప్రొ॥ షాలకు ఈ కింది విధంగా వోట్లు వచ్చినవి

మద్రాసు - రాజేన్‌బాబు 197, షా 141, ఒరిస్సా - రాజేన్‌బాబు 68, షా 46, హైదరాబాద్ - ప్రొ॥ షా 48, పెప్సూ - ప్రొ॥ షా 26, తిరువాన్కూర్ కొచిన్ - ప్రొ॥ షా 88; పశ్చిమ బెంగాల్ - ప్రొ॥ షా 47; బొంబాయి - రాజేన్‌బాబు 226, ప్రొ॥ షా 24, బీహార్ - రాజేన్‌బాబు 229, ప్రొ॥ షా 18, మధ్యప్రదేశ్ - రాజేన్‌బాబు 187, ప్రొ॥ షా 4; అస్సాం - రాజేన్‌బాబు 88, ప్రొ॥ షా 6, పంజాబ్ - రాజేన్‌బాబు 100, ప్రొ॥ షా 17

కౌన్సిల్ ఛైర్మన్‌గా డా॥ చరియన్ ఎన్నిక

ఫ్రంట్ అభ్యర్థి జ్ఞానముత్తు ఓటమి: ఉపాధ్యక్షుడుగా అల్లాపిచ్చెగెలుపు

మద్రాసు, మే 6 మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షుపదవికి డా॥ పి వి చరియన్‌గారు 35 వోట్ల మెజార్టితో గెలిచారు వీరు కాంగ్రెసుపార్టీ బలపరిచిన అభ్యర్థి కౌన్సిల్ ఉపాధ్యక్షుపదవికి జరిగిన పోటీలో కూడా కాంగ్రెసు బలపరచిన అభ్యర్థి అల్లా పిచ్చెగారు గెలుపొందారు

అధ్యక్షుపదవికి పోటీచేసిన ఫ్రంట్ అభ్యర్థి అలెగ్జాండర్ జ్ఞానముత్తు, ఉపాధ్యక్షు పదవికి పోటీగా నిలచిన గుడిపూడి సూర్యనారాయణగార లు వరసగా 17 వోట్లు, 16 వోట్లువచ్చి ఓడిపోయారు

డా॥ చరియన్

మద్రాసు, లెజిస్లిటివ్ కౌన్సిలు అధ్యక్షులుగా డా॥ పి వి చెరియన్ గారికి 52 ఓట్లు, అలెగ్జాండర్ జ్ఞానముత్తుగారికి 17 ఓట్లు వచ్చినందున డా॥ చెరియన్‌గారు ఎన్నికైనారని గవర్నరుగారిచే తాత్కాలికాధ్యక్షులుగా నియమింపబడిన వి భాష్యం అయ్యంగారు ఇవాళ సెక్రటేరియట్ లెజిస్లేటివ్ కౌన్సిలు హాలులో జరిగిన ఎన్నిక అనంతరం 12 గం లకు ప్రకటించారు అనంతరం ఉపాధ్యక్షు పదవికి పోటీచేసిన అల్లాపిచ్చెగారికి 51 ఓట్లు, గుడిపూడి సూర్యనారాయణగారికి 16 ఓట్లు వచ్చినవనీ, అల్లాపిచ్చెగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారని డా॥ చెరియన్‌గారు ప్రకటించారు చెయిర్మన్ డా॥ చెరియన్ గారిని ఉపాధ్యక్షులు అల్లాపిచ్చెగారిని కాంగ్రెసుపార్టి బలపరిచింది యుపి డెమోక్రటిక్ ఫ్రంటు అలెగ్జాండరు జ్ఞానముత్తుగారిని, గుడిపూడి సూర్యనారాయణ గారిని బలపరిచింది అధ్యక్షు ఎన్నిక కార్యక్రమం దాదాపు గంటసేపు సాగినది 73 సభ్యులలో 69 మంది ఓటింగులో పాల్గొన్నారు డా॥ లక్ష్మణస్వామి మొదల్యారుగారు ప్రమాణం తీసుకోలేదు ప్రమాణం తీసుకున్న పోలిస్టు పార్టి సభ్యులు బ్యారా పంకట సుబ్రహ్మణ్యంగారు హాజరుగా లేరు తాత్కాలికాధ్యక్షులు ఎన్నిక ఫలితాన్ని ప్రకటించి డా॥ చెరియన్ గారిని అధ్యక్షు స్థానాన్ని అలంకరించవలసిందిగా కోరారు

సభ్యులు పూర్వధ్వాసాలు చేయగా ముఖ్యమంత్రి రాజగోపాలాచారి గారు ఒకవంక, ప్రతిపక్షనాయకులు ఎస్, వి ఆదిత్యనుగారు మరియొకవంక డా॥ చెరియన్ గారిని అధ్యక్షుస్థానం వరకు తీసుకొని వెళ్ళి అధ్యక్షుస్థానంలో కూర్చోబెట్టారు ఎస్ వి. ఆదిత్యనుగారు ప్రతిపక్షనాయకులు శాసనసభా ప్రాంగణంవద్ద శ్రీ ప్రొ. కోడ్ 144 సెక్షనుక్రింద నిషేధపుత్తర్వు జారీ చేయడం ప్రజలు, ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులు కూర్చుటలను తృణీకరించినదేనని అందువల్ల అత్యవసర పరిస్థితి ఏర్పడినదనీ, జ్ఞాన్ని చర్చించడానికి సభను వాయిదా వేయాలని తీర్మానం ప్రతిపాదించడానికి సభ్యులు అనుమతి అర్థించారు.

వాళ్లకు చెరియనుగారు అతీర్మానం క్రమంగా ఉన్నదో, లేదో తాను పరిశీలించడానికి ఇంకా వ్యవధిచిక్కలేదనీ, ముందు ఉపాధ్యక్షుని ఎన్నిక జరగవలసి ఉన్నదనీ చెప్పి అధ్యక్షులు పేర్లు చదివి వినిపించారు అక్షరక్రమములో ఆరగంటసేపు ఎన్నిక జరిగాక, ఎం పి గోవిందమీనాక్ (ప్రజా), శ్రీమతి మంజాభాషిణి (కాంగ్రెసు) సభ్యులుగా అభ్యర్థులు నియమించారు

ఉపాధ్యక్షుని ఎన్నిక

ఓటు లెక్కల అయ్యాక ఉపాధ్యక్షులుగా పోటీచేసినవారిలో జ్ఞానముత్తు పిచ్చెగారికి 51 ఓట్లు, శ్రీ గుడిపూడి సూర్యనారాయణగారికి 16 ఓట్లు వచ్చినవనీ, అల్లాపిచ్చెగారు కౌన్సిలు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడి వారని ప్రకటించారు 3 ఓట్లు చెల్లని ఓట్లు అయినాయన్నారు

అనంతరం అధ్యక్షు ఉపాధ్యక్షు స్థానాలకు ఎన్నుకోబడిన వారిని అభినందిస్తూ గౌ॥ చక్రవర్తి రాజగోపాలాచారిగారు, అలెగ్జాండర్ జ్ఞానముత్తు, సర్ మహమ్మద్ ఉస్మాన్, వి చక్రయ్యశెట్టి, డా॥ ముత్తులక్ష్మీరెడ్డి, ఎం పి గోవిందమీనాక్, కె బాలసుబ్రహ్మణ్యఅయ్యర్ ప్రభృతులు అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు గుణగణాలను ప్రశంసించారు ప్రతిపక్షనాయకులు ఆదిత్యన్ గారు అధ్యక్షులు పూర్వాధ్యక్షులకు శెశే ప్రతిపక్షుల ఎడ సౌమ్యభావంతో మెలగగలరని ఆశిస్తున్నామన్నారు

మాగంటి సీతారామవాసుగారు తెనుగులోను, ఇంగ్లీషులోను మాట్లాడుతూ డా॥ చెరియన్‌గారు మేయరుగానూ, ఉపాధ్యక్షులుగా ఉన్నప్పుడు ప్రకటించిన ఆ ఎన్నికలబిల్లు చర్చిల్ ప్రభుత్వం నిష్కర్షించాలని ప్రజలు కోరుతున్నట్లు లేబర్ పార్టీ పత్రిక డెయిలీ హెరాల్డు పవాలు చేసింది

(2-వ పేజీ తరువాయి)

(2-వ పేజీ తరువాయి)

పాకిస్థాన్-బెలుచీ రాజ్యాల సరిహద్దు

ఆఫ్‌గనిస్థాన్ ఆశ్చర్యము

కాబూల్, మే 6 పాకిస్థాను, బెలుచీ రాజ్యాలయిన కాలట్, ఖారాన్, లాసీలమధ్య సరిహద్దుగీటును నిర్ణయించు పాకిస్థాను నిశ్చయించిందనే వార్త యిప్పటి అధికారవర్గాల వారికి ఆశ్చర్యం కలుగజేసింది ఈ సందర్భమున యిప్పటి అధికారవర్గాల వారు ఇలా అన్నారు: "ఈస్వతంత్రరాజ్యాలఅంగీకారం లేకుండా పాకిస్థాన్ చేసిన సరిహద్దు నిర్ణయాన్ని ఆఫ్‌గనిస్థాను పరిగణించదు పాకిస్థాను ఈ రాజ్యాల్లోకి అక్రమంగా ప్రవేశించినట్లు ఆఫ్‌గన్ ప్రభుత్వం భావిస్తుంది



బ్రిటన్‌లో త్వరలోనే తిరిగి ఎన్నికలు

లేబర్ పార్టీ ఆశాభావం

లండన్ మే 6 మరి మూడు నాలు గళ్లపాటు కన్సర్వేటివ్ పార్టీనిమంత్రిగా ప్రభుత్వం పాలించగలదని గడచిన శనివారం నాడు కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ చెల్లడించిన ఆశాభావం నిజమయినదని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకులు మేజే ఉత్సవాల్లో పసూధానం ఇచ్చారు

లేబర్ నాయకుడు అట్లీ గ్లాస్గోలో మాట్లాడుతూ చర్చిల్ ప్రభుత్వం ఇంకా అతి స్వల్పకాలమే ఉండగలదనీ, మూడు నాలుగేళ్లు స్థిరంగా ఉండగలదని చెబుతున్న చర్చిల్ ప్రభుత్వం 5 సెలలనుంచీ ఎంతో అస్థిమితంగా నడుస్తున్నదని విమర్శించారు బెవాన్, గేట్ స్కెల్ మొదలైనవారు ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు

బ్రిటిషు పత్రికలు చర్చిల్ ప్రసంగాన్నీ, లేబర్ నాయకుల ప్రసంగాలనూ పరిమితుచేసినవి చర్చిల్ ప్రభుత్వానికి కొంతికాల వ్యవధి ఇవ్వటం న్యాయమని టైమ్స్ పత్రిక సూచిస్తగా, కన్సర్వేటివ్ ప్రభుత్వం గడచిన అయిదారు సెలలలోనూ ప్రజలు పెట్టుకున్న ఆశలకు తగినట్లు వ్యవహరించలేకపోయిందని మాంచెస్టర్ గార్డియన్ హెచ్చరించింది లేబర్ పార్టీకూడా ఎన్నికలకు త్వరపడటంలేదనీ, ఆ పార్టీ ఎటాగయితే తన కలతలను పరిష్కరించుకోవలసి ఉన్నదనీ ఆ పత్రిక వ్రాసింది. లేబర్ నాయకుల ఆశాభావానికి కారణం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి లభించిన విజయాలే కారణమని చాలా పత్రికలు ప్రకటించినవి ఆ ఎన్నికలబిల్లు చర్చిల్ ప్రభుత్వం నిష్కర్షించాలని ప్రజలు కోరుతున్నట్లు లేబర్ పార్టీ పత్రిక డెయిలీ హెరాల్డు పవాలు చేసింది

అమెరికా ఉక్కు పరిశ్రమ

వాషింగ్టన్, మే 4: ఉక్కు కార్మికుల ప్రతినిధులకు ఉక్కు పరిశ్రమల యజమానులకు కార్మికుల వేతనాల విషయమై జరుగుతున్న సంప్రతింపులు విఫలమైనాయి ఉభయపక్షాలకు రాజీకుదర్చడానికి ప్రభుత్వం తాను చేయగలసిన ప్రయత్నాలన్నీ చేస్తూనే వుంటుందని అధ్యక్షుడు ట్రూమన్ ఉభయపక్షాలవారినీ తిరిగి సమావేశపరచగలమని, ట్రూమన్ నిన్నటి రోజున ఏకగ్రీవంగా తీర్పు చెప్పారి

నేపాల్ టిబెట్ సంబంధాలు

ఖాట్మాండూ, మే 6: నేపాల్ ప్రభుత్వం టిబెటులో ఉన్న తన ప్రతినిధికి రాయబారి హోదాను ఇవ్వబోతున్నట్లు ఇండియాలో ఇటీవల ప్రచారమయిన ఒకవార్తను నేపాల్ ప్రధాని కోయిరాలా నేడిక్కడ ఖండించారు ఈవార్తపూర్తిగా నిరాధారమయినదనీ, అనిశ్చయమైనదనీ తాను విన్నదూ చర్చించలేదని అయన తెలియజేశారు

నేపాల్‌లోని భారత సైనిక సంఘ నాయకుడు మేజర్ జనరల్ పరంజెపేని నేపాల్ సర్వసేనానిగా నియమించినట్లు వచ్చిన వార్తలను ఒక నేపాల్ ప్రభుత్వోద్యోగి ఇటీవలే ఖండించి ఉన్నారు.

అనంతశయనం అయ్యంగారికి ఒరిస్సా గవర్నర్ పదవి

తిరుపతి మే 6: భారత యూనియన్ పార్లమెంటు మాజీ డిప్యూటి స్పీకరును, మాడభూషి అనంతశయనం అయ్యంగారును, ఒరిస్సా రాష్ట్రానికి ఆపఘాలీస్థానానికి గవర్నరుగా నియోగించబడవచ్చునని సమాచారం తెలియవచ్చినది స్వ వి

బొంబై పంజాబ్ శాసనసభల అధ్యక్షులు: కాంగ్రెస్‌వారి ఎన్నిక

బొంబై, మే 6: కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ డి కె కుంతీగారు నేడు బొంబాయి ఎసెంబ్లీ స్పీకర్ గా ఎన్నికయినారు శ్రీకుంతీ గారికి 248 ఓట్లు, ప్రతిపక్ష వర్గాలన్నీ కలిసి నిల్వబెట్టిన అభ్యర్థి శ్రీ దలాల్‌కి 45 వోట్లు వచ్చాయి ముఖ్యమంత్రి శ్రీమొరార్జీ దేశాయి గారున్నూ ప్రభుత్వ ప్రతిపక్ష వర్గ నాయకుడున్నూ శ్రీ కుంతీ గారిని అభినందించారు సభ్యుల హక్కులను రక్షించడంలోను, చర్చలస్థాయి ఉన్నతంగా వుంచడంలోను తాము తోడ్పడతామని ప్రతిపక్షవర్గ నాయకుడు హామీయిచ్చాడు అధ్యక్షుని ఆజ్ఞలను యావన్మంది సభ్యులు శిరసా వహించాలనడానికి యెట్టి సందేహము లేదని ముఖ్యమంత్రి అన్నారు

డిప్యూటీ స్పీకర్ పదవికి గూడా కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికయినాడు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొంతీ గారు ప్రతిపక్ష వర్గాలన్నీ కలసి నిల్వబెట్టిన శ్రీ పి ఆర్ పటేలును ఓడించారు

ఇంతకు ముందుగానే బొంబాయి కాన్సిలు కాంగ్రెసు అభ్యర్థి, బి ఎస్ హుకేరీకర్ గారిని ఏకగ్రీవంగా అధ్యక్షుపదవికి ఎన్నుకున్నది కాంగ్రెసు అభ్యర్థి అయిన వామన్ రావ్ విమాయే ఉపాధ్యక్షుపదవికి ఎన్నికయినారు

పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ పదవికి సత్యపాల్ ఎన్నిక

సిమ్లా, మే 6: పంజాబు ఎసెంబ్లీ స్పీకర్ పదవికి కాంగ్రెసు అభ్యర్థి డా॥ సత్యపాల్ నేడు ఎన్నికయినారు తాత్కాలిక అధ్యక్షు కింద పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ భీమసేన సచార్ ప్రతిపాదించారు డెవలప్‌మెంటు శాఖ మంత్రి బలపరిచారు.

పార్లమెంటుసభ్యులకు నెల జీతాలు

న్యూఢిల్లీ, మే 6: పార్లమెంటు సభ్యులకు నెలజీతాలు యేర్పాటుచేసే సూచన వోకటి యిప్పుడు న్యాయశాఖ వారి విచారణలోవున్నది. ఈ సూచన అమలులోనికి వచ్చేయెడల పార్లమెంటు సమావేశ సమయమున సభ్యులకు నెలకు రూ. 400 జీతమున్నూ, దినభత్యమునున్నూ లభ్యమయ్యే అవకాశం కలదు, పార్లమెంటు సభ్యుల జీతభత్యాలకు సంబంధించిన బిల్లును తియారుచేసే ప్రయత్నంలో న్యాయశాఖవారు ప్రపంచమునందలి వివిధ దేశాల్లో అమలులోనున్న పద్ధతి విషయమై విషయజాలం సేకరించారు మే 18 లేదీన యేర్పడే కొత్తప్రభుత్వం ఈ సిద్ధాంతాన్ని ఆమోదించగానే బిలు ప్రతిపాదనకు నోటీసిస్తారని అనుకొంటున్నారు ఇప్పుడు పార్లమెంటు సమావేశ సమయమున సభ్యులకు రోజుకు 45 రూపాయలు అలవెన్సు ముటుతున్నదని పాఠకులకు జ్ఞాపకం చేయదగును

ప్రత్యర్థులకంటే ఐదురెట్లు ఓట్లు: అధికార ప్రకటన

కె. టి. షా, ధట్టే ప్రభృతులఓటమి

న్యూఢిల్లీ, మే 6 భారతప్రభుత్వాధ్యక్షపదవికి డా॥ రాజేంద్రప్రసాద్ తిరిగి ఎన్నిక అయినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడినది మిగిలిన ప్రత్యర్థు లందరికీ వచ్చిన వోట్లకు 5 రెట్లు రాజేన్‌బాబుకు వచ్చినవి

రాజేన్‌బాబుకు 5,07,400 వోట్లు, వామపక్షాలచే బలపరచబడ్డ ప్రొ కె టి షాకు 92,827, ఎల్ జి. ధట్టేకి 2 672, హరిరాంకి 1,954, కృష్ణకుమార్ చటర్జీకి 553 వోట్లు వచ్చినవని రాజేన్‌బాబు ప్రతినిధి పటేశివంద్ర ప్రకటించారు

వోట్ల లెక్కింపు నేటి ఉదయం 11 గంటలకు ప్రారంభమయింది మొత్తం 84 పెట్టెల్లోనూ 10 పెట్టెల్లో వోట్లు ఒకగంటలోపలే పూర్తిఅయినవి లెక్కింపు జరిగేటప్పుడు రాజేన్‌బాబు ప్రతినిధిగా భారత ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి పటేశివంద్ర హాజరయినారు అభ్యర్థుల్లో ఒకరయిన ధట్టే గారుకూడా హాజరైనారు. 10,527 వోట్లు రద్దయినవి

మధ్యాహ్నం 1 40 వరకూ వోట్ల వివరాలు ఈ విధంగా ఉన్నవని ధట్టే గారు తెలియచేశారు

రాజేన్‌బాబుకు పార్లమెంటునుంచి 529, రాష్ట్ర ఎసెంబ్లీలనుంచి 2862, ప్రొ కె టి షాకు పార్లమెంటునుంచి 88, రాష్ట్ర ఎసెంబ్లీలనుంచి 478, ధట్టేకి పార్లమెంటునుంచి 4, ఎసెంబ్లీలనుంచి 9, హరిరాంకు పార్లమెంటునుంచి 3, ఎసెంబ్లీలనుంచి 9 వోట్లు వచ్చినవి చటర్జీగారికి పార్లమెంటు వోటు ఒక్కటీ రాలేదు ఎసెంబ్లీవోట్లు 5 మాత్రం వచ్చినవి

సరిగా 3 గంటలకు రిటర్నింగ్ ఆఫీసర్ యం యన్ కౌల్ ఎన్నిక ఫలితాన్ని ప్రకటించారు

శాశ్వతరాజ్యాంగ నియమాల క్రింద భారతి ప్రభుత్వాధ్యక్షుపదవికి ఎన్నిక జరగటం ఇదే మొదటి సారి, రాజేన్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నిక అయినవి తాత్కాలిక రాజ్యాంగ నియమాలకింద నే

అధ్యక్షుని ఎన్నికలో పాల్గొనవలసిన మొత్తం 4057 మంది సభ్యులలో నూ 3559 మంది వోటు చేశారు ఇందులో 78 చెల్లలేదు వోటు చేసిన వారిలో ఇద్దరు మాత్రమే పోస్టుద్వారా వోటు చేశారు మొత్తం 6,90,557 వోట్లలో 6,05,886 వోట్లు పోలు అయినవి అందులో 84% రాజేన్‌బాబుకూ, 15% ప్రొ షాకూ, మిగిలిన వారందరికీ కలిపి 1% వచ్చినవి

చాలా రాష్ట్రాల్లో రాజేన్‌బాబుకు అత్యధిక సంఖ్యాబలం వచ్చింది అందులోనూ కాశ్మీర్, భూపాల్ రాష్ట్రాలు పూర్తిగా ఆయనకే వోటు చెసినవి ప్రొ॥ షాకు మద్రాసు, హైదరాబాద్, ఒరిస్సా, పెప్సూ, పశ్చిమ బెంగాల్ ఇలో ఎక్కువబలం వచ్చింది.

మొత్తం 628 మంది పార్లమెంటు సభ్యులోను వోట్ల పంపిణీ ఈ విధంగా ఉన్నది- రాజేన్‌బాబు 569, ప్రొ॥ షా 88, భట్టీ 4, చౌధరీ హరీ రాం 2.

వివిధ రాష్ట్రాల్లోనూ రాజేన్‌బాబు, ప్రొ॥ షాలకు ఈ కింది విధంగా వోట్లు వచ్చినవి

మద్రాసు - రాజేన్‌బాబు 197, షా 141, ఒరిస్సా - రాజేన్‌బాబు 68, షా 46, హైదరాబాద్ - ప్రొ॥ షా 48, పెప్సూ - ప్రొ॥ షా 26, తిరువాన్కూర్ కొచిన్ - ప్రొ॥ షా 88; పశ్చిమ బెంగాల్ - ప్రొ॥ షా 47; బొంబాయి - రాజేన్‌బాబు 226, ప్రొ॥ షా 24, బీహార్ - రాజేన్‌బాబు 229, ప్రొ॥ షా 18, మధ్యప్రదేశ్ - రాజేన్‌బాబు 187, ప్రొ॥ షా 4; అస్సాం - రాజేన్‌బాబు 88, ప్రొ॥ షా 6, పంజాబ్ - రాజేన్‌బాబు 100, ప్రొ॥ షా 17

సకాలంలో ఎన్నికలఖర్చు వివరాలు పంపని ఫలితం

ఒరిస్సా శాసనసభకు పోటీచేసిన వారిలో 140 మంది అనర్హులని నిర్ణయం

కటక్, మే 5: సెంట్రల్ జనరల్ ఎన్నికలలో ఒరిస్సా శాసన సభకు జరిగిన ఎన్నికలలో పాల్గొనగోరి 692 మంది అభ్యర్థులలోను 140 మందిని ప్రజాప్రాతినిధ్యం చట్టం సెక్షను 7-(సి)ని అనుసరించిన్నీ, సెక్షను 149ను అనుసరించిన్నీ అనర్హులు కింద ప్రకటించారు

ఈ 140 మందిలోను చాలామంది ఎన్నికల ఖర్చును గూర్చిన లెక్కలను ఎన్నికల కమిషన్ వారికి సమర్పించడంలో శాస్త్రం చేసారు మరి కొంతమంది చట్టం నిర్ణయించిన విధంగా సమర్పించ లేకపోయారు

ఈ విధంగా అనర్హులుగా ప్రకటింపబడినవారి 10 మంది ఎన్నికలలోగెల్చిన సభ్యులు గూడా వున్నారు ఈ పదిమందిలోను 7 గురు కాంగ్రెసువారు ఈ 7 గురు కాంగ్రెసు వారిలో డిప్యూటీమంత్రిగా వున్న శ్రీ తీర్థవాసి ప్రధాన గూడా ఒకరు ఈయన సంబల్‌పూర్ జిల్లా తాలూకా కార్గానియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికయినాడు రక్షిత మంత్రివర్గంలోను ఇద్దరు గణతంత్ర పరిషత్తు పార్టీకు సభ్యులు, ఒకరు సోషలిస్టుపార్టీ తాలూకువారు

పోలీసు పీకు 15 రోజులలోగా ఎన్నికల కమిషన్ వారికి తమ వంకతిని సూర్చి విన్నవించుకుని ఈ అనర్హత్వాన్ని పోగొట్టుకోగల సౌకర్యం వుంది.

వాషింగ్టన్, మే 5 అమెరికా సెనేట్ ఈవేళ అధ్యక్షుడు ట్రూమన్ విదేశసహాయబిల్లు సెనేట్ సైనికకమిటీ పునః పరిశీలనార్థం పంపడానికి నిర్ణయించింది.

1954 లో రష్యావల్ల అమెరికాకు ప్రమాదం

వాషింగ్టన్, మే 5: హోయిట్ యూనియన్ అంతకంతకూ సైనిక బలాన్ని పెంచుకుంటున్నదనీ, 1954 సంవత్సరాల దీనివల అమెరికాకు తీవ్ర ప్రమాదం రాగలదనీ అమెరికన్ యుద్ధశాఖాధిపతి జనరల్ బ్రాడ్లీ నేడు సెనేట్ వ్యయనిర్ణయాల కమిటీలో వాఙ్మూలం ఇస్తూ హెచ్చరించారు.

రక్షణ కార్యక్రమాలకోసం ఏడాదికి 4600 కోట్ల డాలర్లను మించి ఖర్చు చేయరాదని ప్రజాప్రతినిధి సభ చేసిన సవరణను ప్రతిఘటిస్తూ ఈయన ఈ హెచ్చరికను చేశారు

జర్మన్ శాస్త్రజ్ఞుల నుంచి, పోల్స్ వంటి పశ్చిమ రాజ్యాల శాస్త్రజ్ఞుల నుంచీ రష్యా చాలా అటం రహస్యాలను సేకరించిందని ఆయన అన్నారు

అమెరికా రక్షణ శాఖ ఈ ఏడు రక్షణ సమ్మాళాల కింద 5200 కోట్ల డాలర్లను కోరింది

పారిస్, మే 5: "దురాక్రమణ జాడకు ఎక్కడ గొడితే గబ్బిలాలు తగులుతుందో అక్కడ దెబ్బ తీయకపోతే తప్పుతుంది" అని దేశాలకు ఉన్నది ఎర్రసేనలు ఎక్కడ దురాక్రమణ చేస్తే, అక్కడ దానిని కాదుకొనటంకన్నా, దెబ్బకు దెబ్బ తీయటంవల్ల, దురాక్రమణను అరికట్టటం సులభం" అని ప్రెసిడెంటు ట్రూమన్‌కి దూరప్రాచ్య సలహాదారు జాన్ ఫోస్టర్ డెలెసు నేడిక్కడ సూచించారు.

నీటి ఎద్దడి నివారణకు హైద్రాబాదు ప్రభుత్వ కృషి

హైదరాబాదు మే 5: గుల్బర్గా సిటీ, వర్సాసీటిల్లాలో నీటిఎద్దడి తీర్చడానికై అక్కడ వాటర్ వర్క్సు ప్రణాళికలు ప్రారంభించి కొనసాగించుటకు హైదరాబాదు ప్రభుత్వంవారు 24 లక్షల రూపాయలు మంజూరుచేశారు వాటర్ వర్క్సు ఆరంభించే ప్రదేశాలు కనిపెట్టడానికి స్థానికపరిపాలన మంత్రి అజ్జాగారిని పంపించినట్లు తెల్పుతూ తెల్పారు.

గంటల పంచాంగం

శోభన సంవత్సర వైశాఖ శు॥ త్రయో॥
1952 మే 7 బుధవారం
బు॥ తదియోదయ తే 4-16 సూర్యోదయ 8-56
వర్జ్యం లా 11-57 ల 1-38 వు
శు॥ చతుర్దశి మే 8 శుక్రవారం
శు॥ చతుర్దశి లా 8-17 చిత్ర వ 4-1
వర్జ్యం లా 9 29 ల 11-8 వు

ఆంధ్రపత్రిక

ఒక రోజుకు మొదటిరాత్రి ఉదయం ఉత్పత్తి అయిన ఉత్తమ సమాచారం కలిగి ఆ రోజులకు జరిపేయడానికి సమర్థమైనదు కరమదర్శకత్వమును కెల్గి (మహాపురుషము)

నవదళ సం॥ వైశాఖ శు॥ త్రయో॥
బుధవారం

స్పీకర్, ప్రెసిడెంట్ ఎన్నిక

రాష్ట్ర కాన్సిల్ ప్రెసిడెంటుగ డాక్టరు చెరియన్, అసెంబ్లీ స్పీకరుగ శ్రీ జె శివషణ్ముగం పిళ్లై ఎన్నికైనారు. డాక్టర్ చెరియన్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శివషణ్ముగం పిళ్లెగారిని కాంగ్రెసు పార్టీ బలపరిచింది. కాన్సిల్‌లో కాంగ్రెసు పార్టికి మెజారిటీ వుంది. అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ మెజారిటీ పార్టీ కాదు. కాని కాంగ్రెసు పార్టీ నాయకుడు ఏర్పరచినమంత్రివర్గానికి మెజారిటీ వుంది. ఇంతకు ముందు ఈ విషయంలో ఎవరికైనా అనుమానాలు వుండివుంటే ఈ స్పీకర్ ఎన్నికతో అవన్నీ నివృత్తి కాగలవు.

స్పీకర్ పదవికి స్వతంత్ర అభ్యర్థి శ్రీ శివషణ్ముగంపిళ్లెగారితో పోటీచేసిన స్వయం ప్రకాశంగారు యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంటుకు చెందిన ప్రోగ్రెసివ్ బ్లాక్ సభ్యుడు వీరి అభ్యర్థిత్వాన్ని సోషలిస్టుపార్టీవారు, ప్రతిపాదించారు. ఇండియన్ నేషనల్ ప్రోగ్రెసివ్ బ్లాక్‌కు చెందిన శ్రీ వి వి, రామస్వామిగారు బలపరిచారు. యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ లో ప్రధానభాగాలుగావున్న ప్రజాపార్టీగాని, కమ్యూనిస్టు పార్టీగాని స్పీకర్ ఎన్నికతో ప్రత్యక్ష సంబంధం పెట్టుకోలేదు!

ఈ ఎన్నిక ఫలితాలు తెలావున్నా ఈ సందర్భంలో ఒక ప్రధాన విషయాన్ని గుర్తించాల్సి వుంటుంది. కాంగ్రెసు పార్టి బలపరచిన అభ్యర్థులు ఇద్దరూ అల్పసంఖ్యాకవర్గానికి చెందినవారే. యూ డి యుఫ్ వారు కూడా ఆదేవిధానాన్ని అనుసరించారు. శివషణ్ముగంపిళ్లెగారికి ప్రత్యర్థిగా శ్రీస్వయం ప్రకాశంగారిని డా॥ చెరియన్ గారికి ప్రత్యర్థిగ శ్రీ అలెగ్జాండర్ జ్ఞానముత్తుగారిని యు డి యుఫ్ వారు ప్రతిపాదించడం జరిగింది. కాన్సిల్ డిప్యుటీ ప్రెసిడెంటు పదవికి మాత్రం కాంగ్రెసు అభ్యర్థి అల్లా పిచ్చైగారి ప్రత్యర్థిగా పోటీ పెట్టేందుకు యు డి యుఫ్ వారికి ఒక ముస్లిం లభించలేక పోయెనా? శాసనసభలకు చెందిన జాబితాలో పదవుల్లో మూడువంతులకు కాంగ్రెసు అల్పసంఖ్యాకవర్గాలకు చెందిన వారినే ఎన్నుకోబడినారు.

స్పీకరు ఎన్నిక, పెప్సులో జరిగే ఇక్కడ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెసు పార్టీ "అనలుబలాన్ని" బట్టబయలు చేయగలదని, త్వరలో నే ఈ రాష్ట్రంలోనూ కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పడుతుందని ఆశించిన వారికి, తీరని ఆశాభంగం కల్గించి వుంటుంది. కాంగ్రెసు రాష్ట్రఅసెంబ్లీలో, యు డి యుఫ్ మాదిరే, మెజారిటీ పార్టీ కాకపోవచ్చును కాని కాంగ్రెసుకు అసెంబ్లీలో మెజారిటీ వుందని, ఈ ఎన్నిక ఋజువుచేస్తున్నది. రాష్ట్రగవర్నరు కాంగ్రెసు పార్టీ నాయకునిగాక యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంటు నాయకునే మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించి వుండేవారు. పెప్సూ చరిత్ర నిజంగా వుండేదే అయి వుండేది. శ్రీ శివషణ్ముగంపిళ్లెగారికి 206 వోట్లు, యు. డి. యుఫ్ బలపరచిన శ్రీ స్వయంప్రకాశంగారికి 162 వోట్లు వచ్చినవి. శ్రీ అలాగే కౌన్సిల్ ప్రెసిడెంట్ ఎన్నికలో చెరియన్ గారికి 52వోట్లు, అలెగ్జాండర్ జ్ఞానముత్తుగారికి 17 వోట్లు వచ్చినవి.

కాంగ్రెసు పార్టీ రాజాజీ నాయకత్వాన రాష్ట్ర ప్రజల వెదురొక్కంటున్న అనేక క్లిష్ట సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ, సమర్థతతో పరిపాలనను సాగిస్తూవుంటే ఈస్పీకరు ఎన్నికలో వెల్లడిఅయిన బలం ఇంకా వృద్ధికాగలదు. స్పీకర్ ఎన్నికతో ఒక ఘట్టం పూర్తి అయింది. ఇకమీదట ప్రభుత్వం స్థితిమంతంగా, ఆత్మవిశ్వాసంతో పరిపాలనా కార్యతల నిర్వహణకుఉపక్రమించవచ్చును. అత్యధిక మెజారిటీతో స్పీకర్‌గా, ప్రెసిడెంట్‌గా ఎన్నికైన శ్రీ శివషణ్ముగం పిళ్లై, డాక్టర్ చెరియన్ గార్లను, వారిని ఆదరించిన పదవులకు ఎన్నుకున్న శాసనసభ్యులు సభ్యులు అభినందిస్తున్నాం.

ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం పేర్లు

6-న సిద్ధంకాగలవని అధ్యక్షుల ప్రకటన

మద్రాసు, మే 6: ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం పేర్లు ఎల్లుండికి సిద్ధంకాగలవని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు. శ్రీ సంజీవరెడ్డిగారు ఇవాళే విజయవాడ నుంచి ఎన్నిక అనంతరం తిరిగి వచ్చారు.

నండూరి ప్రసాదరావు లొంగుబాటు

కైకలూరు, మే 6: కైకలూరు పట్టణ కైలుసుంచి 11-8-1948 న పారిపోయిన కమ్యూనిస్టు నాయకుడు నండూరి ప్రసాదరావుగారు మొన్న రెండవ తేదీన స్వయముగా కైకలూరు పట్టణ మేజిస్ట్రేటుగారిముందుట హాజరైయుండి పోయారు తరువాత అయనను జమీను మీద విడుదలచేశారు.

రాజకీయ బాధితులకు భూములు

ఆక్షేపణలు ఉండరాదని ఉద్యోగులకు హెచ్చరిక

మధుర, మే 6: భూములకోసం రాజకీయబాధితులు పెట్టుకున్న దరఖాస్తుల్లో ఇంకా విచారణచేయబడని దరఖాస్తులమీద విచారణజరపవలసిందిగా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందని మధురజిల్లా కలెక్టర్ ఎస్ యస్ అనంతనారాయణ నేడు విలేకరులకు తెలియచేశారు.

భూములను రాజకీయ బాధితులకు ఇచ్చేటప్పుడు వారి ఆర్థికపరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించాలనీ, అర్హులైన వారికి యిచ్చే భూములవిషయమై ఎటువంటి అభ్యంతరాలూ ఉండకుండా జాగ్రత్తతీసుకోవలసిందనీ ప్రభుత్వం హెచ్చరించినట్లు ఆయన తెలియచేశారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం: యం యస్. డిగ్రీపరీక్షఫలితాలు

వాల్తేరు, మే 2: ఈ ఏప్రిల్ నెలలోజరుపబడిన యం యస్ డిగ్రీ పరీక్షలో యీ దినుక నిజద్దు నెంబర్ల నిజ్యార్థులు ఈ క్రిందివారు: జనరల్ సర్టిఫికెట్లతో, పూర్తినిబంధనల ప్రకారం మార్కులు 486 నా పూర్తిబంధనలు. 484 485.

ధర్మవరం బందిపోటు కేసు

అప్రూవరుగా ఒక ముద్దాయి మార్పు

నికరమైన చార్జిషీటు దాఖలు

[స్వకీయ విలేఖరి]

అనంతపురం, మే 6: ధర్మవరం బందిపోటుకేసు సందర్భంలో ఇటీవల హోట్లమర్రి గ్రామంలో అరెస్టుకాబడిన ఒక ముద్దాయి ఎరికల వరసింహుడు అనువతడు తానుచేసిన నేరాలను తనను అరెస్టుచేసిన పోలీసు ఇన్స్పెక్టరుపట్ల నేరాలను ఒప్పుకొన్నాడు బందిపోటు సందర్భంలో దోపిడింపబడినవని అనుమానింపబడిన, బంగారపు గొలుసు ఒకటి యిరినిజద్దు కొరికినది ఈ ఎరికల వరసింహుడే తానే తన తల్లిదండ్రులు పోలీసు నేరాలను పెట్టినట్లు ఇటీవల ఆత్రూపయగా పరిగణించి శ్రీ ప్రా 889 సెక్షన్ క్రింద క్షమాపణ యివ్వాలని

చార్జిషీటు దాఖలు

జి వెంకటరెడ్డి మజిస్ట్రేట్ ఎం ఎల్ సి అయన హోదాలో ఇచ్చినపత్రాలు సెషన్సు కోర్టు 28 నుంచి ప్రైవేటు ధర్మవరం పోలీసులు నికరమైన చార్జిషీటు దాఖలుచేశారు. 802 లో నమోదుచేయబడిన 120 బి, ఐ పి సి 115, 395, 396, 397 సెక్షన్ల క్రింద అభియోగాలు మోపబడినవి. ఇదివరలో దాఖలు చేయబడిన చార్జిషీటులో ముద్దాయిలు 13 మంది మాత్రమే. ఇప్పుడు ముద్దాయిలలో ఒకరు అప్రూవరుగా మారి మిగిలినవారి పేర్లు పిలిచి నిర్ణయించి ముద్దాయిలసంఖ్య 26 కు పెరిగింది. ఇంకా కొందరు పట్టుబడవలసి ఉన్నారు. (స్వ వి)

పోలీసుల మెళకువవల్ల ఘోర హత్యానివారణ

కడపలో ఇద్దరి అరెస్టు: ఒక నాటుబాంబు స్వాధీనం

కడప, మే 6: ఇరువు క్షణంలో జరుగవలసిన ఘోర హత్య ఒకటి, పోలీసుల అప్రమత్తతవల్ల తప్పిపోయినట్లు తెలియవచ్చినది.

ఉబ్బిచ్చి నియోగింపబడినట్లు అనుమానింపబడిన వ్యక్తులను కట్టు ఒకటి, గ్రామకక్షులలో ఒకరుకు నాయకుడైన కొక్కటిపా శివారెడ్డిని హత్య చేయుటకు కుట్రపన్నినట్లు తెలిసి, ఇద్దరు హెడ్ కాన్స్టేబిల్స్ ఆధిపత్యాన పోలీసుసేవకులకు కొంతమంది పోలీసులు, ఏప్రిల్ 30 న రేపటి రాత్రి పోలీసుస్టేషనుకు అరమైలు దూరంలో చెల్లమండి వీధిలో ఉన్న సదాశివరెడ్డి నివసిస్తున్నంపక్క మాటు వేసుకొనిఉన్న ప్రాన్సుబూరు కొట్టాకు చెందిన సుల్లెంపల్లిగంగ, జంగాకుబ్బన్న, వదారిపరెడ్డిగారి యింట్లోకి దిగుతుండగా పోలీసులు వారిపైబడి పట్టుకొని సంబంధించారట అ సమయంలో రెడ్డిగారియింట్లో 10 మంది నిద్రపోతున్నారు.

ఈ ఉభయులవద్ద ఒక నాటుబాంబు ఒక కత్తి దొరికినట్లు యిద్దరినీ, విచారణలో ఉంచినట్లు తెలియుచున్నది.

ఈ హత్యా ప్రయత్నానికి మూలం గ్రామకక్షులని, కక్షుళ నాయకుడైన కొక్కటిపా రెడ్డి, వీరారెడ్డిగారలు, 15 రోజులక్రితం గ్రామం విడిచిపోవాలని, కడపులూరు పట్టణ మేజిస్ట్రేటు ఉత్తర్వు చేసినట్లు తెలియవచ్చింది. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, వి. కె పుట్టగారు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ వి.)

పూనాలో సోషలిస్ట్ సత్యాగ్రహుల అరెస్టు

ధాన్యంధర పెంపకంపట్ల అసమ్మతి ప్రదర్శనలు

పూనా, మే 6: ఆహారధాన్యాల ధరల పెంపకానికి అసమ్మతి తెలపడానికి నేడు సత్యాగ్రహం చేసిన సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్ జోషీ ఇంకా 14 గురు నేడు అరెస్టయినారు. వీరు నేలమంది విడుదలవుండగా ఈ సత్యాగ్రహులు తమ కార్యాలయమునుండి సత్యాగ్రహంచేయడానికి బయలుదేరారు వారిలోనుండి పోలీసులు పంటనే వారిని అరెస్టుచేసి పోలీసు కారులో తీసుకొనివెళ్ళారు. అరెస్టు అయిన సత్యాగ్రహులను మేజిస్ట్రేట్ యెదుట హాజరుపెట్టగా కేసువిచారణను అయన రేపటికి వాయిదావేశారు జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన 144 సెక్షన్ ఉల్లంఘించి సందులకుగాను వి పి సి 188 సెక్షనుక్రింద సత్యాగ్రహులపై కేసుతీసుకొని సత్వరం సత్యాగ్రహుల జామీను విరాకరించారు మేజిస్ట్రేట్ వారిని కస్టడీకి రిమాండ్ చేశారు వారంరోజులవరకు రోజూ సత్యాగ్రహం జరుగుతుందని, రోజుకు 10, 15 మంది చొప్పుల్లో సత్యాగ్రహంచేస్తారని, ఒక కాంగ్రెస్ నాయకుడితో సహా దాదాపు 100 మంది సత్యాగ్రహంచేయడం అంగీకరించారని పోలీసుకమిషనరు తెలియజేస్తున్నారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ప్రాంతీయ భాషలు

శంకర్‌రావ్‌దేవ్ ఉద్బోధ

హైదరాబాదు, మే 6: "ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హిందీ బోధనా భాషా చెయ్యడం తగనిపని సంస్కృతీపరంగా ఆపరిపక్వతను చేయడలచు పంతేలేదు. తెలుగు, మరాఠి, కన్నడ భాషల సంస్కృతిని వృద్ధిచెయ్యడానికి ఉస్మానియా విశ్వకళాపరిషత్తును స్వేచ్ఛగా చెయ్యాలి" అని శంకర్ రావుదేవ్ గారు నిన్న సాయంత్రం హిందీ ప్రచారసభలో జరిపిన పత్రికా విలేకరులసభలో చెప్పారు హిందీని సర్వజనీన భాషగా వృద్ధిచెయ్యడం, ప్రాంతీయ భాషల వృద్ధికి దోహదం కావలసిన అవ్యాయమనీ, ఉత్తరభారతదేశంలోని ప్రజలకు దక్షిణాది సంస్కృతులకుంచి పరిచయమేర్పడడంతో కలతనీ శంకర్ రావ్ దేవ్ గారు అన్నారు.

విశాలభారత భూదానయజ్ఞాన్ని గూర్చి దేవ్ గారు ఇట్లా అన్నారు "భూమి సమస్య పరిష్కారానికి విశాలభారత సర్వోదయ భూదానయజ్ఞాన్ని కనుగొన్నారు. ఒక కుటుంబంలో అల్లుగు ఆస్తి ఏమున్నదో ఉన్నదీ, ఒక్కటిమాత్రే ఉన్నప్పుడు నల్లుడు కాలుకొన్నట్లు పంచుకొనేవారి, అనేకమంగ కలవారు లేనివారికోసం కాలం కొయ్యాలి సర్వోదయ సిద్ధాంతానికి తెలిసిన పేరు సమాజంలో 6 కోటలమంది సభ్యులు ఉన్నారు. అందు నిరోధకులు 200 నుంచి 300 వరకు ఉన్నారు వీరభాగ్యం, భాగ్యోత్పత్తి శాంతిగాలు మందిలిసాగుతూ, అందువల్ల ప్రకృతి భాగ్యం అందరి భాగ్యమూను కమ్యూనిజం, సోషలిజములలోని చెడుగులు తీసివేస్తే అందరి అభివృద్ధి విషయాలు సర్వోదయ సమాజ అవగాహనలోను భూదానంలోనుఉన్నది సర్వోదయం సర్వుల వికాసానికి తోడ్పడుతుంది."

శివషణ్ముఖం గెలుపు

(1 వ పేజీ తరువాయి)

5 ను పంపి అభినందనలు తెలిపించారు

ఇవ్వాళ జరిగిన ఎన్నికలో ముగ్గురు శ్రీయుతులు పి తిమ్మారెడ్డి, అంతోనీ పిళ్ళై, దళరథన్ గారు ఓటులు చేయలేదు

పేర్కొనదగిన విలువు ఓటిలు పూర్తి అయిన తరువాత ఓటు చేయవలసిన వారింకా ఎవరన్నా వున్నారేమో వని తెలుసుకొని ఓటింగ్ పూర్తి అయినదనీ ఒట్ల లెక్కింపు తక్షణం జరుగుతుందని కార్యాలయ స్పీకరు ప్రకటించి కోరాలాం, పి కుంకప్పేట్లు గార్లను పరిశీలకులుగ నియమించారు

ఓట్లు లెక్కింపు పూర్తి అయిన తరువాత చేటి స్పీకరు ఎన్నికలో మొత్తం 870 మంది ఓటు చేశారనీ అందులో 3 ఓట్లు తుదిరి పోయినవనీ జరిగిన 868 లో శ్రీ శివషణ్ముఖంపిళ్ళై గారికి 206 ఓట్లు శ్రీస్వయం ప్రకాశం గారికి 162 ఓట్లు వచ్చాయని తెలియచేసి శ్రీ శివషణ్ముగంపిళ్ళై మద్రాసు అసెంబ్లీ స్పీకరుగ ఎన్నుకోబడినట్లు కార్యాలయ స్పీకరు శ్రీ పి. టి రాజన్ ప్రకటించారు

శ్రీరాజన్ స్పీకరుగ ఎన్నుకోబడిన శ్రీశివషణ్ముగంపిళ్ళైగారిని అభినందించి సభా నాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారికి కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి గారికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ అధ్యక్షస్థానం అలంకరించిన చేయుతలు సింధిగ కోరారు

డిప్యూటీ స్పీకరు ఎన్నిక కూడ ముగిసిన తరువాత 7 న రేపటి అభినందన ప్రసంగాలు అధ్యక్షులవారు అన్నారు.

అంతట కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యం గారు, శ్రీ శివషణ్ముగం కైకలగారిని లోకు కూడ వచ్చి స్పీకరు స్థానంలో కూర్చోపెట్టారు.

నూతనముగ స్పీకరుగ ఎన్నుకోబడిన శ్రీ శివషణ్ముగంపిళ్లెగారు తమను మరల స్పీకరుగ ఎన్నుకోన్నందుకు సభ్యులకు ధన్యవాదములు తెలిపి డిప్యూటీ స్పీకరు ఎన్నిక ఫలితాలైన తరువాత జరుగుతుందని ప్రకటించి సభను మధ్యాహ్నం 2-30 గం వరకు వాయిదా వేశారు.

పోలీసు బందోబస్తు

యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంటు కమ్యూనిస్టుపార్టీ, ద్రవిడకజగళ్ పార్టీ కలిసి ప్రదర్శనములు నిర్వహించి ధర్నాలు చేయబోయినారని చెప్పి పోలీసు కమిషనర్ 144 కక్షన క్రింద ఉత్తర్వు జారీ చేసినందున ఇవ్వాళ అసెంబ్లీ కి వెళ్ళే రహదారులన్నిటిలో పోలీసు బందోబస్తు విపరీతంగా చేయబడింది. ప్రభుత్వ ఎస్టేటు ఆవరణ ప్రవేశాలన్నిటి దగ్గర పోలీసు కాపలా వుంచబడి యాభేద్యుగ ఎవరినీ ఆవరణలోనికి రానివ్వలేదు

డిప్యూటీ స్పీకర్ ఎన్నిక అయిన తరువాత స్పీకర్ సమావేశాన్ని రేపు ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు ఆసమావేశంలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రతిపాదించబడుతుంది. దాని కి సవరణలు మధ్యాహ్నం 3 గంటలలోగా ప్రతిపాదించాలని స్పీకర్ ఆదేశించారు నేడు సభముగిసేటప్పటికి 4-15 అయింది.

ఎసెంబ్లీభవనం పరిసరాలు మౌంట్ రోడ్ మొదలైనచోట్ల కట్టిబోలీసు బందోబస్తు యేర్పాటు చేయబడ్డది నేటువద్దగర ఉన్న జనాన్ని నుద్రపు పోలీసులు అటూ ఇటూ తిరుగుతూన్నారు.

కొరియా యుద్ధవిరమణచర్చలు భగ్నమైతేబాధ్యతకమ్యూనిస్టులదే

అష్టమ సైనిక దళాధిపతి హెచ్చరిక

టోకియో, మే 5, కొరియాలో యుద్ధవిరమణ సమాలోచనలు భగ్నమైన పక్షంలో ఆ బాధ్యత అంతా కమ్యూనిస్టులదేనని అమెరికన్ అష్టమసైన్యం అధిపతి జనరల్ మాక్స్‌వెల్ టేలర్ ఒక ప్రకటన చేశాడు. ఈ ప్రకటనలోనే అయిన ఐక్య కొరియా నిర్మాణమే సమితి ఆశయమని గూడా స్పష్టపరిచారు

పాన్‌ముంజాన్ సమాలోచనలలో కమ్యూనిస్టులు సైనిక విరమణలక్ష్యాన్ని రాజకీయ విషయాలకు తోక్కవ ప్రాముఖ్యం ఇస్తున్నారు. ఈ విధంగా ఈ సమాలోచనలు పూర్తి కి పోకుండ అవుతూన్నందుకు ఘాస్తే కాకు, నిరుత్సాహంగా గూడా వుంటున్నది ఒక సంతర్పరంక్రిందట కాంతిని అకాంక్షిస్తూ వారు ప్రైవేటు ప్రతిపాదనను మేము ఆలోచనకి అన్నది తేకుండా అంగీకరించాం అందువల్ల గూడా వారి ఈ ప్రతిపాదనకు అర్థంలేదు అని అయిన ఈ యుద్ధవిరమణ సమాలోచనలను వ్యాఖ్యానిస్తూ అన్నారు

కొరియా యుద్ధవిరమణ ప్రతిపత్తులు, ఇతరవర్గాలవారు కేవలం సమస్యగా 11 నిముషాలపాటు మౌనం పాటించారు. అయితే, ఇతరులు పరిస్థితిలో వచ్చినమార్పు ఏమీ కన్పించదు, ఈ 11 నిముషాలలోను 3 నిముషాలు కమ్యూనిస్టు ప్రతినిధి జనరల్ నామ్‌ఇల్ ప్రకటన ఇవ్వడానికి పట్టినట్లు తెలుస్తున్నది. అతి శీఘ్రగా 2 నిముషాలలోను ఏమి జరిగింది తెలియకుండా నేడు ఈ సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పత్రికా ప్రతినిధి వైస్ అడ్మిరల్ టర్నర్, ఈ సమావేశం విషయం సమావేశమని, అంతువల్ల కాస్త ఏమీ చెప్పేందుకు వీలు లేకపోతని, అన్నారు. రేపు తిరిగి మధ్యాహ్నం ఇంతే సమావేశం జరుగుతుంది.

యాలువరికి ప్రక్షేణగా కొరియాలో ఆదివారంనాడు కమ్యూనిస్టు విమానాలకు పదుకి విమానాలకు పెద్దయుద్ధం జరిగింది. ఇందులో 4 కమ్యూనిస్టు జెట్ విమానాలు, మరో రెండు ఇతర రకం విమానాలు నేల కూలాయి. ఆస్ట్రేలియా కాలుకు మిగిలిపోయిన జట్టులు గూడా ఒకయుద్ధంలో పాల్గొని కి రష్యన్ ఎం, వి. జి. రకం విమానాలను నేల కూల్చాయి. పదుకి ఈ యుద్ధంలో నష్టం కల్గిందే తప్ప ప్రకటింపబడలేదు

భూతిలంమీద గూడా సమితిగస్తీదళాలకు కమ్యూనిస్టు గస్తీదళాలకు మధ్య చెదురు చెదురుసంఘర్షణలు జరిగాయి. పాన్‌ముంజాన్ వద్ద ఒక సంఘర్షణ నాలుగంటలపాటు జరిగింది. ఈ యుద్ధంలో 47 మంది శత్రుమూకలు చనిపోయారు. 31 మంది గాయపడ్డారు.

అమెరికా తేలికపదాతిదళాలు కూడ కొన్ని రైల్వేబిడ్డనిపాడ వారిచేయబడినవి. కాగా, ఆ ప్రాంతంలో పదకొండుమంది 2 ఇంజన్లను కూలిపోవచేశాయి.

కొరియాలో గౌరవప్రదమైనయుద్ధ విరమణ సమాధానాన్ని సాధించుటకానికి కాను చేయగల్గినంతా చేయగలమని కొరియా పర్యవేక్షకానికాని యియమించబడిన జనరల్ క్లార్క్ నేడు యునైటెడ్ నేషన్సువద్ద ప్రతికారిక ఖరులతో మాట్లాడుతూ అన్నారు కొరియాలో జనరల్ క్లార్క్ అతి క్లిష్ట మైన పని పని నిర్వహించవలసి వున్నదని, అయితే, జనరల్ క్లార్క్ అచ్చట దురాక్రమణను అరికట్టగల సమర్థుడనడంలో ఎవరికీ అనుమానమే లేదని సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ నేడొక ప్రకటన చేశారు కొరియాలో శాంతిసాధనకు మా ప్రయత్నం భేషరతుగనని బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ నేడు పార్లమెంటులో కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు ఇంకా సమాధానం కువచ్చలవలసివున్న ఆయన ఈవిధంగా పేర్కొన్నారు (1) అప్పగింపుల విషయమై కైదీల ఇష్టాఇష్టాలనుబట్టి వదిలివేయడం (2) యుద్ధవిరమణ అనంతరం శిక్షల విమానాశ్రయాల పునర్నిర్మాణం (3) పర్యవేక్షకులనుగా తటస్థులను నియమించడం, ఈవిషయాలు తేలితే, కొరియా వ్యవహారం భారంబరు తేలినట్లే అవుతుందని ఆయన భావిస్తున్నారు.

సమితిలో అమెరికాప్రతినిధివారన్ ఆస్టిన్ కొన్ని క్రియా యుద్ధాన్ని గూర్చి అన్నమాటలను ఖండించిన కాని ప్రత్యుత్తరంగా బ్రాడ్‌కాస్ట్ ప్రెసిడెంట్ లియటోవ్ మ్యూరీ నేడు అమెరికా తీరం వాపాడు. ఈ ఉత్తరంలో కొత్త ఏమీ లేదు. అయితే, ఈ ఆరోపణలను గూర్చి విచారణచేయడానికి మతంలోను, శాస్త్రాలలోను, ధర్మశాస్త్రాలలోను పెద్దలయిన కొందరుతో ఒక సంఘం నియమించబడుతుందని మాత్రం బ్రాడ్‌కాస్ట్ మ్యూరీ అన్నారు

అమెరికా క్రియాయుద్ధానికి దిగినట్లు తయారు ఇచ్చిన కారణం అంతంతమాత్రంగా నే వుంది అమెరికా జపానుతో వుంది కాబట్టిన్నీ, జపాను 1925 లో జపాన్ పార్లమెంట్ ఆంగీకరించలేక కాబట్టిన్నీ అమెరికా ఆక్రమణ యుద్ధానికి దిగి ఉంటుందని బ్రాడ్‌కాస్ట్ మ్యూరీ అన్నారు.

డా॥ చెరియన్ ఎన్నిక

(1-వ పేజీ తరువాయి)

సర్వశ్రీ జనరల్ గారు ఇంచి ప్రతిపక్ష గడిలోనివారినీ, వారు తమ కొత్త పదవిని సమర్థతతో నిర్వహించడానికి భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను అన్నారు.

వరదీపంకు దివర పత్యేవారాయణగారా తెనుగులో మాట్లాడుతూ క్రయిస్తవుల్లైన చెరియన్ గారిని అగ్యక్షులుగానూ, ముస్లింఅయిన అబ్దాపిత్తెగారిని ఉపాధ్యక్షులుగానూ ఈ సభవారు ఎన్నుకోడం మైనారిటీలను గౌరవించారన్నారు. సేలం సుబ్రహ్మణ్యంగారు తమిళంలో మాటాడుతూ అగ్యక్షులు ప్రతిభ ప్రశంసించారు ఎన్నిక అనంతరం వచ్చిన బ్రా వెంకటసుబ్రహ్మణ్యంగారు అగ్యక్షులు ఉపాధ్యక్షులను అభినందిస్తూ మాట్లాడారు డాక్టర్ పి ఎం చెరియన్ గారు ఉచితరీతిన ప్రత్యుత్తరమిస్తూ సభలో ఆ సమయాలలో— ప్రాణిన్యాయం, అనుభవం కలవారు మేటిపెద్దలు ఉన్నారనీ, సభానిబంధనలను అనుసరించి తాను నిష్పక్షపాతంగా వ్యవహరించ గలుగుతున్నారు. అల్లాపిచ్చైగారు గూడా ఉచితరీతిన ప్రశంసలకు సభ్యులు పాత్రులైనారు.

నీరామతీర్థాన ప్రస్తావన

డాక్టర్ చెరియన్ గారు అగ్యక్షుడు స్థానానికి అభ్యర్థిగానోటీచేస్తూ, తమ పదవికి రాజీనామా యిచ్చినందున కరక్కుళ్ గారు నిన్న శాసన్సభ్యులక అగ్యక్షులుగా వియమించిన వి భాష్యం అయ్యంగారు అధ్యక్షుడు పదిగంటకు సమావేశమైన అడ్మినిస్ట్రేటివ్, కౌన్సిల్ ఇవాళ సెక్రటేరియట్‌లో 11 గంటలకు సమావేశమైంది. పంటనే ప్రతిపక్షనాయకుడైన ఎస్, వి ఆదిత్యన్ గారు మద్రాసు ప్రభుత్వ ఇవాళ శ్రీ, ప్రొ. కోటి 144 కక్షక్రింద నిర్బంధాజ్ఞలు తొలగించి, ఆదుకుమంగారు, శాసన సభ్యుల, ప్రజలహక్కుల కాపాడుతూ జారీచేసిన నిషేధపుటు త్తర్వులను రద్దుచేయడానికి నిర్ణయించుటకు సభను వాయిదా వేయడానికి నిరాకరించి సభ్యులు తీర్మానాన్ని ప్రతిపాదించ సభవారిఅనుమతి కోరారు. అధ్యక్షులు ఎన్నికపూర్తయ్యే వరకు ఇది అరగాలన్నారు.

ముఖ్యమంత్రి ఉక్రవర్తి రాజాజీగారు సభ్యులు వారి అధ్యక్షులు ఎన్నిక అయితే తప్పనిసరి ఉపచర్చించడానికి వీలులేదనీ, నిబంధనలను అనుసరిస్తే ఉల్లేఖించడం కాగ, హాజీ కాశ్వర్యాన్ని అధికార్యాన్ని గమనించి సభనీ, అధ్యక్షుని ఎన్నిక జరిగాక ఈ విషయం ఆలోచించి చర్చించవచ్చునని అధ్యక్షులు అన్నారు కాంగ్రెసు పార్టీ నాయకుడు కామరాజ్ ప్రకటన ఇవ్వడం ఆ పక్షం కూడా అధ్యక్షుని ఎన్నిక జరిగాక ఈ విషయం ఆలోచించి చర్చించవచ్చునని అధ్యక్షులు అన్నారు అంటే ఈ తీర్మానాన్ని ప్రతిపక్ష పెట్టనిస్తున్నారు అన్న మాట అనగా అది తిరస్కరిస్తూ చూసుకోవచ్చునని అధ్యక్షులు అన్నారు కాంగ్రెసు పార్టీ నాయకుడు ప్రకటన ఇవ్వడం లేదన్నారు.

తరువాత అగ్యక్షు ఎన్నికకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పేర్లు వారి ప్రతిపాదకులు పేర్లు కాంగ్రెసు అభ్యర్థులు చదివి, అక్షరాక్షరక్రమంలో సభ్యులు సభలో ఏకాభిప్రాయం చేసిన మూలకులకు వల్లి ఓటు వియ్యాలన్నారు. జాయింట్ సెక్రటరీ సూర్యారావుగారు పేరు పేరు పరుపగ సభ్యులను పిలవగా వారు ఓటు చేశారు. తరువాత శ్రీమతి మంజుభాషిణి, అదిత్యన్‌గారులను పట్ల లెక్కలకు మధ్య వర్తులుగా నియమించారు ఓట్లలెక్కల అనంతరం కాంగ్రెసు అగ్యక్షులు ఎన్నికలో ఫలితాన్ని ప్రకటించారు.

అధ్యక్షులు డాక్టర్ చెరియన్ గారు కాము ఆదిత్యన్ గారి తీర్మానాన్ని పరిశీలించడానికి వ్యవధి లేదని 3 వ తేదీ 11 గంటలకు సభను వాయిదా వేస్తున్నామని అంటూం వగా ఆదిత్యన్ గారు సభను వాయిదా వేసే ముందు ఈ అత్యవసర తీర్మానం పై అగ్యక్షులు నిర్ణయం ఇవ్వాలనీ, తుపాకులు, కహాలతో సు పోలీసు బందోబస్తు దండిగాఉండగా సభ్యులు తిరుగుతూఉండటం అవసరమనీ, కాము పరిశీలించలేదనే కారణాన అత్యవసర తీర్మానాన్ని వాయిదా వేస్తున్నామనడం చరిత్రలో కనివిని ఎరుగనిది అన్నారు.

ఈ పరిస్థితులలో సభ్యుడు గా ఉంటాడు నిరర్థకమని అనగా ప్రభుత్వ పక్ష సభ్యులు అదిత్యన్ గారిని అగ్యక్షులమాట విసవలసిందిగా కోరుతూ 1 15 గం॥లకు అగ్యక్షులు సభను 3 వ తేదీ 11 గం॥ లకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

గడ్డి ఎగుమతికి యంత్రాలు వాగ్దాన

రాష్ట్ర ఐక్య క్షామనివారణ సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, మే 3: రాష్ట్ర ఐక్య క్షామ నివారణ సంఘ



మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు నూతన సభ్యురాండ్రు—శ్రీమతి జాస్తి సీతాలక్ష్మమ్మ, యం యస్ క్లబ్బువాలాపతి, శ్రీమతి ఆర్ యస్ సుబ్బులక్ష్మి, డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డి, శ్రీమతి మంజూ భాషిణి—మొన్న సోమవారం జాటి సమావేశంలో తాత్కాలికాధ్యక్షులు చెరియన్ గారి అధ్యక్షతన ప్రమాణస్వీకారం చేస్తున్న కౌన్సిలు సభ్యులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు

'ఇది కొత్త రాజ్యాంగంకింద కొత్త శాసనసభ; సత్సంప్రదాయ స్థాపన బాధ్యత ఇక మీదే'

ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ఉద్బోధ

మద్రాసు, మే 6: "ఇది నూతన రాజ్యాంగంకింద వయోజన వోటింగు పద్ధతి ద్వారా ఏర్పడిన ప్రథమ శాసన సభ ప్రప్రథమ సమావేశం. చరిత్రాత్మకమైన ఈ తొలి శాసనసభలో సభ్యత్వం పొందిన మీ అందరినీ అభినందిస్తున్నాను. వోటర్లు తమ బాధ్యతలను నిర్వహించారు ఇక ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పవలసిన మిగతా భారం శాసనసభ్యులైన మీ మీదే వున్నది," అని మద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశ్ గారు నేడు ఉభయశాసనసభల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక అనంతరం జరిగిన సంయుక్త సమావేశంలో తొలిసారిగా ప్రసంగిస్తు ఉద్బోధించారు

గౌరవనీయులైన శాసనసభ్యులారా!

ఇది రాష్ట్ర శాసనసభ తొలిసమావేశం ఈ తొలిసమావేశంతో, మనం రాష్ట్ర చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించ బోతున్నాం మన భారత రిపబ్లిక్ పథ్యదేశంగా వుంటున్న, కామన్వెల్తుకు అధ్యక్షుడైన ఆరవ జార్జిరాజు మరణించినందుకు, మనరాష్ట్రం తీరవున విచారాన్ని వెల్లడిస్తున్నామ జార్జిరాజు బ్రిటిష్ సామ్రాజ్యంయొక్క ఉత్తమ సాంప్రదాయాలన్నిటినీ పరిరక్షించి, ఎలరహ ప్రేమ పాత్రుడైనాడు ఎలిజబెత్ రాణికి మనసహృదయాలను గౌరవపురస్సరంగా అందజేస్తున్నాను

(2) ఇది, నూతన రాజ్యాంగం ద్వారా ఏర్పడిన తొలిసమావేశం చారిత్రాత్మకమైన ఈ తొలి శాసనసభలో సభ్యత్వం పొందగలిగిన మీ అందర్నీ అభినందించుతున్నాను మన రాజ్యాంగం ప్రజాస్వామిక సూత్రబద్ధమైనది దాని పరిణామం, వోటర్ల మీదా, శాసనసభ్యులమీదా ఆధారపడివుంటుంది. వోటర్లు తమ బాధ్యతలను నిర్వహించారు ఇక ఉత్తమ సాంప్రదాయాలను నెలకొల్పవలసిన మిగతా భారం, శాసనసభ్యులైన మీ మీద వుంది

(3) క్రిందటి శాసనసభ తొలి సమావేశంలో, కాకపూర్వం గవర్నరుగా వున్న నా మిత్రులు, ఆ శాసనసభ్యులూ, తద్వారా ప్రజలూ ఒక హామీ యిచ్చారు పోటీచేస్తున్న అన్నిపార్టీల వారికీ, అధ్యక్షులూ న్యాయం జరిగే లాగున, నిష్పక్షపాతమైన పద్ధతిని, ఎన్నికల పరిశీలనం చేయటానికి ప్రభుత్వం కృషిచేస్తుందని వున్నదని ప్రకటించారు అలాంటి ఫలితం కలగటానికి వీలుగా అన్నిపార్టీలవారూ సహకారం చెయ్యాలని విజ్ఞప్తిచేశారు ఆ హామీని నెరవేర్చగలిగామనే అనుకుంటున్నాను ఎన్నికలు అంత ప్రశాంతంగా, జరిగాయంటే, అ గౌరవం యావత్తూ ఎంతో క్రమశిక్షణను ప్రదర్శించిన లక్షలాది సంఖ్యస్త్రీ పురుష వోటర్లకు చెందవలసి వుంటుంది.

(4) నా ప్రభుత్వం, 1952 సంవత్సరం, ఏప్రియల్ 10 వ తేదీన అధికారంలోకి వచ్చింది ఇది చాలా స్వల్ప అవధి కావటంచేత, మామూలుగా తొలి సమావేశం చేయదగినంత సుదీర్ఘోపన్యాసానికి అవకాశం యేమీ లేదు రాజ్యాంగ చటంలోని 382 వ నిబంధనలోని 1 వక్లాజు అనుసరించి ఈ సమావేశాన్ని నాయిదా వేసే పూర్వకాశంలేదు ఈ సమావేశంలో నిర్వహించవలసిన అవసర కార్యక్రమం ముగిసిన అనంతరం, తిరిగి జూన్ మాసంలో సమావేశం యేర్పాటు చేయబడుతుంది ఆ సమావేశారంభంలో తిరిగి, 175 నిబంధనలోని 1 వ క్లాజు అనుసరించి మీ యెదుట తిరిగి ప్రసంగించగలను ఆ సమావేశంలో, వర్తమాన సంవత్సరానికి సంబంధించిన బడ్జెటు అమోదింప బడవలసి వుంటుంది ఆ సమావేశంలో, రాష్ట్ర అభివృద్ధి పథకాలకు సంబంధించిన సర్వ విషయాలూ చర్చించుటకి నా ప్రభుత్వం సిద్ధమైన సమయం కూడా పొందగల్గినదై ఉన్నదనూ.

కోటానికి మనకు పూర్వకాశం వుంటుంది

(5) 1951-52 ఆర్థిక సంవత్సరంలో, రాష్ట్రంలో వర్షాలులేవు ఈ వర్షాభావం యేర్పడి ఇది అయిదవ సంవత్సరం జాలుగుజిల్లాలలో ఆహార ధాన్యాల పంటలు మొత్తంగా దెబ్బతిన్నయ్ ఇంకా అయిదారు జిల్లాలలో ప్రాంతాలు ప్రాంతాలుగా దెబ్బతిన్నయ్ పంటలు చెడిపోయి యీ ప్రాంతాలవారికి, మెటకిస్తులూ, మూగాని శిస్తులూకూడా తీసివేసి ప్రభుత్వం సాయపడ్డది వర్షాభావానికి గురియైన ప్రాంతాలలో, క్షామ నివారణ కార్యకలాపాలు ప్రారంభించి పనిలేని కార్మికులకు జీవన భృతులు చూపించింది ఈ ప్రాంతాలలో తక్కావి ఋణాల వసూళ్లు వచ్చే ఫసలీ వరకూ వాయిదా వేయబడినై

పాలాలలో నూతులు త్రవ్వుకోవటానికి విస్తృతవధిని ఋణాలు మంజూరు చేయబడినై మంచినీళ్ల బావులుకూడా అనేకం త్రవ్వబడుతున్నయ్ మంచి నీటిలేక బాధలు పడుతున్న ప్రాంతాలకు సైనిక శాఖతోలూకు లారీల ద్వారా మంచినీరు అందజేయబడుతున్నది ఈ విషయంలో సైనికశాఖ ఎంతో సాయపడుతోంది అనేక ప్రాంతాలలో గంజి కేంద్రాలు స్థాపించి, పిల్లలకు, స్త్రీలకు, అవధ్యులకూ, గంజి పోస్తున్నారు. ఈ ప్రాంతాలలో పంచి పెట్టడానికి గాను, విటమిన్ మాత్రలు, పాలపొడులు విరివిగా సంపబడినై పశుగ్రాసం కొరత తీర్చటానికి గాను, చిత్తూరు, కడప, అనంతపూరు జిల్లాలలోని రిజర్వు అరణ్యాలలో స్వేచ్ఛగా పశువులను మేపుకోవటానికీ, కొండగడ్డి కోసుకోవటానికి ప్రజలకు అనుమతి యివ్వబడ్డది.

ఇంతేగాక మిగతా ప్రాంతాలనుంచి పశుగ్రాసం తెప్పించి, చవుకధరలకు ఈ ప్రాంతాల రైతులకు విక్రయిస్తున్నారు అనేక ప్రజాసంస్థలు ఉదారంగా ముందుకువచ్చి ధాన్యదాతాలూ, పశుగ్రాసదాతాలూ చేస్తున్నాయి వారు యిచ్చిన మొత్తాలను క్షామప్రాంతాలకు పంపించటానికి ప్రభుత్వం తన స్వంతఖర్చుమీద పరిపాలనా యేర్పాటు చేస్తున్నది భారత ప్రధాని, 'రిలీఫ్ పండు'నుంచి ఉదారంగా సహాయం చేయించారు.

'మద్రాసురాష్ట్ర క్షామ నివారణ నిధి' యేర్పాటు చేయబడ్డది ఉదారమైన సహాయం రాగలదనే ఆశించుతున్నాం

రాష్ట్రప్రభుత్వం తాలూకు రెండు కోట్ల రూపాయల విలువవరకూగల సెక్యూరిటీలు కేంద్ర ప్రభుత్వం కొనగోలుచేసి, కొంతధనం లభించటానికి సౌకర్యం కలుగజేసింది. ఇదిగాక గంజికేంద్రాలు నడుస్తూ వుండటానికి 48 లక్షల రూపాయలు ఉచితంగా నిరాకరించింది ఈ విధంగా సహాయం పనుతున్నంగకు కేంద్రప్రభుత్వానికీ, ప్రజా సంస్థలకూ కూడా కృతజ్ఞత తెలుపవలసివుంది వర్షాభావంవల్ల క్షామం అనుభవించుతున్న ఈ ప్రాంతాలన్నిటికీ నా ప్రభుత్వం సరియైన సహాయం అందజేయటానికి తీవ్రంగా కృషి చేస్తుంది

(6) గత ఆయిదు సంవత్సరాల నుంచి కూడా వానలు లేకపోవటంచేత, రాష్ట్రంలో ఆహారకొరత ఇంకా అలా నేవుంది రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి ఈ సంవత్సరం, మామూలు కంటె 10 లక్షల టన్నులు తక్కువగా వుండేటూగున్నయ్ జొన్న పంట కూడా 4 లక్షల టన్నులవరకూ తగ్గిపోయేలాగు వుంది కేంద్రంనుంచి వచ్చిన సహాయంలో చాలా భాగం గోధుమల రూపంలోనూ, మైదా రూపంలోనూ వుంటుంది బియ్యం 3 లక్షల టన్నులకు తక్కువగా నే వుంటుంది అదృష్ట వశాత్తూ, రాష్ట్రంలోని మిగులు ప్రాంతాలలో యిబ్బందులేమీ చుట్టుకోవటంలేదు అందుచేత ధాన్య సేకరణలో లోపమేమీ రాదనే ఆశించవచ్చును సేకరణ ధాన్యం యొక్క ధరను మణుగు 13 రూపాయి పలుకుతున్న ఈ రాష్ట్రం పెంచవచ్చునని కేంద్ర ప్రభుత్వం అనుమతించింది మే నెలకూ గత డిశంబరులో మణుగు ఎనిమిదణాల వంతున పూర్వం పెంచిందిగాక, ఇదిఆదనం ఈఅధికొన్ని వినియయదారు భరించవలసివస్తుంది

(7) ఇటీవల యేర్పడిన ధనాభావం వల్ల రాష్ట్రంలో, చేసే శక్తి పరిశ్రమలో వున్నవారు చాలామంది చిక్కులుబడవలసి వచ్చింది. ఈ విషయాన్ని ప్రభుత్వం చాలాశ్రద్ధగా ఆలోచించుతోంది ఇందుతో సంబంధం వున్నవారితో ఆలోచించిన అనంతరం యిందుకుగాను ప్రభుత్వంయొక్క చర్యలు తీసుకోదలచివున్నదో త్వరలో ప్రకటింపబడుతుంది

(8) ఈ సమావేశంలో ఆమోదించవలసిన అత్యవసర శాసనంఒకటివుంది ఇది గతియుద్ధతీరుణంలో, భారతరక్షణ సూత్రాలకు అనుగుణంగా స్థిరాస్తుల స్వీకరణకుగాను రాష్ట్ర ప్రభుత్వం అమలుజరిపిన శాసనం లోగడ ఈ శాసనంయొక్క జీవితం, 1951 ఏప్రియల్ నుంచి ఒక సంవత్సరం కాలం పొడుగించబడ్డది ఈ ఆస్తి స్వీకరణచటం జీవితాన్ని 1953 ఏప్రియల్ వరకూ పొడిగిస్తూ, ఒక సవరణ ఆర్డినెన్సు 1952 మార్చి 31 వ తేదీన జారీ చేయబడ్డది ఈ ఆర్డినెన్సుస్థానే సర్వసమగ్రమైన ఒక బిల్లు శాసనసభ ఈ సమావేశంలో ప్రవేశపెట్ట బడుతుంది

(9) ఈ సమావేశంలోనూ, రానున్న సమావేశాలలోనూ కూడా మీ చర్చలూ నిర్ణయాలూ గతిలో మార్పురూపుగానే, ప్రజాసేవా నిరతిని జ్యోతిమానం చేసేవిగా ఉండగలవని ఆశించుతున్నాను భగవంతుడు మీకు అత్మవిశ్వాసాన్ని, విజ్ఞతనూ, ధైర్యసాహసాలను ప్రసాదించి కృతకృత్యులను చేయగలందులకు నిరంతరం ప్రార్థించుతుంన్నాను

డెన్మార్కులో ఇళ్ళ కరువు

కోపెన్‌హాగన్, మే 5: ప్రపంచమంతటా ప్రజలను పీడిస్తున్న ఇళ్ళ కొరతను పరిష్కరించటానికి డెన్మార్క్ సివిల్ జడ్జీలలో ఒకరు ఒక కొత్త మార్గంకని పెట్టారు

పడుకునేందుకు బల్లచెక్కా మొదలైన పొరకార్యాలతో అక్రైలు గది ఆయన తన కాలం పొరర్యంగానే ఉన్నదనూ.

'విశ్వ భారతికి విరివిగా విరాళాలిచ్చి తోడ్పడండి'

ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 6 విశ్వకవీంద్రుడు నిచేత స్థాపించబడిన విశ్వభారతీ విశ్వవిద్యాలయ పోషణార్థమున్నూ ఆవిశ్వవిద్యాలయంలో కొత్తకొత్త విద్యాపీఠాలను నెలకొల్పడానికన్నీ జేయులు ఉదారంగా విరాళాలను ఇవ్వవలసి వుందని విజ్ఞప్తి చేస్తూ పండిత జవహర్ లాల్ నెహ్రూ నేడొక ప్రకటన చేశారు.

పండిత నెహ్రూ తన యీ ప్రకటనలో విశ్వభారతిచరిత్రను, రవీంద్రుడు అచ్చట ప్రవేశపెట్టిన విద్యాపద్ధతినీ, గాంధీజీ అపద్ధతికి హర్షించి, ఎతద్ విశ్వవిద్యాలయ సర్వాధ్యక్షుడ పదవిని స్వీకరించి వుండడాన్ని, ప్రపంచ విద్యావేత్తలువచ్చి ఇచ్చట చేరి ఈ విశ్వవిద్యాలయానికి ఉద్దీపనం కల్గించివుండడాన్ని వివరించి, 1951 లో భారతప్రభుత్వం యీ విశ్వవిద్యాలయాన్ని గుర్తించి, గురుదేవుపద్ధతులలోనే దీనిని నడపడానికి నిశ్చయించి వుండడాన్ని పేర్కొంటూ, దీనిపోషణార్థం పాలుకు 4 లక్షల 50 వేల రూపాయలు మంజూరుచేసివున్నదని, ఐనా కొత్తవిద్యాపీఠాలను నెలకొల్పి ఈ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చెందించడానికి ఇది చాలదని అందువల్ల దేశీయుల సహాయం అవసరమౌతున్నదని స్పష్టం చేశారు

ఈ విశ్వవిద్యాలయంలో 10 ప్రత్యేక విద్యాపీఠాలను నెలకొల్పాలని ఆశించబడుతున్నది అవి ఇవి

(1) హిందీభాషా పరిశోధనపీఠం (2) ఇండోలజీపీఠం (3) బంగాళీసాహిత్యపీఠం (4) ఆర్థికశాస్త్రపీఠం (5) జనపద అర్థ పురుషార్థపీఠం (6) సినోలజీపీఠం (7) భారతిశిల్ప అలంకారపీఠం (8) హిందూస్థానీ సంగీతపీఠం (9) భారతి చరిత్ర పీఠం (10) భారతి వేదాంతి పీఠం ఒక్కొక్క పీఠాన్ని నెలకొల్పి పోషించడానికి పాలుకు 10 వేల నుంచి 15 వేలదాకా ఖర్చు ఉంటుంది కాబట్టి ఉదారులైన వారు ఇందుకు పూనుకొని, విరాళాలను ఇచ్చిన పక్షంలో ఇవన్నీ నిర్వహింపబడగలవని పండిత నెహ్రూ విశ్వభారతీ విశ్వవిద్యాలయా ధ్యక్షులు విహోదాలో ఈ విజ్ఞప్తిచేశారు

విరాళాలను పంపదలచు కొన్నవారు దాతలు వారు తమ పేరు లను చెయదలచు కొన్నవారు, వాటిని విశ్వభారతీ ఉపాధ్యక్షులు శ్రీరతీంద్రనాథ్ టాగోర్ పకుగాని, విశ్వభారతి అర్థ పచివు ఉపేంద్ర నాథ మైత్రా పకుగాని పంపవలసిందిగా నెహ్రూ ఈవిజ్ఞప్తిలో పేర్కొన్నారు

మధ్యధరాప్రాంత నౌకా సేనాని నియామకం

అమెరికా బ్రిటన్‌ల విభేదం

లండన్, మే 5 మధ్యధరాప్రాంతంలో పశ్చిమ రాజ్యాల నౌకాబలాలన్నిటికీ అధిపతిగా ఒక అమెరికన్‌ను నియమించటం తన కిష్టంలేదని బ్రిటన్ నేడు స్పష్టపరిచింది అమెరికన్ నౌకాబాల కార్యాలయాధిపతి ఎడ్మిరల్ ఫెర్టలర్ తో బ్రిటిషు యుద్ధనౌకాధిపతులు నేడు మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు

జనరల్ ఐసెన్‌హోవర్ యూరప్ సేనకు దక్షిణపార్శ్వ సేనాని అయిన అమెరికన్ ఎడ్మిరల్ కాక్స్ మధ్యధరా సముద్రంలోని మిత్రరాజ్యాల బలాలన్నిటికీ అధ్యక్షుడ్యం వహించాలని అమెరికా వాదిస్తున్నది యుద్ధ సమయంలో మధ్యప్రాచ్యానికీ, కామన్వెల్తు దేశాలకూ సప్లయి మార్గాలను రక్షించటమే మిత్రరాజ్యాల ప్రధాన కర్తవ్యమవుతుందనీ, అందువల్ల, అట్లాంటిక్ ఒప్పందపు సైనిక కమిటీకి బాధ్యత వహించే ప్రత్యేక నౌకా సేనాధిపత్యాన్ని మధ్యధరా ప్రాంతంలో ఏర్పరచాలనీ, మధ్యధరా ప్రాంతంలో బ్రిటిషు సర్వసేనాని లార్డు మాంట్‌బాటన్ కే ఆ పదవిలో నియమించాలనీ బ్రిటన్ వాదిస్తున్నది

ఈ తగాదా 1950 నుంచీ నడుస్తూనే ఉన్నది.

బ్రిటిష్ ప్రతిపాదనలకు ఈజిప్టు తిరస్కృతి

ప్రధాని హిలాలీపాషా ప్రకటన

కైరో, మే 5 ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదా పరిష్కారానికిగాను ఈ మధ్య బ్రిటన్ చేసిన ప్రతిపాదనలను తిరస్కరిస్తూ రేపు ఈజిప్టు ప్రధాని హిలాలీ పాషా ఒక ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

రేపు ఫరూక్ రాజు సింహాసనాన్ని అధిష్ఠించిన దినం. ఈ సందర్భంలో జాతీయతను ఉద్దేశించి ఒక బ్రాడ్‌కాస్ట్ ఉపన్యాసం ఆయన ఇస్తారని, అందులో ఈ తిరస్కృతితోపాటు ముందు రాయబారాలకు పూనుకోకూడదు అనుకోవటం కూడా వున్నట్లు ప్రకటించబడుతుందని కొన్నివర్గాలవారు అంటున్నారు అంతేగాక ఈ ప్రకటనలో ఆయన సూడాన్ ప్రజలను తమ వాదాన్ని అంగీకరించ వలసిందిగా విజ్ఞప్తి చేయగలరని, ఈ విషయంలో తాము రాజీ మార్గాలలో ఎంతవరకు దిగివచ్చగల్గింది గూడా వివరించగలరని గూడా భావించబడుతున్నది

బ్రిటన్ చేసిన ఈ కొత్త ప్రతిపాదనలను కాయరోలో లార్డ్ రిచర్డ్‌సన్ లండన్‌నుంచి వెంటనే తీసుకు వచ్చారు ఆయన ఈ వారంలో ఫరూక్ రాజును చూడగలడని గూడా భావించబడుతున్నది కనివారంనాడు రిచర్డ్‌సన్ హిలాలీపాషాను కలుసుకున్నారు ఆ సందర్భంలో ఈజిప్టు పంపిన ఆ ప్రతిపాదనలను ఆయన కు అందజేశారు

ఆంగ్లో-ఈజిప్షియన్ వ్యవహారాలను కొత్త పుంతల్లో పెట్టాలని బ్రిటన్ చేస్తున్న ప్రయత్నాలు ఫలవంతాలు కాగలవని ఇక్కడి ఎవ్వరు అనుకోవడంలేదు బ్రిటిష్ రాయబారి రిచ్చర్డ్‌సన్ తిన్న కలుసుకున్నప్పుడు, సైలులోయను ఖాళీచేసి బ్రిటన్ వెళ్లిపోవడానికి అంగీకరించాలని, అంతకు తక్కువగా దేనినీ తాను అంగీకరించబోనని ప్రధాని హిలాలీపాషా ఆయనకు ఖచ్చితంగా చెప్పివున్నట్లు 'అల్ అహ్రామ్' అన్న పత్రిక వ్రాస్తున్నది అంతేగాక, రిచ్చర్డ్‌సన్ ఈ వార్తను బ్రిటిష్ విదేశాంగ మంత్రికి అందచేసి, ఇకముందు ఎట్లా వ్యవహరించవలసివుందో కబురు పెట్టవలసిందిగా అర్థించి వున్నట్లుకూడా ఈ పత్రిక బయటపెట్టింది యీ తగాదా విషయంలో బ్రిటన్ మనస్సుమారినభావ ఏమీ గోచరించడంలేదని, ఆ మనస్సు మార్చదని అంతా అనుకుంటూనే వున్నదని ఈజిప్టు విదేశాంగమంత్రి హస్సీనుపాషా అంటున్నారు అమెరికా రాయబారి జెఫర్‌సన్ కాఫెరీ నేడు ఈ హసీనుపాషాను కలుసుకొని 45 నిమిషాలపాటు సమాలోచనలు జరిపారు ఈ సందర్భంలో హసీన్ పాషా ఈ మధ్య జరిగిన సంగతులు వన్నింటిని ఆయనకు వివరించి చెప్పినట్లు తెలుస్తున్నది అంతేగాని, అమెరికా రాయబారి తాను ఏమీ మాట్లాడింది మాత్రం వెల్లడించలేదు

సూడాన్ ప్రతిపత్తిగురించి మాత్రమే తెచ్చినా, సూడాన్ ప్రజలతో సంప్రదించకుండా తీసుకు రావడం జరగదని లండన్‌లో జరిగిన సమావేశంలో బ్రిటన్ నిశ్చయించుకొన్నట్లు సూడాన్ సివిల్ కార్యదర్శి సర్ జేమ్స్ రాబర్ట్‌సన్ నేడు ప్రకటించారు గవర్నరు జనరలు లండన్ ఏమి మాట్లాడింది, ఏమిచేసింది, బయట పెట్టడం ప్రజాక్షేమానికి అంతకుంచిది కాదని గూడా ఆయన అన్నారు

డర్బాన్‌లో భారతీయుల ఆస్తి విక్రయం

డర్బాను, మే 5: దక్షిణాఫ్రికాలో డర్బాను నగరమందు స్థిరాస్తులు కలిగియున్నటువంటి భారతీయులు తమ స్థిరాస్తులను అమ్మివేయుమన్నారని డర్బాను నగరం నుండి వెలువడే ప్రభుత్వ పత్రిక ప్రకటించింది

శాసనసభ ప్రథమ సమావేశంనుంచి ఫ్రంట్ సభ్యులనిర్గమనం

మద్రాసు, మే 6 నేటి సాయంత్రం మద్రాసు లెజిస్లేటివ్ ఎసెంబ్లీ కౌన్సిల్‌లు మొదటిసారిగా సంయుక్త సమావేశం జరిపినప్పుడు, గవర్నరు ప్రసంగించటానికి ముందుగా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంటు సభ్యులంతా వాకవుట్ చేశారు

గవర్నరుగారు ఉపన్యసించటానికి లేవగానే, ప్రకాశంగారు పాయింట్ ఆఫ్ ఆర్డరుమీద లేచి శాసనసభలో ఉపన్యసించే హక్కు గవర్నరుగారికి లేదని అన్నారు ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ప్రభుత్వానికి ఒక నామినేటెడ్ వ్యక్తిని నాయకుడుగా చేసినందువల్లనూ, 167 మంది సభ్యులుగల యు డి ఎఫ్ పార్టీ ఉండగా, 151 మందిమాత్రమే ఉన్న కాంగ్రెసు పార్టీకి అధికారం అప్పగించారా జ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించినందువల్లనూ గవర్నరు గారికి ప్రసంగించే హక్కు లేదని ప్రకాశంగారు ఉద్ఘాటించారు అంతేకాక, అల్పసంఖ్యాకపక్షాన్ని అధికసంఖ్యాకపక్షంగా మార్చివేసే నిమిత్తమే గవర్నరుగారు ఇక్కడకు పంపబడ్డారనీ, ఆయన ఆ పద్ధతిలోనే నడుస్తున్నారనీ ప్రకాశంగారు విమర్శించారు ఈ కారణాలవల్ల తమపార్టీ సభ్యులంతా సమావేశంనుంచి నిరసనసూచకంగా నిష్క్రమిస్తున్నామని చెప్పి, ఆయన సహచరులతో కలిసి బయటకు వెళ్లిపోయారు

వారలా వెళ్ళుతుండగా, ప్రేక్షకుల స్థానంలోనుంచి నల్లజండా ధరించిన వ్యక్తి లేచి, రాజాజీప్రభుత్వం కూలిపోవాలి అని నినాదాలుకూడు వింటనే అతణ్ని పోలీసులు పట్టుకునివెళ్ళారు ఇంతలో ప్రేక్షకులస్థానంలో మరి 12 మంది లేచి నినాదాలుచేయగా, వారిని కూడా పోలీసులు తీసుకునివెళ్లారు

గవర్నరు సరిగా 5 గంటలకు సమావేశం లోనికి వచ్చేశారు ఎసెంబ్లీ స్పీకరు కౌన్సిల్ ప్రెసిడెంటు కలసి వారిని ఎదురువెళ్లి స్వాగతించారు

రాజాజీ 4-35 కల్లా ఎసెంబ్లీ భవనానికి విచ్చేశారు కొందరు సేలు ఎడ్వొకేట్ జనరల్, చక్రయ్య చెట్టి, కల్యాణసుందరం మొదలైన శాసనసభ్యులతో సంభాషించారు రాజాజీ ప్రకాశంగారిని కలుసుకుని మాట్లాడుతున్నప్పుడు సభికులూ, ప్రేక్షకులూ ఉత్సాహం ప్రకటించారు రాజాజీ ముఖ్యమంత్రి ఓమందూరు రామస్వామిరెడ్డిగారు రాజాజీ ప్రక్కనే ప్రజ్ఞ చెంచిమీద కూర్చున్నారు

కాశ్మీర్‌లో లౌకిక ప్రజారాజ్యం

షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

శ్రీనగర్, మే 5 ఏకీకృత రాజ్య స్థాపనమిషం గాంధీజీ ప్రాణాలను గూడా బలిచేటుకొన్నాడో, ఆరాజ్య సంబంధి మహాదాశయమే ఇండియా కాశ్మీర్ లమధ్య దృఢానుబంధాలను నెలకొల్పిందని, ఈ అనుబంధాన్ని విడదీయడం ఎవ్వరికీ సాధ్యం కాదని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా నేడు ఉద్ఘోషించారు

ఇండియా పార్లమెంటుకు కాశ్మీర్ నుంచి పోతున్న సభ్యుల గౌరవార్థం జరిగిన విందులోమాట్లాడుతూ కాశ్మీర్ జాతీయ మహాసభ ఆశయాలకుప్రతిష్ఠను కూర్చవలసిందని అబ్దుల్లా వారికి హితవు చెప్పారు సర్వమతి సహనశీలమైన లౌకిక రాజ్యస్థాపన కోసం మనం దీర్ఘకాలం పోరాడాం ఈ విషయంలో మనభావం ఏమిటో భారత ప్రజాపరిషత్తులో వివరించి చెప్పవలసిన బాధ్యత మీ మీదవుంది మనమనుగూర్చి ఈ మధ్య భారతప్రజలలో కొన్ని అపార్థాలు పుట్టాయి ఆ అపార్థాలు గూడా పరిహార్యం అయ్యేటట్లు మీరు చూడవలసివుంది, అని అబ్దుల్లా ఈసభ్యులను కోరారు

జీవన వ్యయసూచిక

మదరాసు, మే 6 1952 ఏప్రిలు 19-వ తేదీతో అంతమైన వారంలో మద్రాసు నగరంలోని కార్మికవరాల జీవన వ్యయసూచీ సంఖ్య ప్రభుత్వ అర్థిక సలహాదారుని లెక్కలప్రకారం 326 అంటే ఒకపాయింటు-పెరిగింది పప్పు, కూరగాయలు, పంచదార, బెల్లం ధరలు పెరగడమే ఇందుకు ముఖ్యకారణం 1936 జూన్ నెలలో అంతిమైన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకొని లెక్కించడమైనది

సీలోనులోని భారతీయ కాంగ్రెసు మహాసభవారు గూడా భారతదేశంనుంచి సత్యాగ్రహులు రావనవరంలేదని అట్టి రాక తమకు యెంతమాత్రం ఇష్టంలేదని ప్రకటించివున్నారు

అయితే తిరువాంకూర్ కొచ్చిన్ ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ కొంతమంది వాలంటీర్లను పంపడానికి నిశ్చయించుకొన్నట్లు ప్రకటించింది అట్లా వాలంటీర్లను యెంతమాత్రం పంపవద్దని పంపివట్లయితే సీలోనులో తమ ఉద్యమం అంతా దెబ్బతినిపోతుందని సింహళ భారతీయ కాంగ్రెసు నేడు ఈ కమ్యూనిస్టుపార్టీవారికి అవసరంగా ఒక విజ్ఞప్తి పంపివుంది

కొచ్చిన్-తిరువాన్కూరు కమ్యూనిస్టుపార్టీ ఈ ప్రకటనను ఆధారంగా తీసుకొని సీలోనులో సేవాశాయకే పక్షీయులు ఈ సత్యాగ్రహం కమ్యూనిసుల సత్యాగ్రహంఅంటూ ప్రచారం గూడా అప్పుడే ప్రారంభించారు సీలోను ఆర్థికమంత్రి శ్రీ జయవర్ధన్ నేడు ఒక సభలో మాట్లాడుతూ, ఈఉద్యమానికి కమ్యూనిసుల ప్రోద్బలం వున్నదని, అందుకు పాత్యం కొచ్చిన్ తిరువాన్కూరు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయ మేనని ప్రచారం ప్రారంభించారు దేశంలో అల్లకల్లోలాన్ని తీసుకురావడానికి క్రమవికాశాన్ని అరికట్టడానికి కమ్యూనిస్టులు చేసిన ఒకఎత్తు క్రిందఆయన ఈ ఉద్యమాన్ని వర్ణించారు

సింహళ భారతీయుల సత్యాగ్రహం పట్ల పాకిస్తాన్ ప్రభుత్వం గాని, పాకిస్తాన్ పత్రికలు ఉత్సాహాన్ని చూపడం లేదు అయితే, పాకిస్తాన్ సంగతి తెలిసిన వారికెవ్వరికీ ఈ సంగతి ఎంతమాత్రం ఆశ్చర్యాన్ని కల్గించడం లేదు పాకిస్తాన్ తనకు లాభం అనుకున్నప్పుడల్లా ఇస్లాంమతం పేరున గోల మొదలు పెట్టడం, లాభం లేనప్పుడు మెదలకుండా పూరుకోవడం ఒక పద్ధతిగా పెటుకుంది సింహళం భారతీయులలో ముసీంలు చాలామంది వున్నారు అంతేకాక సీలోను భారతీయులపట్ల ఓటు హక్కును తీసివేస్తున్న కాపనానికి ఇండియన్ పాకిస్తానీ సిటిజన్‌షిప్పు చట్టమే పేరువుంది పాకిస్తాన్ పౌరులైన వారు అక్కడ చాలామంది వున్నందువల్లనే ఆ శాసనాన్ని ఈ విధంగా పిలవడం జరిగింది అయినా పాకిస్తాన్ మొదలకుండా కూర్చోడమేగాక, సామధూతి చూపవలసిందని, సీలోనునుంచి వచ్చిన విజ్ఞప్తులకుకూడా పెడచెవిని పెట్టింది

సింహళ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్, ఎస్ తొండమాన్‌లు నేడు తమ 8 రోజుల నిరాహారదీక్షను విరమించారు అజీజులు, తొండమాన్‌లు, వేలు విశ్వేలు, ఇటీవేర్లు లేకుండా ఓటర్ల జాబితాలు పూర్తిగా సింహళ శాసనాలతో నిండివుండేటట్లు చూచినందుకు యునైటెడ్ నేషన్ పారిని అంతా అభినందించాలని సింహళ ప్రధాని డిల్లీ సేనానాయకే నేడు ఒక సభలో ఉపన్యసించారు

తేయాకు ప్రాంతములలో నివసించేవారే నడికి భారతీయ బహిష్కరణ చట్టము మూలంగా నే భారతీయులు విశేషంగా ఇక్కడ తమ ఆస్తులను అమ్మివేయుచున్నారు విశేషంగా యూరోపియనులు నివసించే ప్రాంతాలలో భారతీయులు తమకు ఉంటేటటువంటి స్థిరాస్తులను ధర బాగాఉన్నప్పుడే అమ్మివేయవలెనే ఉద్దేశంతో అమ్మివేస్తున్నారు ఇక్కడ యిళ్ళువాకిళ్ళు అమ్ముకొన్న భారతీయులకు ఇతరత్ర కాపురముండుటకు యిళ్ళు లేక తిప్కలుపడుతున్నారు.

మధ్యధరా సౌకాదళాధిపతి

అమెరికాతో బ్రిటన్ భేదాభిప్రాయం

లండన్, మే 5 మధ్యధరా సముద్ర ప్రాంతంమీద అధిపత్యం ఎవరువహించాలీ అనే విషయంగురించి బ్రిటన్ అమెరికాలమధ్య బయలు దేరిన వివాదం ఇంకాపరిష్కారం కాలేదు

అమెరికా నౌకాబాధ్యతకు అడ్మిరల్ విలియం ఫెర్టలర్ బ్రిటిష్ నౌకాబాధిపతులు యీ విషయమై జరుపుతున్న సంప్రతింపులు యెంతవరకు సఫలమౌతాయని పార్లమెంటులో కొందరుసభ్యులు ప్రశ్నించగా, ప్రధాన మంత్రి చర్చిల్ దీనినిగురించి యిదమిద్దంఅని తాను అప్పుడే ఏమీ చెప్పలేనని సమాధానం ఇచ్చాడు

మధ్యధరా సముద్రప్రాంతంలో నౌకాబాధిపత్యాన్ని అమెరికాకు అప్పగించడానికి బ్రిటన్ సమ్మతించదని ఒక పత్రికలోపడ్డ వార్తను గురించి ప్రశ్నించగా, దానికి అవునని గాని కాదని గాని ఆయన సమాధానం ఇవ్వడానికి నిరాకరించాడు

ఈ వేళ వైట్‌హాలులో అడ్మిరల్ ఫెర్టలర్‌కు బ్రిటిష్ నౌకాబాధిపతులకు యీ మధ

4 కారణములు-

ఏల నేషనల్-ఎకో రేడియోలే

మీరు కొనుటకు అత్యుత్తమమైనవి

● క్రొత్త తక్కువ ధరలు
ఎక్కువ పనితనముతో అధిక సంఖ్యలలో ఉత్పత్తి యగుటచే విశేష జాగ్రతగల నేషనల్ ఎకో రేడియోలను యింతకు పూర్వమెన్నడూ అమ్మబడని తక్కువ ధరలకు మీరు కొనగలరు

క్రొత్తగా నేషనల్ ఎకో వారి ఉత్తమోత్తమ రేడియో 5 బాండ్స్ వ్యాండ్ స్పైక్ హుకర్ కాయిల్ ఎసి మెయిన్స్ - మెయిన్ బరకము A 154

● ఎక్కువ నమ్మకమైనవి
ఇబ్బందులు లేకుండా పని చేయుటకు ఏల నేషనల్ ఎకో వారి కష్టతరమైన పరీక్షలలో నెగ్గిన భాగములు మాత్రమే వీటిలో ఉపయోగించబడినవి ఇతర రేడియోలకు "ఫాలుతో" అనే భాగములు తిరస్కరించబడినవి

A 146 ఎసి U 146 ఎసి-డిసి B 146 స్పైక్ హుకర్ కాయిల్ మెయిన్స్ వ్యాండ్ స్పైక్ 5 బాండ్స్ రేడియో

"మాస్టర్ సైడ్"
నేషనల్ ఎకో రేడియోలు పరీక్షాశాలలో సైకము తప్పక కని పెట్టాయి ఏలనంటే అన్ని భాగములు మామూలుకన్న 16 రెట్లు పొడుగు జాగ్రతగల మార్పులు చెందకుండునట్లు చేయబడినవి—యిదే "మాస్టర్ పైలేజ్"

B 132 1 కన్వర్టు చెయ్య, కష్టపడ పరకు బయ్యగల స్పైక్ హుకర్ కాయిల్ రేడియో 4 బాండ్స్ 3 వ్యాండ్స్

● కొనటం తేలిక
మొత్తం ధరలో కొంత భాగమును మాత్రమే చెల్లించి మీకు యే నేషనల్ ఎకో రేడియోనైనా యింటికి తీసుకు పోవచ్చును మిగతా సైకమును తేలికగా చెల్లించు పద్ధతిలో సులువైన నెల వారీ కిస్తీలుగా చెల్లించవచ్చును

ఆకర్షణీయ కష్టమైన పెంగ్రం 5 బాండ్స్ మరియు 3 వ్యాండ్స్ ఎసి మరియు ఎసి డిసి

నేషనల్-ఎకో రేడియో

జనరల్ రేడియో & అప్లయెన్సెస్ లి
హెడ్ ఆఫీసు రిజిస్టర్డ్ ఆఫీసు:
1/18 మౌంట్ రోడ్డు, మద్రాసు
36/79 నిల్వర్ జూబిలీ రోడ్డు, బెంగుళూరు
బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

ONCE AGAIN AT LESS THAN Half Price..
FOR 15 DAYS ONLY
WRIST WATCHES MADE IN FAMOUS SWISS FACTORIES EACH GTD 5 YRS.

GERMAN POCKET WATCH 24/- 11/-
" SUPERIOR QUALITY 28/ 13/-
ENGLISH ALARM TIME PIECE 36/ 19/

NO 525 SIZE 6½"
15 JEWELS ROLLED GOLD 96/ 48/-
15 " " " 20 MICRONS 100/ 48/-

NO 526 SIZE 10½"
15 JEWELS ROLLED GOLD 98/- 48/-
15 " " " 20 MICRONS 110/ 52/-

NO 527 MIRAJ SHAPE SIZE 5½"
5 JEWELS CHROME CASE 45/ 22/-
5 " ROLLED GOLD " 52/ 25/-
POSTAGE FREE ON ORDER FOR 2

PIONEER WATCH CO
POST BOX NO: 3142 CALCUTTA

కుష్ఠు * బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులు, గ్యారంటీచికిత్సా క్యాటలాగుకు చిరునామా జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర క్రమ మహా గోపాలపురం, తూ. గో. జిల్లా.

ధరలు హెచ్చుడంపల్ల ప్రజల కష్టాలు

బొంబాయి మంత్రివద్దకు కాంగ్రెసు రాయబారం

బొంబాయి, మే 8: బి. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎస్. కె. పాటిల్ నాయకత్వమున ఒక రాయబార వర్గము బొంబాయి సివిల్, సప్లయి శాఖ మంత్రిని కలుసుకొని ఆహార ధాన్యాల ధరలను పెంచడంవల్ల ఉత్పన్నమైన సమస్యలకు పరిష్కారం కనుక్కోవాలని కోరారు. ఈ రాయబార వర్గంలో బి. పి. సి. సి. పక్షులను ఆలిబాయి జఫర్ ఖాయ్, శ్రీ పురుషోత్తందాస్ గారలు వున్నారు "ధరలు పెంచడం వల్ల మధ్యతరగతులవారు, పేదలు చాల కష్టపడుతున్నారు. ధరలు పెంచడం వల్ల కలిగే ఫలితాలు విషమంగా వుంటవని ప్రజలు కష్టాలను తీర్చకుండా కాంగ్రెసు ఊరికే కూర్చోదు కష్టము. ఇప్పుడు ఒక తరగతి వారికే రక్షణ వున్నది అన్ని తరగతులవారినీ రక్షించడం అవసరము" అని రాయబారవర్గం వారు మంత్రికి తెలియజేసినట్లు శ్రీ పాటిల్ గారు పత్రికా ప్రతినిధులతో చెప్పారు

ఆహారధాన్యాల ధరల పెంపకంవల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించే ఒక మార్గాన్ని గూర్చి ఆలోచిస్తున్నాము' అని మంత్రి రాయబార వర్గంవారితో చెప్పినట్లు తెలుస్తున్నది

ధాన్యంరవాణా వాగ్దాన

బొంబై పోర్టుట్రస్టు అధికారుల సమస్య

బొంబాయి, మే 8: రేవులోనికి క్రొత్తగా వచ్చే నౌకలనుండి ధాన్యాన్ని దించి యొక్కడ పెట్టాలి? అనే సమస్య బొంబాయి పోర్టుట్రస్టు అధికారులకు తలనొప్పికలిగేటంతగా ఉన్నది. లేవంటేటా ఆహారధాన్యాల బస్తాలు వున్నవి ఒక్క అంగుళంచోటయినా ఖాళీగాలేదు

పొంటూన్ జెట్టీ విమానాశ్రయం వద్ద ఆరుబయట గూడా ధాన్యంబస్తాలను వుంచారు అని చెడిపోతుందని అధికారులు భయపడుతున్నారు. కేంద్రప్రభుత్వ గిడ్డంగులన్నీ ఖాళీగా వుండడంవల్లను, కొంతవరకు రవాణా యిబ్బందులవల్లను ధాన్యాన్ని ఇతరస్థలాలకు తీసుకోని వెళ్ళ వీలు లేకపోయిందని కేంద్ర ప్రభుత్వ అధికారులు అంటున్నారు. ఆరుబయట 50 వేల బస్తాలుపడివున్నది. బొంబాయి ప్రభుత్వంవారి గిడ్డంగులలో గూడ చోటులేదు. ప్రభుత్వ గిడ్డంగులలో 50 లక్షలటన్నులధాన్యం నిలవవున్నది. ఇది 5 నెలలకు సరిపోతుంది. ధాన్యాన్ని త్వరత్వరగా ఇతర ప్రదేశాలకు రవాణా చేయాల్సిందని పోర్టుట్రస్టు అధికారులు, బొంబాయి ప్రభుత్వంవారుకూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రార్థించినట్లు తెలుస్తున్నది. గోధుమధరలు హెచ్చించినప్పటి నుండి ప్రజలు గోధుమలను పుచ్చుకోవడం తగ్గిందని బొంబాయి అధికారవర్గాలవారు అంగీకరిస్తున్నారు. గోధుమలు పుచ్చుకోడం మార్చిలో 80 నుండి 40 వంతులవరకు తగ్గిందని తెలుస్తున్నది. ఇది శాస్త్రీయమని అధికారులు అంటున్నారు

పంజాబు సోషలిస్టుల, రయితుల కోర్కెలు

సిమా, మే 8: పోషలిస్టులు, హిందూ కిసాన్ పంచాయత్ ప్రతినిధులతో కూడిన ఒక రాయబార వర్గము నేడు పంజాబు ముఖ్యమంత్రి శ్రీ భీమసేనసచ్చార్ గారిని దర్శించి ప్రజల కోర్కెలు ప్రణాళికను వారికి సమర్పించారు. పరిహారం ఇవ్వకుండా భూస్వామ్యాన్ని రద్దుచేయాలని, బంజరుభూమిని పాసులోనికి తీసుకొని కాబడానికి భూములు లేని పనివారితో కూడిన 'ఆహారసేవను' స్థాపించాలనీ, పారిశ్రామికులపై విధించిన నిర్బంధాలను తొలగించాలనీ ఈ ప్రణాళిక కోరుతున్నది

పరిహారం లేకుండా భూస్వామ్యాన్ని రద్దుచేయడానికి రాజ్యాంగ విధానాన్ని సవరించడం అవసరం కావచ్చునని శ్రీ సచ్చారుగారు రాయబారవర్గం వారితో చెప్పారు. వీలైనంతవరకు త్వరలోనే కనులుదార్ల యిబ్బందులను తొలగించ ప్రభుత్వం సంకల్పిస్తున్నదని శ్రీ సచ్చార్ గారు తెలిపారు

పశువుల వ్యాధుల నివారణకు కృషి

కరాచీలో ఆసియా ప్రాంతీయ సభ ప్రారంభం

కరాచీ, మే 8: పశువుల నీడలకు సంబంధించిన మొదటి ఆసియాప్రాంతీయ సభను నేడు పాకిస్తాన్ ఆహారశాఖమంత్రి యిక్కడ ప్రారంభించారు. పశువుల వ్యాధుల నివారణకు ఒక శాశ్వతమైన కమిషన్ను స్థాపించే విషయాన్ని గూడా సభవారు విచారిస్తారు. 15 దేశాలు, అంతర్జాతీయ ఆరోగ్యసంస్థ ప్రతినిధులు, అంతర్జాతీయ ఆహార, వ్యవసాయసంస్థ ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటున్నారు. కరాచీ యందలి భారతి వాణిజ్య కార్యదర్శి పర్యవేక్షకుడుగా ఈ సభలో పాల్గొంటున్నాడు.

యు. పి., మధ్యప్రదేశ్ భూసంస్కరణచట్టాలు

సక్రమమేనని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 8: ఉత్తర ప్రదేశ్ జమీందారీలరద్దు, భూమి సంస్కరణల చట్టం రాజ్యాంగ బద్ధంగా ఉన్నదని సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచ్ నేడు తీర్పు చెప్పింది

మధ్యప్రదేశ్ ప్రభుత్వం జమీందారీలు ఎస్టేటు మహానూళ్లు మొదలైన వాటిమీద స్వామ్యం లేకుండా చేస్తూ చేసిన చట్టం కూడా సక్రమంగా నే ఉన్నదని కాన్‌స్టిట్యూషన్ బెంచి తీర్పు చెప్పింది

కిందటి శుక్రవారం జాతీయ హోమ్ భూమి సంస్కరణలచట్టం రెండు కౌజులు మినహా సక్రమంగా ఉన్నదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పి ఉన్నదని నేటి తీర్పులతో, ఈమూడు రాష్ట్రాల భూస్వామ్యులు సంస్కరణల చట్టాలను సవాలు చేస్తూ వేసిన దావాలు వీగిపోయినవి

లేబర్ ట్రిబ్యునల్

వుండరాదని హరిహరనాథశాస్త్రి హెచ్చరిక

నాగపూర్, మే 8 దేశంలో లేబర్ ట్రిబ్యునల్ లమీద హైకోర్టులకన్నా, సుప్రీంకోర్టుకన్నా అధికారం ఉండరాదని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి హరిహరనాథశాస్త్రి నేడిక్కడ హెచ్చరించారు ఈ విధంగా ఏర్పాటు జరుగుతుందని ప్రభుత్వం హామీ ఇవ్వకపోతే, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నిర్బంధ మధ్యవర్తి పరిష్కారానికి తోడ్పడదని ఆయన ఉద్ఘాటించారు

క్రొత్త పార్లమెంటులో ఈవిధాలు లేకుండా ఏ కార్మికశాసనాన్ని ప్రతిపాదించినా తాను ప్రతిఘటిస్తానని ఆయన అన్నారు.

ఆచార్య భన్సాలీ గోదాన యజ్ఞం

నాగపూర్, మే 4: గోదానయజ్ఞమనే ఒక క్రొత్త ఉద్యమాన్ని ఆచార్య భన్సాలీ ఇటీవల ప్రారంభించారు. ఈ యజ్ఞానికి యిచ్చే గోవులను, ఈ ఆవులను, ఈ ఆవులయిచ్చే పాలను అమ్మకుండా వుంచే మరుపై పోషకశాలూకా అధికవాసులకు యిస్తారు. ఆర్థిక అసమానత్వాలను తగ్గించడానికిన్నీ, సుఖసౌధాలు అందరికీ, లభ్యమయ్యేటట్లు చేయడానికిన్నీ ఈ ఉద్యమం తోడ్పడుతుందని ఆచార్య భన్సాలీ అన్నారు. ఈ యజ్ఞానికి ప్రజలు ఆరోగ్యము, బలముగల ఆవులను దానంచేయాలని ఆచార్యుడు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానికులు యిచ్చిన వరకే దానాపు ఒకడజను ఆవులను దానంచేశారు. ఈ ఉద్యమాన్ని ప్రస్తుతం పోషకులూ లూకాలు మాత్రమే వర్తింపజేస్తారు.

అపహృత కాశ్మీరీ స్త్రీల పునరుద్ధరణ

లాహోరు, మే 8 ఈ సంవత్సరం మార్చి మొదటివారంలో 50 మంది కాశ్మీరీ హిందీ, సిక్కు అపహృతుల జట్టు భారతదేశానికి పంపబడిందని రావల్ పిండి అధికార వర్గాల నుండి వచ్చినవార్త తెలుపుతున్నది. ఏప్రిల్ మొదటివారంలో అజాద్ కాశ్మీరులో రికి నుండి ముస్లిం మేతర అపహృతుల ఉద్ధరణ జరిగింది

బర్తరఫు కార్మిక నష్టపరిహారం

నాగపూరు, మే 4: నాగపూరులోని ఎంప్రెస్ మిల్సులో 15 మంది కార్మికులు యజమాన్యాన్ని తగ్గించు నిమిత్తమై పనిలోనుండి తొలగింపబడ్డారు. వారిని తిరిగిపనిలో చేర్చుకోవలసినదని మధ్యవర్తిత్వం చేసిన న్యాయమూర్తి నుంగళ్ మూర్తి గారు తీర్పు చెప్పారు. కాని మధ్యప్రదేశ్ కార్మిక వివాద పరిష్కార చట్టము ప్రకారముగా బర్తరఫు చేయబడిన కార్మికులకు 10 రూపాల జీతం కనుక బత్తెం చెల్లించియిస్తామని మిల్లు యజమానులు రాష్ట్రీయ మిల్లు మజ్దూరు సంఘ ప్రెసిడెంటుకు తెలియజేశారు

ఢిల్లీ ఆంధ్రసంఘం

ఢిల్లీ, మే 1: స్థానిక ఆంధ్రసంఘ వార్షిక సమావేశం ఫెరోజుషా రోడ్డులోని దివాన్‌చంద్ హాలులో ఏప్రిల్ 27 న కుందూరి ఈశ్వరదత్తుగారు అధ్యక్షతన జరిగింది. క్రిందటి సంవత్సరం జరిగిన, కార్యకలాపాలను గురించి, కార్యదర్శి పడాది శ్రీరామచంద్రమూర్తిగారు నివేదిక చదివారు

ఈ సంవత్సరం, అధ్యక్షులు డాక్టరు కానూరి లక్ష్మణరావు డైరెక్టరు, సెంట్రల్, బాటరీ పవర్ కమిషన్, ఉపాధ్యక్షులు మూతిక్క వెంకట్రావు, డిప్యూటీ సెక్రటరీ కామర్సు మినిస్ట్రీ కార్యదర్శి కోటంగాణ ప్రకాశచంద్రరావు, సహాయ కార్యదర్శి పి. వి. గోపాలం, కోశాధికారి వి. జగన్నాథరావుగార్లు ఎన్నికైనారు, తరువాతి, డాక్టరు పర్వతపల్లి - రాధాకృష్ణగారు భారతి రిపబ్లిక్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు, వారిని అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు. రాయలసీమ, తెనాలి నివారణకై యథాశక్తి, అందరూ సహాయం చేయవలసినదిగా ఇంకొక తీర్మానం చేశారు.

ఆర్థిక సాంఘిక పునర్నిర్మాణ సమస్య

శ్యామప్రసాద్ ముఖర్జీ ఉద్బోధ

మిన్నెలూరు, మే 8: బి. జె. పి. ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఆర్థిక సాంఘిక పునర్నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించాలి అని భారతి జనసంఘాధ్యక్షుడు డా॥ ఎస్. పి. ముఖర్జీగారు పశ్చిమ బంగాలు జనసంఘపక్షి అధ్యక్షుడి హోదాలో ఉద్బోధించారు

బక్కతనాన్ని, జీవం లేకుండా వుండటాలను పారద్రోలి పారిశ్రామికరంగాన్ని అభివృద్ధి చేయడానికి ఈ ఉద్యమం ఉపకరించగలదని ప్రజలకు అందజేయాలని చెప్పుతూ డా॥ ముఖర్జీ గారు ఇలా అన్నారు: కార్మికులు విచ్ఛిన్నతిని గాని, విధిజనాన్ని గాని భారతదేశం ఎన్నిటికీ సహించదు కార్మికులు భారతదేశంలో అంతర్భాగం. బెంగాలు రాజకీయంగా లాభం పొందగోరేవారి చేతిలోని బంటుఅయింది. మూతిభాగపడ్డానికి గౌరవాన్ని, పవిత్రతను నిలబెట్టడానికి ధైర్యంగా తుపాకిముండ్ల కెదురొడ్డాన్న తూ పాకిస్థాన్ బెంగాలీలు ప్రశంసార్హులు. ఈరక్తపాతంవల్ల రెండు ప్రాంతాలు ఏకమవుతే కలవా యెవ్వరు చెప్పగలరు. భారతదేశంలోని లక్షలాది శరణార్థులు దుర్భర మైనస్థితిలో వున్నారు. ఇదంతా విదేశీయ ప్రభుత్వ హాయములో నాశ జాతీయప్రభుత్వ హాయములో జరుగుతున్నది. లక్షలాది ప్రజలు, ఏ పాపమునొయరుని వారు రాజకీయజూదంలో పక్షకక్షాల బలవుతున్నారు. తూర్పు బెంగాలు శరణార్థుల పునరుద్ధరణను సాంఘిక, ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమంలో సులభంగా కలిపివేయవచ్చు. బెంగాలు లీగ్‌వారకు స్వర్గవుండిరాదు. కేంద్రప్రభుత్వానికి యింతభర్చయినా ఉభయ రాష్ట్రాల ప్రత్యేక సమస్యలను పరిష్కరించగా పరిశీలించాలి. భారతదేశ పరిపాలనా సౌకర్యము మున్నటువాటిని బట్టి పశ్చిమ బెంగాలు పరిమాణములను, మార్చాలి. భారతదేశంలో తీరని ఆహార పదార్థాలలోటు దేర్పడివున్నది. అన్యదేశాలనుండి ధాన్యం దానంగానచ్చినా దేశ దీర్ఘకాలబుణం గానచ్చినా భారతదేశానికి భారం కలుగుతుంది. ఎప్పుడో ఒకప్పుడు ఇది భారతజాతీయ బలానికి, ప్రతిష్ఠకు భంగం కలిగించకమానదు. పశ్చిమ బెంగాలులో బంజరుభూమిని పాసులోనికి తీసుకొని రాకడానికి మైదకు ఇరిగేషను ప్రాజెక్టులను ప్రారంభించాలి. రాజకీయ శైథిల్యందరిని విడుదలచేయాలి లేదా వారిని కోర్టులలో విచారించాలి

కార్మిక యోగక్షేమాలు

పారిశ్రామికులకు డా॥ బి. సి. రాయ్ హెచ్చరిక

కలకత్తా, మే 8: కార్మికుల క్షేమలాభాల విషయమై యొక్కటర్కర్ద వహించాలి గతి 5 సంవత్సరాల్లో యజమాని కార్మిక సంబంధాలు చక్కబడినప్పటికీ ఉభయులమధ్య యింకా ద్వేషము కొనసాగుతుందనే లేదు' అని పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నేడు యిక్కడి చెప్పారు

యాజమాన్యాలు పాంథిక క్షేమసంస్థకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తూ కొంతమంది ట్రేడ్ యూనియన్ నిర్వాహకులు పనివారి క్షేమలాభాలకు పోరాడుతున్నామని చెప్పడమేగాని నిజంగా రాజకీయపక్షాలలాభానికి పని చేస్తున్నారని అన్నారు

ఈ సంస్థ అధ్యక్షుడిని కోరుతూ అధ్యక్షుడు, ప్రధాని, కేంద్ర ప్రభుత్వ మంత్రులైన శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, మౌలానా ఆజాద్, హరికృష్ణ మెహతాబ్, గాడ్గిల్ గారలు పంపిన లాలు పంపారు

నౌకా దళాధిపతులు

ఫిలిప్పీన్సులో చర్చలసమాప్తి

మనిలా, మే 2 మిత్రరాజ్యాల దూరప్రాచ్య నౌకాదళాధిపతులు కొన్నిరోజులుగా యిక్కడి జరుపుతున్న రహస్యసంప్రతింపులు నేటితో సమాప్తంఅయినవి వీరు ఈవేళ ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు క్విరినోతోగూడా మంతనాలుజరిపారు అధ్యక్షుడు క్విరినో తో యీ సంప్రతింపుల అనంతరం ఒక ప్రకటనచేస్తూ, ప్రాంతీయరక్షణ సమస్యలను గురించి మిత్రరాజ్య నౌకాధిపతులకు తమకు చర్చలుజరిగాయనీ, ఈ చర్చలభోరణినిబట్టి, ఈ ప్రాంతరక్షణకు ఆ నౌకాదళాధిపతులు శాశ్వత సహింపగోరుతున్నట్లు తమకుఅర్థం అయిందనీ చెప్పడంచేశారు

ఢిల్లీరాష్ట్ర అసెంబ్లీ ప్రారంభోత్సవము

చరిత్రాత్మక ఘటనని డా॥ కిట్టూ ఉద్బోధ

ఢిల్లీ, మే 5: నేడు దయం ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీవారి ప్రారంభోత్సవము ఇండియా ప్రభుత్వ హోంశాఖామంత్రి కైలాసనాథ్ కట్జూగారి చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంలో ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ సమావేశమైంది. ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ కట్జూగారు యిలా అన్నారు భారతదేశ చరిత్రలో ఢిల్లీనగరము చిరప్రసిద్ధమైనది అనేక జాతులు ఇక్కడికి ఉదయించి ఇక్కడే అస్తమించాయి బ్రిటిష్‌వారిని కూడా ఈ ఢిల్లీ ఆకర్షించింది ప్రజాస్వామ్య ప్రభుత్వ ధర్మములకు భారతదేశము నిలయమై నట్టి భారతదేశాన్ని జ్ఞాపకంచేసే పరిపాటియైనదేగా ప్రపంచ విఖ్యాతిని ఢిల్లీ హాండగలదు జన సంఖ్య విషయములో ప్రపంచమందు రెండవ పెద్దరాజ్యమైన భారతదేశానికి యీ ఢిల్లీ ముఖ్యనగరంగా ఉంది ఇది అప్పటికే లోకాన్ని ఆకర్షిస్తోంది

నేడు ఢిల్లీరాష్ట్ర అసెంబ్లీ ప్రారంభోత్సవం జరిగేసమయంలో నే ఉదయము 11 గంటలకు ఢిల్లీ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి యస ఘోషాల్ గారును పోషలిస్టు నాయకురాలగు అరుణా అసఫ్ అలీ గారును నాయకత్వం వహించి యుద్ధ పేపర్లిస్తూ ప్రుడ్ కమిటీ తరఫున కొన్ని వేల మంది జనాన్ని పెట్రోలియాలు ధరల పెంపుదలకు పెద్ద ఊరేగింపుగా తీసికొని వచ్చారి ధాన్యం ధర హెచ్చింపు తొలగించి తక్కువధరకు గోధుమలను ప్రభుత్వం అమ్మందలవలెనని ఆందోళన చేయుటకు యీ ఊరేగింపు అవటికి వచ్చింది ఏవిధమైన అల్లరులు జరుగకుండా పోలీసులు బందోబస్తులు చేశారు

ఢిల్లీ ప్రజల సత్యాగ్రహ సంకల్పం

ఢిల్లి, మే 4: ఢిల్లీ రాష్ట్రంలోని భారతీయ జనసంఘ పార్టీవారు బహిరంగసభచేసి ఆహారధాన్యాల ధరను పెనుకటి తగ్గధరకు తగ్గించదలచలేదనియు అలా తగ్గించనియెడల ఢిల్లీ రాష్ట్ర మంత్రివర్గము రాజీనామా యివ్వవలె నని యు తీర్మానము చేసెను ఈ పద్ధతి జరుగుటకుముందు పెద్ద ఊరేగింపు జరుపబడెను ఢిల్లీరాష్ట్ర పోషలిస్టు పార్టీ పెయ్యుమంది జనంతో కాగడాలు చేతబట్టి ముఖ్యమంత్రి బ్రహ్మప్రకాశ యింటివరకు వెళ్ళారి 72 వేలమంది సంతకములుచేసి ఆహారధాన్యాలధరను తగ్గించవలెనని విన్నవిస్తూ ఒక విజ్ఞాపన సమర్పించారు కేంద్రప్రభుత్వము ధాన్యమును (గోధుమలను) తక్కువ ధరకు అమ్మే నిమిత్తము కొంత ద్రవ్యమును సబ్సిడీగా (రేడాలెక్క పరిపుచ్చుకొనుటకై, ద్రవ్యసహాయమును ఇవ్వవలసినదిగా యిచ్చి సబ్సిడీ యిచ్చిన తోడులలో అమ్మిన తక్కువ ధరకు గోధుమలను తిరిగి అమ్మవలెనని విజ్ఞాపనపత్రిక ఒకటి పంపబడెను పత్రికపత్రికలో చేసిన తీర్మానమునూడా ముఖ్య మంత్రికి పంపిని వినిపించబడెను ముఖ్య మంత్రి యింటి చిలుపల చాలా సేపు జనం గుంపుగా కూర్చున్నారు ఈ కోరికను ముఖ్య మంత్రి కెరవేర్చుటకు త్వరలో తగు చర్యను జరుపవలెనని యెడల, ధాన్యవ్యాపార బ్రోకరుమార్కెటు కార్యకుల యిండ్లవద్దను లందగొండి ఆఫీసర్ల యిండ్లవద్దను సత్యాగ్రహం చేయబడునని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వమును విదేశాలలో విదేశీ ప్రభుత్వ రాయబారులకొరకై ఖర్చు చేస్తున్న విపరీతపు మొత్తములను కొంతవరకు తగ్గించివేయడం ఆహారధాన్యాల కొరకైన సబ్సిడీని తిరిగివగుచున్నదని తీర్మానము చేసి ఆ తీర్మానమును ముఖ్య మంత్రికి అందజేశారు కొత్తగా నియమింపబడిన రాష్ట్రమంత్రులకు రమ్యమందిరములను సౌకర్యమైన మోటారు కార్లను సమకూర్చడం అక్రమవ్యయం అని ఖండిస్తూ తీర్మానాలు పోషలిస్టులు తమ సభలో తీర్మానించారు

పూనాలో సత్యాగ్రహం

పూనా, మే 4: మొదటి సత్యాగ్రహం జట్టు 15 మందియన్నూ రెండు పాయంకాలము 5 గంటలకు పూనా సిటీ పోలీసుస్టేషనుముందు బయలుదేరి శనివార వాడలోఉన్న గవర్నమెంటు ధాన్యం గిడ్డంగి బద్దలుకొట్టి సత్యాగ్రహం చేస్తారు యస్. యం. జోషీ అనే సుప్రసిద్ధ పోషలిస్టు నాయకుడు ఈ సత్యాగ్రహబృందానికి నాయకత్వం వహిస్తారు పూనా నగరంలో 144 సెక్షను ప్రకారం ఊరేగింపులు సభలు జరుగరాదని ఉత్తర్వు జారీచేసినప్పటికీ సత్యాగ్రహం ప్రోగ్రాము ప్రకారంగా జరుగుతుందని పోషలిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు అన్నారు ఆహారధాన్యాల ధర తగ్గింపు విషయమై ఏవిధమైన ఆందోళనయినప్పుడు పూనా మ్యునిసిపాలిటీ పరిధిదాటులోపల జరుగరాదని జిల్లా మేజిస్ట్రేటు నిన్న 144 సెక్షను ప్రకారం ఉత్తర్వు జారీచేశాడు

మధ్యభారత్‌లో గోధుమ ధర హెచ్చింపు

ఇందూరు, మే 4 మధ్య భారతి రాష్ట్రంలో త్వరలో నే గోధుమల ధరను హెచ్చించవలెనని మధ్యభారతి ప్రభుత్వం యోచిస్తున్నది ఏ లేదీనుండి హెచ్చించబడునో అనేది త్వరలో నే వెల్లడింపబడునని ఆహారశాఖా మంత్రి శ్యామలాలు పాండేలియాగారు అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వానికి చాలా ఖర్చు తగులును గనుక, గోధుమ ధరను తగ్గించి అమ్ముటవల్ల గవర్నమెంటు భరించుచున్న రేడాలు మొత్తమును గవర్నమెంటు భరింపజాలదు గనుక గోధుమ ధరను హెచ్చించక తప్పదని ఆహారశాఖామంత్రి అన్నారు దీనివలన అయిన విదేశ గోధుమలు అసలు ధరకంటె తక్కువగా అమ్మవలెనట్ల 8 రూపాలలోను మధ్యభారతి గవర్నమెంటుకు రూ 8,77,000 నష్టం అవుతోంది సంవత్సరానికి రూ 70 లక్షలు నష్టం లెక్కతేలుతుంది.

పత్తిని ప్రభుత్వమే కొనవలెను

కోయంబుత్తూరు బట్టల మిల్లుల ఆసాముల ప్రకటన

కోయంబుత్తూరు, మే 4: దక్షిణ ఇండియా బట్టలమిలుల ఆసాముల సంఘము కోయంబుత్తూరు నుండి యీ క్రింది రీతిగా ప్రకటించింది

ముతిరకం, మ్యూరకం నుడ్డకులకు ధరలను తగ్గిస్తూ యిండియా గవర్నమెంటు ఒక ప్రకటన చేసింది కాని బొంబాయి, మధ్యప్రదేశ్, హైద్రాబాదు ప్రాంతీయులనుంచి బట్టల మిల్లు ఆసాములు కేరాలు చేశారు కాని ఆ హెచ్చుధర రివాణాల చిక్కులవల్ల ప్రస్తుతం కాటన్ మిల్లులకు 72 వేలమంది సంతకములుచేసి ఆహారధాన్యాలధరను తగ్గించవలెనని విన్నవిస్తూ ఒక విజ్ఞాపన సమర్పించారు కేంద్రప్రభుత్వము ధాన్యమును (గోధుమలను) తక్కువ ధరకు అమ్మే నిమిత్తము కొంత ద్రవ్యమును సబ్సిడీగా (రేడాలెక్క పరిపుచ్చుకొనుటకై, ద్రవ్యసహాయమును ఇవ్వవలసినదిగా యిచ్చి సబ్సిడీ తిరిగి యిచ్చిన తోడులలో అమ్మిన తక్కువ ధరకు గోధుమలను తిరిగి అమ్మవలెనని విజ్ఞాపనపత్రిక ఒకటి పంపబడెను పత్రికపత్రికలో చేసిన తీర్మానమునూడా ముఖ్య మంత్రికి పంపి వినిపించబడెను ముఖ్య మంత్రి యింటి చిలుపల చాలా సేపు జనం గుంపుగా కూర్చున్నారు ఈ కోరికను ముఖ్య మంత్రి నెరవేర్చుటకు త్వరలో తగు చర్యను జరుపవలెయెడల, ధాన్యవ్యాపార బ్రోకరుమార్కెటు కార్యకుల యిండ్లవద్దను లందగొండి ఆఫీసర్ల యిండ్లవద్దను సత్యాగ్రహం చేయబడునని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వమును విదేశాలలో విదేశీ ప్రభుత్వ రాయబారులకొరకై ఖర్చు చేస్తున్న విపరీతపు మొత్తములను కొంతవరకు తగ్గించివేయడం ఆహారధాన్యాల కొరకైన సబ్సిడీని తిరిగివగుచున్నదని తీర్మానము చేసి ఆ తీర్మానమును ముఖ్య మంత్రికి అందజేశారు కొత్తగా నియమింపబడిన రాష్ట్రమంత్రులకు రమ్యమందిరములను సౌకర్యమైన మోటారు కార్లను సమకూర్చడం అక్రమవ్యయం అని ఖండిస్తూ తీర్మానాలు పోషలిస్టులు తమ సభలో తీర్మానించారు

పూనాలో సత్యాగ్రహం

పూనా, మే 4: మొదటి సత్యాగ్రహం జట్టు 15 మందియన్నూ రెండు పాయంకాలము 5 గంటలకు పూనా సిటీ పోలీసుస్టేషనుముందు బయలుదేరి శనివార వాడలోఉన్న గవర్నమెంటు ధాన్యం గిడ్డంగి బద్దలుకొట్టి సత్యాగ్రహం చేస్తారు యస్. యం. జోషీ అనే సుప్రసిద్ధ పోషలిస్టు నాయకుడు ఈ సత్యాగ్రహబృందానికి నాయకత్వం వహిస్తారు పూనా నగరంలో 144 సెక్షను ప్రకారం ఊరేగింపులు సభలు జరుగరాదనే ఉత్తర్వు జారీచేసినప్పటికీ సత్యాగ్రహం ప్రోగ్రాము ప్రకారంగా జరుగుతుందని పోషలిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు అన్నారు ఆహారధాన్యాల ధర తగ్గింపు విషయమై ఏవిధమైన ఆందోళనయినప్పుడు పూనా మ్యునిసిపాలిటీ పరిధిదాటులోపల జరుగరాదని జిల్లా మేజిస్ట్రేటు నిన్న 144 సెక్షను ప్రకారం ఉత్తర్వు జారీచేశాడు

కొన్ని ఆంధ్ర రైల్వే స్టేషన్లకు విద్యుద్దీపాలు

ప్రాంతీయ సలహాసంఘం చర్చ

బెంగుళూరు, మే 8: ప్రస్తుత సదరన్ రైల్వేలో ఇదివరకు యం. యస్. యం. రైల్వే ప్రాంతపు స్థానిక సలహా కమిటీ బెంగుళ

అనంతపురం జిల్లాలో భావుల త్రవ్వకం

భోలిటరీదళం రాక

అనంతపురం, మే 4: జిలాభావులచే ప్రజలు పడుచున్న అగచాట్లు గమనించి జిల్లా కలెక్టరుగారు మండలములో నీటి వసతి అల్పముగానున్న గ్రామములలో భావులు త్రవ్వుట కలపిన భావులపటీ తయారుచేశారు ఆ భావులలో నీరు సమృద్ధిగా లభించువరకు లోతుచేయుటకు యంత్రములతోగూడ కూడిన మిలిటరీ దళము వచ్చినది నేటి నుండి 1 పారంభించునని తెలిపినది లోతుచేసిన భావులకుండే మన్ను కొట్టు ఎత్తివేయుటకు స్థానిక ప్రజా సహకారముగూడ అవసరము. (స్వ వి)

కొత్తగూడెంలో రాయలసీమ క్షామనివారణ కమిటీ

కొత్తగూడెం, ఏప్రిల్ 30: రాయలసీమ క్షామనివారణకు చందాలు వసూలు చేయుటకునుండు, కార్మికులలో ప్రచారముకొరకు కొన్ని బహిరంగ సభలు జరుపుటకు పబ్లిసిటీ నిర్వహించిన ప్రకారం, యింతకు పూర్వ కోవాపరేటివ్ సొసైటీవద్ద గవర్నమెంటు లేబరు వెల్ ఫేర్ ఆఫీసరుగారి అధ్యక్షతనును, బూడిదగడ్డలో పులిపాక రామంగారి అధ్యక్షతనును, బర్లాగ్యాంపువద్ద కొత్తగూడెం డిస్పెన్సరీ కలెక్టరుగారి అధ్యక్షతనును, రామవరంలో క్లబ్బువద్ద గవర్నమెంటు లేబర్ వెల్ ఫేరు ఆఫీసరుగారి అధ్యక్షతను బహిరంగ సభలు జరిగినవి

రామవరం మైటింగుకు, మరుగరికి పట్టాయణరావుగారు మూడు వచ్చిరి ఇక్కడ ప్రభుత్వాలు ఇంతకాలము, రాయలసీమ క్షామ నివారణకు యత్నించుటలేదు అని ప్రశ్నించి, తనను కొనవస్తున్నట్లు తూరపుంగుట కోటనీయ్యమని, ఈ సమయంలో పత్రికలద్వారా నైనా కూడ్ఘ తెలిసికొని, హైదరాబాద్ ప్రభుత్వం తగిన సహాయం చేయుటకు ప్రయత్నిస్తుందనీ జాతీయ రావు గారు పెట్టుకొన్న హైదరాబాద్ కాన్సెప్ట్ ఆఫీసు హైదరాబాదు హైకోర్టు డివిజన్ పెంచివారు ఈనెల 9 వ తేదీనాడు తీర్పు చెప్పనున్నారు

గాలి దుమారంలో అగ్నిప్రమాదం

కొత్తగూడెంలో కార్మిక నివాసాలు దగ్ధం

కొత్తగూడెం, మే 1: నిన్న పొద్దుకాలం మూడు 8 40 గం లకు బహు ప్రళయంగా దుమ్ముతోగూడిన గాలివీచుట మొదలిడింది అదేసమయంలో రామవరం హాస్పిటలువద్ద కార్మికుల సుఖాలకు నిప్పు అంటుకొని బ్రహ్మాండమైన అగ్నిజ్వాలలు లేచాయి గాలి తీవ్రముగా నుండుటచేతను, నీరు లేక బావుటచేతను మంటల వాప్పుదలకు లేకపోవుటచేతను ఆ నిప్పు అప్పుటకు శక్యంకాలేదు అదేసమయంలో పేదగ్రహమున్న రెండుక ఇంక్లయిను వద్దకూడా సుడిశెలకు నిప్పు అంటుకుని హాస్పిటల్ వరకు గల సుడిశెలను దగ్ధము చేసింది సుమారు 150 సుడిశెలు కాలిపోయినవి 6 గంటలకు గాలి తగ్గింది

డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ప్రభాకర్ గారు, కొంత ప్రొద్దటికిగాని, రాత్రి, యింట్లుపోయిన కార్మికులకు తక్షణ సహాయం చేసిరి రామవరం పోలీసుయిన్స్పెక్టరు తన సిబ్బందితో కూడా వచ్చి చేరిరి

యింట్లు కాలిపోయిన కార్మికులకు సానిక తక్షణం సిపార్టుమెంటువారు, యీ దినం క్రొత్త రేషను కార్డు లిచ్చారు

కంపెనీవారు, కార్మికులకు క్వార్టర్లు కట్టివిత్తు కంపెనీలో తిరిగినందిగడ్డి, కాసుములు ఉన్నవి, కార్మికులు తిరిగి యిండ్లుకట్టుకొనుటకు తగినంతవరకు సహాయ చేస్తే చాలా బాగుంటుంది.

మిస్టర్ కార్లు యిండ్లు కాలిపోయిన వారి సహాయార్థం చందాలు వసూలు చేయుచున్నట్లు తెలియుచున్నది

రాజ్ బహదూర్ గౌడ్ అర్జీపై 9 వ తేదీన తీర్పు

హైదరాబాదు, మే 5: కమ్యూనిస్టు జాయకులు రాజ్ బహదూర్ గౌడ్ గారు పెట్టుకొన్న హెబియస్ కార్పస్ అర్జీపై హైదరాబాదు హైకోర్టు డివిజన్ పెంచివారు ఈనెల 9 వ తేదీనాడు తీర్పు చెప్పనున్నారు

తిణాకులలో నాటకం వసూలు

మే 1: ఎస్ టి రామారావు బృందం ఇక్కడ బాబాకాలనీలో యీ 8,412 వ్రాసి-6 వసూలు చేశారు, సుళ్ళపూడి విమ్మరాజుగారు రు 116/- యలమర్తి పద్మరాజుగారు 95/- నిట్టూరి ఇంద్రయ్య ఎం ఎల్ ఎ గారు 75/ ఈమని తిండి శేషాయి ఇ, ఎస్, ఆర్ శాస్త్రిగారు ఒక బంగారు ఉంగరం యిచ్చారు.

తేలిప్రోలు గ్రామంలో వసూళ్లు

తేలిప్రోలు వెంకట్రామయ్య, మదినంటి అగ్నిహోత్రశాస్త్రి తిల్లాప్రకడ కాగ్రాజు మి పి యస్ కర్మగారు తేలిప్రోలు గ్రామంలో తమకున్న విరాళాలు సేకరించారు: తేలిప్రోలు పటాభిరామయ్యగారు రు 5/- చొప్పూరు వెంకటరత్నం రు 1/- భూపతిరాజు చిన్నమూర్తిగారు రు 5, పడింపల్లి బ్రహ్మగారు రు 10/- పడింపల్లి సూర్యనారాయణరాజు రు 10/- పడింపల్లి గోపాలరాజు రు 10/- పడింపల్లి వరదింగారు రు 1/- తేలిప్రోలు రామయ్యగారు 1 వ తేలిప్రోలు వెంకట్రావు యిచ్చారు 8 వ భూపతిరాజు పెద్ద సూర్యనారాయణ రాజు, నారాయణరాజు, కనకమూరి వెంకన్న, తేలిప్రోలు రామస్వామి, పొతిపాటి తిరుపతిరాజు, భూపతిరాజు చిన్న సూర్యనారాయణమూర్తి, సుబ్బరాజు, పడింపల్లి సుబ్రహ్మణ్యరాజుగారు తలా 1 వ ధా కోడుమంచిలి సూర్యనారాయణమూర్తి, పాలిపాటి వెంకటరత్నం గార్లు చెరి 5 వ ధా

రాయలసీమ క్షామ నిధికి రూ 25 వేల విరాళం

కలకత్తా, మే 5: ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావు గారు రాయలసీమ క్షామనిధికి ఢిల్లీప్రాంతులు సహాయం చేయవలెనని విజ్ఞప్తి చేయుండిరి మార్వాడీ సహాయ సంఘమువారు తమ ఆధిజ్ఞాపన ఫలితంగా రు 25 వేల విరాళం యిచ్చారు

రాయలసీమ ప్రాంతమునకు యీ మార్వాడీ సహాయ సంఘమువారు తమ ప్రతినిధులను కొందరిని రాయలసీమకు పంపదలచియున్నారు అదట జనులకు సహాయార్థంగా పనిచేయుచున్న అధికార అనధికార ప్రతినిధులతో బాటు వీరు కూడా సేవాసహాయము చేయదలచియున్నారు

బొంబాయి ప్రక్కనుల రాయలసీమ క్షామనివారణార్థమైన ముఖ్యమైన కమర్షియల్ నిధికి సహాయం చేయవలసి నదిగా బొంబాయి పౌరప్రముఖులు, ముఖ్యమంత్రి సహాయార్థం ఆధిజ్ఞాపన చేశారు తూర్పుజ్ఞాపనలో ఆర్ డి తాతాగారు కలరు

రాచూరు శివారు సీతాపురం విద్యార్థుల సహాయం

తాడేపల్లిగూడెం మే 5: తాలూకాకు చెందిన రామారావు శివారు సీతాపురం గ్రామంలో ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు యింటింటా తిరిగి ½ బస్తా బియ్యము పోగుచేశారు ప్రధానోపాధ్యాయుడు ముదిలపల్లయ్యగారు 5 8 0, అల్లు అప్పలస్వామిగారు 1-0 0, బాలబాలికలు 1-8-0 బొబ్బిలి రామన్నగారు 2-0-0 విరాళిచ్చారు 10 మంది విద్యార్థి ముదిల వెంకటేశ్వరరావు యిచ్చిన మనియార్డరు 0-8-0 తో మనియార్డర్ చేయబడినది బియ్యం ఆధ్రపత్రా చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద్ మూర్తిగారు, అల్లూరి సత్యనారాయణ రాజుగార్లకు పంపేమని, ఆస్కూలు ప్రధానోపాధ్యాయుడు తెలుపుచున్నారు

విద్యార్థులు బహుకర్త్రవ్యాపారాముగుడులకు రాయలసీమ స్థితిగతులను వివరించారు.

అనంతపురం సహకార సెంట్రల్ బ్యాంకు విరాళం

అనంతపురం, మే 5: ఈ జిల్లాలో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వారు ఏప్రిల్ 30 వ తే రామాచార్యులుగారి అధ్యక్షతన సమావేశమై, రాయలసీమ క్షామబాధితుల సహాయార్థం క్షామ నివారణ నిధి కి యి యా వి రా శ మిచ్చారు. స్వ వి.

హైదరాబాదు మంత్రుల ఢిల్లీ పయనం

హైదరాబాదు, మే 5: ప్రణాళిక కమిషను సమావేశంలో పాల్గొనుటకు గాను హైదరాబాదు ముఖ్యమంత్రి కాశు బ్రహ్మానందరెడ్డి గారూ, ఆర్థికమంత్రి మేల్లూరి వేంకటరావు గారూ ఇవాళ విమానంలో ఢిల్లీ బయల్దేరి వెళ్లారు.

సూర్యాపేటలో దొంగతనాల ఉధృతం

సూర్యాపేట, ఏప్రిల్ 29: స్థానికంగా కొన్ని రోజులనుండి దొంగతనాలు విపరీతంగా జరుగుచూ ఉన్నాయి గతరాత్రి తుంగమూర్తి రామిరెడ్డిగారి ఇంటిలో దొంగలుపడి ఆయన భార్యమేడలోని 8 తులాల బంగారునగలును 8 తులాల బంగారుగొలుసు 8 తులాల వెండి పోయాయి మెయిన్ బజారులో వ్యాపారస్థులకొట్లు పగులగొట్టి నిలువ గలిగిన బట్టలు ఎత్తుకపోయారు, గోళ్ళ సర్వయ్య అనే మరొక సహకారి ఇంటిలోపడి 700 తీసుకొనిరాగా. ఈ పరిస్థితిలో ప్రజలలో చాలా ఆందోళనగా ఉంది

మహబూబాబాదు

మహబూబాబాదు, ఏప్రిల్ 24: పట్టణంలో ఇప్పుడు దొంగతనాలు సర్వసాధారణమైపోయినాయి కడచిన రెండు నెలలలోనూ దాదాపు 100 దొంగతనాలు జరిగాయి అయితే ఒక్కటి పత్తాకాలేదు ఈ నెల 21 వ తేదీరాత్రి యాడు దొంగతనాలు జరిగాయి పహాణీకార పరపతిసంఘం ఆఫీసులో తాళాలు పగలగొట్టి దూరి ఒక టేబిలు పుడ్డ ఎత్తుకపోయారు ఒకానొక రిటైర్డు ఉద్యోగి కంటయింటికి కన్నం వేసి పంటపాత్రలూ, తిదితర సామగ్రి దొంగలించుకపోయారు అయన ఇంటిలో నే ఇదివరకు రెండు దొంగతనాలు జరిగాయి. ఇది మూడవది ఒకానొక వానియింట్లో అన్న, సొదకాలు పెట్టు కొనియుండిన పాత్రలు ఎత్తుకపోయారు. (స్వ వి)

రాయపర్తి కేంద్ర పాఠశాలకు రు 1000 ల విరాళం

రాయపర్తి మే 1 వరంగల్ జిల్లా రాయపర్తిగ్రామ కేంద్ర పాఠశాలలో 6 వ తరగతి సంస్థాపించుటకు విద్యార్థుల విన్నపం అలరించి, రాపాక వెంకటరామనరసింహారెడ్డి కేశవులు విన్నూరుగారు వెయ్యి రూకల భూరి విరాళం ఇచ్చారు ఇందులో విద్యార్థి బృందమూ, ఉపాధ్యాయ వర్గమూ విద్యా విషయక సంఘంవారూ రెడ్డిగారికి కృతజ్ఞతాపందనా అర్పించారు

ఈ పాఠశాల 43 వ వార్షికోత్సవం కడ నెల 18 వ తేదీనాడు జిల్లా విద్యాధికారి శ్రీ కృష్ణారెడ్డిగారి అధ్యక్షతను సమర్థవంతంగా జరిగింది.

గడ్డిల్‌ను దోచుకున్న దొంగలు

ఇద్దరి అంగీకారం

పూనా, మే 5: టిక్కెట్టు లేకుండా ప్రయాణంచేసిన నేరానికి యెరవాడ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఇద్దరు ఖైదీలు ఏప్రిల్ 29 వ తేదీన శ్రీమంత్రి గాడ్గిల్ ను దోచుకున్నదితామే నని అంగీకరించారు

గాడ్గిల్ గారిమీద కార్యక్రమం జరిగిన 20 గంటల తరవాత, ముగ్గురూ పారిపోయిన జిల్లా, మొదటి తరగతి అజమాళ్ళ పెట్టెలో ప్రయాణం చేస్తుండగా కర్మిదగర పట్టుపట్టబడ్డారు టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నందుకు జైలుశిక్ష విధించబడ్డారు యెరవాడ జైలులో తీసుకునిరాగా, వాళ్ళ దగ్గర గాడ్గిల్ గారి గడియారం దొరకినట్లు తెలుస్తున్నది

తామే దోచుకున్నట్లు శ్రీమంత్రి గాడ్గిల్‌కేనని వాళ్లకు తెలియదని చెప్పబడుతున్నది

అజ్ఞాతంనుంచి బయటపడిన కమ్యూనిస్టులు

హైదరాబాదు, మే 5: కడు పారిపైనిషేధం రద్దయినందువల్ల ఇప్పటికప్పుడే సుమారు 70 మంది కమ్యూనిస్టులు అజ్ఞాతవాసం వదిలిపుచ్చుకొని పైటికి వచ్చినట్లు తెలిసినది.

60 వేల రూ. ల విలువగలఆస్తి ధర్మం

తుమ్మలపల్లి కృష్ణమూర్తిగారి వితరణ

తణుకు, మే 5: తణుకు పట్టణ పట్టాపురంలోని మహమ్మదు. 40,000 రిమ్మతుచేసి దానాను ధర్మ శ్రీరామాలయ ముచ్చటకు నున్నా, మహమ్మదు 30,000 రిమ్మతుగల 5,500 గజముల స్థలమును 80 ప్లాటులక్రింద విభజించి ప్రజాపయోగాలకు ఇచ్చుటకు వారికి యిచ్చుటకున్నూ తుమ్మలపల్లి కృష్ణమూర్తిగారు నిశ్చయించారు ఇట్లు ప్లాట్లులో కాంగ్రెస్ సంస్థకు తమవంతు నిమిత్తం 800 గజములున్నూ, కామకృష్ణమిషన్ సంస్థవారికి 800 లు మిగతా స్థలమును శ్రీ కనిపాకుల వరదింగారు, పల్లా కామ్యార్థి, బుర్రా గర్భయ్య ప్రసిద్ధ వారిదానములు శ్రీ శ్రీ మహమహారి దానాలు సూర్యనారాయణ కామగారి పటుంబమునకున్నూ ఇంకా ఇరవులు మరికొంతమందికిన్ని (మొత్తం 30 మందికి) యిచ్చుటకు నిశ్చయించినట్లు దీనికి ద్వారకానగరమని పేరుపెట్టారు (స్వ వి)

గుడివాడ గౌతమబుద్ధ హాస్టల్

"ద్రవ్యసహాయానికి యన్. టి రామారావుగారి హామీ

గుడివాడ, మే 3: ప్రత్యేక నిధిమీద పటుడు శ్రీ యన్. టి రామారావు గారు తన బృందంతో "కోస్తాయలసీమ క్షామనివారణార్థం గుడివాడలోఇచ్చిన నాట్య ప్రదర్శనవల్ల 888-8-8 వసూలుఅయింది పరిపక్వ లలో పలువురు పెన్నులు, తుంగ్లు, చొక్కాలు, మొదలగునవి ఇచ్చిరి ఏప్రిల్ 27 ఉదయం శ్రీ రామారావుగారు, శ్రీమతివారు లక్ష్మి తదితర ప్రముఖులతో స్థానిక "గౌతమబుద్ధ హాస్టల్"ను దర్శించిరి ఈ బృందమునకు హాస్టల్ మేనేజరు శ్రీ యస్ రామస్వామిగారు స్వాగతం ఇచ్చారు

శ్రీ రామారావుగారు తమ ఉపన్యాసములో అన్ని వర్గములకు చెందిన ఈ విద్యార్థులు బహుమాన్యులు మేనేజమెంటువారి కొంటున్న శ్రద్ధను కొనియాడారు విద్యార్థులు తమ సదస్సుకాలమును పద్దెనిమిదోగంట చేసుకొని గౌతమబుద్ధుని పేరు సార్థకము చేయవలసినదిగ కోరినారు

ఈ హాస్టలు పూరిపాకలలో ఉండటం గోదావరిమధ్య, ఇట్టిసంగతు ప్రతిదాదు ఉదారంగా విరాళము ఇవ్వవలసినదని విజ్ఞప్తిచేస్తూ, హాస్టలు బిల్డింగు నిర్మాణానికి కొంత కొరకు నాట్య ప్రదర్శనము ద్వారా పూర్తిసహాయం చేసెదనని వాగ్దానం చేశారు

'చిత్తూరులో కొద్దివర్షం'

చిత్తూరు, మే 4: నిన్న సాయంత్రం కొద్దిగా వర్షం (అర్ధ వర్షము) పడినది బహుకాలంగా ఎదురు చూడు చున్న రైతులందరూ పడిన తుపర్షధారను అనుభవిస్తూ ఆనందంగా ప్రజలు భావించుచున్నారు

స్వామి సీతారాంరాజు

మద్రాసు, మే 5: స్వామి సీతారాంగారు కడపరిపాలనంగా నేటిసాయంత్రం రెండ్లూరునుంచి ఇక్కడికి కారులో వచ్చారు శుభోదయం వచ్చి కేవలం పన్నెండు గంటలు ఇక్కడ ఉండదలిచారు. ఆంధ్ర మహిళా సంస్థ వారి నిమిత్తమే వారికి తగిన మర్యాదలు చేయడం జరిగింది

జాతీయోద్యమ మహాత్మ్యగాంధి శ్రీధరకవి జయంతి ఉత్సవాలకు ఇంకా 18 వ తేదీన తెనాలిలోనే, చీరదల ఘనంగా విద్యార్థులు జూన్ 10 తేదీలో కార్యదర్శి డి పంతేశ్వర పురారి చేత వరల్డ్ స్టూడెంట్సు ఫెడరేషను సభా సంపూర్ణపరచెనని కార్యదర్శి తెలుపుతున్నారు.

అసెంబ్లీ కాకినాడ నియోజకవర్గం ఉపఎన్నిక

8 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

కాకినాడ, మే 5: కాకినాడ (రిజర్వ్డు) నియోజకవర్గంనుంచి మద్రాసు ఎసెంబ్లీ సభ్యత్వానికి జరిగే ఉపఎన్నికలో పోటీచేయుటకు యీ దినము ఎనిమిదిమంది అభ్యర్థులు యువాళ రెవెన్యూ డివిజనల్ జ్ఞాపకము నిటర్నింగ్ ఉద్యోగిఅయిన ఆదిశేషయ్యగారియెదుట నామినేషను పత్రాలు చేశారు నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరిరోజు ఈనాటే దాఖలు చేసినవారిపేర్లు — శ్రీయుతులు కంచర్ల దామోదరయ్య (షెడ్యూల్డ్ తరగతుల ఫెడరేషన్) సూరా మీరయ్య (రాష్ట్ర) వ్యవసాయ కూలీ యూనియన్) కె లక్ష్మణరావు (కమ్యూనిస్టు) పూడా వెంకటరావు (స్వతంత్ర) పామ్ రామమూర్తి (స్వ) పూడా రామారావు (స్వ) రెడ్డి కామయ్య (స్వ) ఇ. కృష్ణమూర్తి (స్వ)

కోయంబత్తూరునుండి పార్లమెంటుకు ఉపఎన్నిక

కోయంబతూరు, మే 5: టి ఏ రామలింగం చెట్టియారు మరణించడం వల్ల కోయంబత్తూరు నియోజకవర్గమునుండి పార్లమెంటు స్థానానికి ఉపఎన్నిక జరుగనున్నది ఈ స్థానానికి ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఒక సోషలిస్టు ఒక కమ్యూనిస్టు, మరుగురు స్వతంత్రులు మొత్తం 7 గురు నేడు నామినేషన్లు దాఖలు చేశారు కాంగ్రెస్ పక్షాన శ్రీ ఎస్ ఎస్ లింగన్, సోషలిస్టు పక్షాన టి ఎస్, చిన్నదురై, కమ్యూనిస్టుపార్టీ పక్షాన శ్రీమతి పార్వతీ కృష్ణన్ పోటీ చేస్తున్నారు శ్రీ జి డి నాయుడు, అమ్మాసైగిరి దురు, శ్రీ అయ్యారామన్, ఆర్ కనదప్పన్ స్వతంత్రులు

ఈ నేడీన నామినేషన్ల పరిశీలన జరగనున్నది నామినేషన్ల ఉపసంహరణకు / ఆఖరు తేదీ 11 వారింగు 14 తేదీన జరుగుతుంది

సుబ్రహ్మణ్యంగారి అనర్హత తొలగింపు

విజయనగరంనుండి పార్లమెంటుకు ఎన్నికైన పోషలిస్టు

న్యూఢిల్లీ, మే 5: విజయనగరం నియోజకవర్గమునుండి పార్లమెంటుకు ఎన్నిక అయిన శ్రీ శే సుబ్రహ్మణ్యం (సోషలిస్టు) గారి అనర్హతను ఎలెక్షను కమిషనువారు తొలగించారు. పిన్నిక భస్తులను దాఖలు చేయడంలో ఆలస్యమవడంవల్ల శ్రీ సుబ్రహ్మణ్యం, అతని ఏజంటు ఆనర్హతకు పాత్రులైనారు. ఈ విషయాన్ని కమిషను గత కొద్దిరోజుల క్రిత ప్రకటించింది కాని ఆయనకద్దనుండి విజ్ఞప్తులు వచ్చినమీదట కమిషను తన ఆజ్ఞ వ్యతిరేకించి అయనకొరకు అయనకు విజయవుమొక్క అనర్హతను తొలగించింది.

కలకత్తాలో గాలి వాన

ఇద్దరి మరణము

కలకత్తా, మే 5: నేటిరాత్రి కలకత్తా పరిసరాలలో వీచిన బలమైనగాలి ఇద్దరు మరణించారు పలువురు గాయపడ్డారు ఇక్కడికి 16 మైళ్ళ దూరమున నున్న బరాంపూరులో కొబ్బరి చెట్లు ఒక పాలబాయియింటి పై పడ్డవి పాలబాయి తీ(త్రనాయుడురిలాలు తిరువాతి అతడు మరుక్షణంలో మరణించాడు ఇక్కడికి 20 మైళ్ళదూరమున్న నున్న హైవేటులో ఒక కారు చెట్టు సమీపాన గాలూలిండి ఒక మనుషుని ఇంటి నే మరణించింది. గాలి గంటకు 88 మైళ్ల వేగంతో వీచినందువల్ల అనేక యింట్లు కప్పులు లేచిపోయాయి. రంగూన్ నుండివస్తున్న ప్రయాణీకుల విమానము, ఢాకానుండి వస్తున్న మరికొన్ని విమానములు వాతావరణము విమానాశ్రయంలో దిగలేకపోయెను

ఒరిస్సాలో బియ్యం మిగులు

అదనంగా 2500 టన్నులు మద్రాసుకు కేటాయింపు

విశాఖపట్టణం, మే 6 కడివరకు కేటాయించిన 87 వేల టన్నులుగాక కలహండి జిల్లానుంచి అదనంగా మరో 2500 టన్నుల బియ్యమును, ఒరిస్సా ప్రభుత్వం మద్రాసు రాష్ట్రానికి కేటాయించి పూరిజిల్లానుంచి 3 వేలటన్నుల బియ్యాన్ని మద్రాసు రాష్ట్రానికి కేటాయించవలసిందిగా ఆ జిల్లా కలెక్టరు ఒరిస్సా రేషన్యూబోర్డుకు వ్రాశారు ఈ కోటాలు, యిదివరకు మద్రాసు రాష్ట్రానికి కేటాయించిన 3600 టన్నులకు అదనమైనవే ఈ 86 వేలటన్నులు పోను ఇంకా 15 వేలటన్నుల బియ్యం ఎగుమతికి మిగిలిఉన్నదని, ఈ మిగులు యావత్తూ మద్రాసు రాష్ట్రానికి యివ్వదలచామని ఒరిస్సా ప్రభుత్వం తెలియజేసింది: కేంద్రప్రభుత్వం ఎరక లేకుండానే, పైన పేర్కొన్న రెండు కలహండి పూరిజిల్లాల కోటాలను ముందే తేలుకోటాలక్రింద ఒరిస్సాప్రభుత్వం మద్రాసు రాష్ట్రానికి పంపుచున్నట్లు తెలుపుచున్నది (స్వ వి)

రవాణా సలహాసంఘ పునర్నిర్మాణం

మద్రాసు, మే 5: మద్రాసు నగరపు గవర్నమెంటు బస్సు సర్వీసు రవాణా సలహా సంఘాన్ని తిరుగు పేర్కొన్న పక్షములతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసింది వీరినభ్యర్థిత్వం ఒక సంవత్సరంపాటు ఉంటుంది

చైర్మెన్: శ్రీ కె. ఆర్. మీనాక్షిసుందరం, ఆర్థికశాఖ సెక్రటరీ. అధ్యక్షుడు, ఆర్థికశాఖ రవాణామీనాక్షిసుందరం కార్యదర్శి 1 మద్రాసు రవాణా కమిషనరు, 2 పోలీసు డిప్యూటీ కమిషనరు (ట్రాఫిక్, లైసెన్సింగ్), 3. మద్రాసు కార్పొరేషన్ మేయరు లేదా ఆయన నూచించే ప్రతినిధి, 4. శ్రీ సి రాజాగారాజుస్వామి ఎం. ఎల్ ఎ 5 శ్రీ ఎ ఎం. సంబంధం ఎం. ఎల్. ఎ, 6 శ్రీ ఎస్. రంగరాజాచారి (సీనియర్ పత్రికా), 7 మద్రాసు కమ్యూనిటీ పనివారల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె ఎస్ జానకిరామన్, 8 శ్రీ బి డి వి రామస్వామి, 9 శ్రీమతి రమ. రఘునందన్ కేరన్ 10 శ్రీమతి పద్మావతి రాఘవన్ బి, ఎ, బి. యల్, 11 ఎల్ జి ఒ సంఘం అధ్యక్షుడు శ్రీ కె కృష్ణమూర్తి మీనన్, 12 భారత విద్యార్థుల జాతీయసంఘం కార్యదర్శి శ్రీ ఎస్ ఎస్ రాజమన్నార్, 13 విద్యాశాఖ నూపరిటెండెంటు శ్రీ రాజా కె శ్యామరావు.

ఈ సంఘం కేవలం సలహాసంఘం గానే వ్యవహరిస్తూ, మద్రాసునగరంలోని బస్సు సర్వీసుకు సంబంధించిన బస్సురూట్లు, ఛార్జీలు, ప్రయాణీకులకు పడుపాయాలు, బస్సులలో ప్రకటనలు తగిన విషయాలు సూచించి, సలహాలనిస్తుంది పనివారల సంక్షేమం, వేతనాలు తగిన విషయాలతో ఈ సంఘానికి ప్రమేయంలేదు.

సూలు సంపకం

మద్రాసు, మే 3: మదరాసు ప్రభుత్వంవారు యీ దినంగా ప్రకటిస్తున్నారు: మదరాసు సిటీకి సులభ మూమూలుగా కేటాయించవలసిన సూలు 22,500 వేళ్ళు అంటే, 1952 మార్చి నెలదతిగా నిర్ధారణలో 10,151½ వేళ్ళు వరకు పరిశ్రమలవారికి, పిటిలో వ్యాపార సంస్థలద్వారా జిల్లాలకుజరిగిన పరపరా 8,658½ వేళ్ళు మిలుల డిపోల ద్వారా జరిగినది 2,346 వేళ్ళు ఇది చేనేత సంఘాలద్వారా జిల్లాకు కేటాయించిన 186 వేళ్లు స్వతంత్రసంఘాలు చేతిపనివారికి పరపరాచేసేందుకు మద్రాసు చేతిపనివారిప్రాయిక కార్మిక సంఘానికి కేటాయించిన కోటాగా 2,398½ వేళ్ళు మిగిలిన కోటాగాజులకు 1,428½ వేళ్ళు, పెద్దలకు పరపరాచేసేందుకు మిస్సిక్కాళ్ళకు పరపరాచేసినది 240 వేళ్ళు.

గౌ॥ పంజీవయ్యగారు

మద్రాసు, మే 5: మద్రాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి గౌ॥ కె పంజీవయ్యగారు నిన్న ఉత్తరాంధ్ర పర్యటనకు ఎం ఎల్. ఏ గారులతో కలిసి సన్నిధియేటరు ప్రాంతాల్లో ఉన్న చేనేతవారి గుడి సెలు చూసి వారి కష్టనష్టాలు తెలుసుకున్నారు. నిటికి ఇతర కోరికలున్నవారు వాటిపట్ల కష్టాలు చెప్పుకోగా మంత్రిగారు తాము చేయగల సహాయము తప్పక చేస్తామని చెప్పారు.

సమ్మాళ్ళాపురపేట కార్పొరేషను స్కూలు

మద్రాసు, మే 5: సమ్మాళ్ళాపురపేట కార్పొరేషను స్కూలు పెద్దల పిల్లలకు కేక్ వేడుక జరిగింది. ఈ సందర్భమున విద్యావిషయక ప్రదర్శనమును కార్పొరేషను స్కూల్ ఇన్స్పెక్టరు శ్రీ వి కృష్ణారావు ప్రారంభించారు ప్రదర్శనలో విద్యార్థులు చేసిన వారికృషివి వారు మెచ్చుకున్నారు వారాంతం 5 గ. శ్రీ జి. జగన్నాథం వాయిదాగారి అధ్యక్షతను సభ జరిగింది. కార్పొరేషను డిప్యూటి మేయరు శ్రీమతి అహల్యా పరాశరం గారు బహుమతులు పంచిపెట్టారు సభకు విల్లుపురం తిరుచినాపల్లి 4000 మంది హాజరైనారు పిల్లల విందుతో ప్రదర్శనంకూడ జరిగింది.

దక్షిణ భారత సంస్కృత పండితుల సంఘం

మదరాసు, మే 5: తిరువళిక్కేణిలో నుండే దక్షిణ ఇండియా సంస్కృత పండితుల సంఘం సర్వసభ్య సమావేశం నిన్న జరిగి యీ క్రింది వారు కార్యవర్గమునకు ఎన్నుకోబడ్డారు, పోషకులు శ్రీ కే యస్ రామస్వామిశాస్త్రి అధ్యక్షులు శ్రీ కే యల్ వి శాస్త్రి ఉపాధ్యక్షులు శ్రీ కే టి ఇ, వుపాధ్యాయార్ శ్రీ ఏ ఆర్, కృష్ణమూర్తిగారు కార్యదర్శి శ్రీ కె టి పార్థసారథి అయ్యంగారు జాయింటు కార్యదర్శి శ్రీ యస్ కే యస్ శ్రీ డి శ్రీనివాసాచారియార్ కమిటీ సభ్యులుగా కే సుబ్బ ఎన్నుకోబడ్డారు

సంఘమునొక్క కార్యక్రమ వివరిక ఆయవ్యయాపద్దులలెక్కలను ఈ సంఘం వారు ఆమోదించారు శాస్త్రి ప్రభుత్వము విద్యా శాఖాధికారులు సంస్కృతి శాఖకు తగిన ప్రాధాన్యమిచ్చి విద్యా సంస్థలలో నిర్బంధముగా సంస్కృతభాషలకు తగినట్లు చేయవలెనని అధికారులకు విన్నవించబడింది. సంఘ కార్యక్రమములగూర్చి పత్రికలకిస్తున్న ప్రచురణకు ఎవరికొరకు కృతజ్ఞతను తెలుపుతూ సంఘంవారు తీర్మానించారు.

క్రీడా రంగం

ఆంధ్రఫుట్‌బాల్ టూర్నమెంటు

రాజమండ్రి, మే 5: నేడు ఆంధ్రఫుట్‌బాల్ టూర్నమెంటు పైబ్రిల్లలో మద్రాసు సదర్న్ రైల్వే జట్టు రాజమండ్రి సదర్న్ రైల్వే జట్టును ఓడించింది (3 0) మద్రాసు అటగాళ్లు జోసెఫ్, దొరైరాజ్, శేషూర్, రాజేంద్రన్‌లు ఈ మూడు గోలులూ చేశారు

రాజమండ్రి జట్టు గోల్ కీపర్ బాబూరావు చాలా చక్కగతతో గోలును కాపాడుటంవల్ల, ఇంతకుమించి గోలులు కాకుండా పరిపోయింది (స్వ వి)

హైదరాబాదు ఫుట్‌బాల్

హైదరాబాదు, మే 5: నేడిక్కడ ప్రాంతీయమయిన ఆలిండియా కాకా షీల్డ్ (కెడెట్స్) ఫుట్‌బాల్ టూర్నమెంటు మొదటి కొండపోటీ కాందుతో తిరుమలగిరి స్కౌట్స్ జట్టు కోల్ట్ (ట్రాన్స్‌పోర్ట్) జట్టును ఓడించింది (1-0) ఇదే కాండములో బాల్ గూడా ఎల్ ఎల్ ఎస్ జట్టు సెవన్ మస్కటీర్స్ జట్టును ఓడించింది (2-0)

హైదరాబాద్ టెన్నిస్

ప్రస్తుతం ఇక్కడ ఆర్ ఆర్ సి గ్రౌండ్సులో జరుగుతున్న రైల్వే రిక్రియేషన్ క్లబ్ హండికాప్ టెన్నిస్ టూర్నమెంటులో ఇప్పటివరకూ జరిగిన పోటీల ఫలితాలు ఈ విధంగా ఉన్నవి

సింగిల్స్‌లో ఎస్. వెంకటేశ్వరరావు వెంకట్రావునూ, జి పర్యాసారాయణ సౌందరరాజన్‌నూ తోలేసింగం కళాధరరావునూ, జి పర్యాసారాయణ టి రామారావునూ, శేషగిరి ధర్మరాజునూ ఎస్ వెంకటేశ్వరరావు మధుసూదన్‌నూ ఓడించారు

డబుల్స్‌లో తోలేసింగం, కులకర్ణి రామారావులు జి పర్యాసారాయణ, మధుసూదన్‌లనూ, శేషగిరి రావ్, కళాధర్ జాన్‌లు పొందరరాజన్ క్రిష్టోఫర్‌లనూ ఓడించారు

మైసూర్ స్టేట్ టెన్నిస్

బెంగుళూరు, మే 5: ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న మైసూర్ స్టేట్ జూనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేటిఫలితాలు యీ విధంగా ఉన్నవి

స్త్రీల సింగిల్స్ సెమిఫైనల్స్‌లో మిస్ ఇందిరా నారాయణరావు మిస్ సిద్దనూర్‌నూ, మిస్ మూలతి విజయనగరం రాజకుమారినీ ఓడించి, ఫైనల్స్‌లో పోటీచేయబోతున్నారు

మధుర ఈతపందెం

మధుర, మే 5: మధుర ఫ్రెండ్స్ యంగ్ ఎ అస్సోసియేషన్ మ

రే డి యో

మే 8 గురువారం

బి జ య వా డ

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 మద్రాసు (బి) వరె 7 30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥ ॥

మ॥ 1 మద్రాసు (బి) వరె 1 30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 విద్వాన్ (బి)

సా॥ 5 30 ఎస్ అప్పుపూర ఎస్ వరవ్వతి (అంటగా కాలు) 5 50 వెన పూడి వెంకటేశ్వర రావు గ్రాం 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణం 6 20 గీతమంజరి (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం ధీరజమీరే (అనువాద) విశేషాల వ్యవసాయగోష్ఠి ప్రకటనలు దరణ వాతావరణం 7 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి గంగరాజు వెంకటేశ్వరు 7 30 సంగీతకచేరి 7-45 ఎస్ అప్పుపూరి ఎస్ వరవ్వతి కర్మచక్రం నాటిక ఎస్ వి ఆర్ కృష్ణమాచార్య 8 అంగమున వా॥ 9-15 గీతావళి గంగరాజు వెంకటేశ్వర్లు

మ ద్రా సు (ఎ)

ఉ॥ 7 భాగవతం 7-15 తమిళమున వా॥ 7 30 అంగ్రామం ఎస్ రామచంద్రన్ 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 టి ఎస్ కోకిలం 1 మహాకుండలి ఓ పెళ్లికూతురా (పాట) (నవరస పెళ్లిసమయాలో (ప్రసంగం) పి వరోజపి దేవి అప్పగించకపాట పోరతి 1 30 గీతమంజరి (బి) 1 40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (బి) 2 తమిళమున వా॥ 2 10 హిందీపాఠము (తమిళం) 2 30 సక్రగ్రహకృతుల 4 మద్రాసు (బి) వరె 4 30 పాశ్చాత్య సంగీతము (బి)

సా॥ 5 30 ఆర్ రాజగోపాలదాసు నాదస్వరం 6 ఆంగమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణం వాజేజ్య వా (ఆంగ్లం) 6-20 మీనాక్షి రామకృష్ణన్ (బి) రవీంద్రన్ ఎస్ 7-15 తమిళమున వా॥ 7-30 పాటపుస్తకం (ప్రసంగం (తమిళప్రసంగం) 7-45 మద్రాసు (బి) వరె 8 విజయవాడవరె 9 అంగమున వా॥ మద్రాసు రేడియో ప్రారంభకరళ (ఆంగ్ల ప్రసంగం) 9 30 మద్రాసు (బి) వరె 10 పాశ్చాత్యసంగీతం (బి)

మ ద్రా సు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) 7 30 మద్రాసు (ఎ) వరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గానమంజరి (బి) 1-50 తెలుగున వా॥ 2 బిత్రాలా విలయ నిద్రామదు 2-10 హిందీపాఠము 2 30 మద్రాసు (ఎ) వరె 4 ఎస్ రామమూర్తి (గాత్రం) 4-30 మద్రాసు (ఎ) వరె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6 30 పాశ్చాత్యసంగీతం 6-30 గ్రామస్థుల కార్యక్రమం ధీరజమీరే (అనువాద) విశేషాల వ్యవసాయగోష్ఠి ప్రకటనలు దరణ వాతావరణం 7 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7 30 పాశ్చాత్యపుస్తకము ప్రకాశకుడు ప్రసంగం 7 45 గీతమంజరి (బి) 8 శేషకచేల జానపదగేయాలు 8 15 తాగం తానం పల్లవి 9 మద్రాసు (ఎ) వరె 9 30 ఎస్ శంకరన్ 10 గానమాలిక (బి)

హై ద్రా బా డ్

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 శాస్త్రీయ సంగీతం 7 45 పొరంగి క్యాయం హాస్పేస్ 8 అంగమున వా॥ 8-15 గీత్ విశ్వనాథ్ 8 30 తుమ్రీ దాద్రా ఎమ్ ఎ రవూఫ్ 8 50 పొరంగి క్యాయం హాస్పేస్ 9 ఉర్దూలో వా॥

మ॥ 12 30 భక్తిరసకేశవే (బి) 12-50 మనోహరస్వరమున వా॥ 1 పి పంపాన్ 1 30 ఆంగ్లమున వా॥ 1 40 గీతమంజరి 1-50 తెలుగున వా॥

సా॥ 5 30 బాలవినోదం 6 ఆంగమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు 6 15 గీత్ భజన్ ఎమ్ ఎ. రావూఫ్ 6 45 గ్రామసీమ కన్నకా పరమేశ్వరి (బి) 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ బాంక్ ఎక్కౌంట్ (నాటిక) సీమ (బి) విశేషాల మార్కెట్ దరణ వాతావరణం 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8 15 పంపాన్ వక్త (ఉర్దూలో వార్తాసమీక్ష) 8-30 టి తరంగ్ హుసేన్ మహమ్మద్ 8-40 ఆ జపీ భజన్ ఎమ్ ఎ రవూఫ్ 9 ఆంగమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 మీరు కోరినపాటలు (బి).

పెండరు నోటీసు

బి జడ్ హైస్కూలు, చిత్తూరు

లో రు. 58,000 ల అందజా ఖరీదుగల ఒక కట్టడము నిర్మించుటకు సీలు వేసిన టెండర్లు 17-5-1952 నేడు సాయంత్రం 6 గంటలవరకు కోరడమైనవి. స్పెసిఫికేషన్లు ఇతర వివరములు హెడ్ మాస్టరుగారి వద్దనుండి పొందవచ్చును. టెండరు పెట్టేటప్పుడు రు 5/- లు చెల్లించి పొందవచ్చును.

పంచవారు చేయబడిన ఖరీదుకు 2½% బయానా సొమ్ము పోస్టు ఆఫీసులో ధరావతు చేయవలెను.

చిత్తూరు, 30 4 52 } కరెస్పాండెంటు

పెండరు నోటీసు

గుంటూరు జిల్లా రేపల్లెతాలూకా కూచవరపూడి గ్రామములో వేంచేసియున్న శ్రీ విదుర్నా (ప్రకాశ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానమునకు యీ క్రింద వ్రాయబడిన పనులకు సీలు టెండర్లు 10 రు-52 తీసుకొనబడును వివరములు

1 షుతపుదొడ్డికి కాంపౌండు వాలు కు రు 8400/-
2 యజ్ఞశాల కు రు 8800/-
3 కాంపౌండ్ వాలు కు
4 సిమెంటు ఫ్లాస్టరింగు
అలయం ముందు కడప రాయి పరచుటకు రు 1260/-
ఎనిమేమను వేసిన మొత్తం రు 28460/-

5 పర్ సెంటు డిపాజిట్టు చేయవలయును

పులిగడ్డ రామచంద్రరావు, శ్రీ విదుర్నా (ప్రకాశవిశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం ట్రస్టీ

30 4-52 కూచవరపూడి

32 సంవత్సరముల అనుభవముగల రెడ్డి అండ్ కో., (రజిస్టర్డ్) సత్యమేహదర్శకోగనిపుణులు కుష్ఠు, బొల్లి కిగ్యారంటీచికిత్స తులుగు ఉచితము రెడ్డి అండ్ కో., గూడలపురం (సమీపములు తూగోజిల్లా)

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు జమా ఖర్చులు

ఎన్నికల ప్రచారానికి 170 వేల రూ ల ఖర్చు

విజయవాడ, మే 6 నిన్న ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో ఆమోదింపబడిన జమాఖర్చుల ఆడిట్ రిపోర్టాధికారం ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకూ, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం 225505 రూ లు ఖర్చు పెట్టింది రాబడి 132505 రూ లు ఆదాయం మించి 93 వేల రూ లు ఖర్చు పెట్టింది 225505 రూ ల మొత్తం 41453 రూ లు ఆఫీసు నిర్వహణకున్నూ 65 గుర్తు కాంగ్రెసు అభ్యర్థులకు ప్రచారం నిమిత్తం సహాయం చేసి 67500 రూ లు కలసి 171765 రూ లు ఎన్నికల నిమిత్తమున్నూ 39750 రూ లు కాంగ్రెసు వారపత్రిక నడుపుటకున్నూ, 37034 పెద్దలూ పర్యటన సందర్భంలోనూ, మిగతాది పల్లెసీటీకున్నూ ఖర్చు చేయబడింది

సంవత్సరాంతాన నిల్వ ఉన్న మొత్తం 44 వేల రూ లు ఈ ఆడిట్ రిపోర్టును పధివారి ఆమోదానికి సంజీవ రెడ్డిగారు ప్రతిపాదించగా, మూగంటి బాపిరెడ్డిగారు లేచి, యీ జమాఖర్చు లెక్కలు సకళ్లను చాలా ముందుగా నే, ఎక్కువలకు అందజేసి ఉండాల్సిందని, అన్నారు

ఎన్నికల ప్రచారమునకు కొన్ని మోటారు బండ్లను అమ్మి పెద్దామని అధ్యక్షుడు సూచించగా బంగవపలి (పరిధి వెంకటసుబ్బయ్య, అబండు, రాయలసీమ క్షామనివారణకు వినియోగించాలని సూచించారు ఈ సూచన అంగీకరింపబడింది జమాఖర్చులు ఆమోదింపబడినవి (స్వ వి)

బందరు మోటారు కార్మికుల సమావేశం

కనీసవేతనాన్ని నిర్ణయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

బందరు, మే 3 కృష్ణాజిల్లా బందరు శాఖ మోటారు కార్మికులసంఘ వార్షిక సమావేశం ఏప్రిల్ 26, 27 తేదీలందు బుట్టయ్య పేట హాలులో జరిగింది ఆంధ్ర రాష్ట్ర మోటారు కార్మిక యూనియను అధ్యక్షుడు యం సీతారాం బాయ్ గారు అధ్యక్షత వహించారు

కార్మికులు స్వశక్తిపై ఆధారపడవలెగాని, రాజకీయ ప్రభుత్వ మేదో త్రివ్వి తలకెత్తుతుందనే ఆశ పెట్టుకోరాదని, సీతారాం బాయుడుగారు సలహాయిచ్చారు, బలమైన ట్రేడ్ యూనియన్ పనిచేయుచోట సమ్మెకు తావు లేదని, వి వి గిరిగారు అన్నమాటలను జ్ఞప్తిచేశారు

మోటారు కార్మికుల విషయంలో మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనములు కార్మికుల కుటుంబ పోషణకు ఎంతమాత్రము చాలలేదనీ, ప్రభుత్వం ఆ ప్రకటనను ఉపసంహరించుకొని కార్మిక సంఘాల సహకారం కనీసవేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు కృష్ణా జిల్లాబోర్డు ట్రాఫిక్ బోర్డులలో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు

మోటారు కార్మికులకు కలవులు బోనస్సులు ప్రావిడెంటు ఫండు గ్రాట్యుటీ మొదలైనవి విధిగా యివ్వాలని, అలా యివ్వడానికి అంగీకరించిన వారికే మోటారు లైసెన్సులివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు

బాలభటోద్యమ వ్రాధాన్యం

మంత్రి పట్టాభిరామారావుగారి అభిభాషణ

మద్రాసు, మే 5 మద్రాసు ప్రభుత్వ గ్రామాభివృద్ధిమంత్రి బులుసు పట్టాభిరామారావుగారు మైలాపూరు శివాజీ బాలభటవర్గ వార్షిక సమావేశంలో నిన్న సాయంత్రం మాటలాడుతూ సుదరాసు ప్రభుత్వం సెకండరీ పాఠశాలల్లో కేడెట్ కోర్సును విస్తృతం చెయ్యడానికి తీర్మానించినదనీ, ఈ ఏడాది కొత్త సబ్-యూనిట్లు ప్రారంభింప మంజూరు చేసి దని చెప్పారు

శ్రీ పట్టాభిరామారావుగారు తమ ప్రసంగంలో ఇల్లూ చెప్పారు 28 ఏండ్ల క్రితం మీరు ప్రారంభించిన ఉద్యమం జయప్రదం అయినందుకు సంతోషిస్తున్నాను బాలభటోద్యమం వ్యాప్తి చెందాలనిఇవాళకొత్తగా చెప్పవలసిందేమి లేదు బాలభటోద్యమంవల్ల పిల్లలకు శిక్షణ, సహకారం, ఐకమత్యం, మున్నగు సుగుణాలన్నీ అలవడినవు శీలం బాగుపరచడానికి ఇది చక్కని అవకాశం ప్రస్తుతం సైనిక సూత్రాలకు ప్రజలు అంతగా కట్టుబడటం లేదు ప్రతిచోటఅవిశ్వాసం, అసూయ పెచ్చు పెరిగి పోయినయి భారతదేశాన్ని పునః చక్కనిబాటపై పునర్నిర్మాణం చెయ్యాలి విద్యార్థులు భటోద్యమ నిబంధనలు పాటించి వర్తించాలి అప్పుడు దేశం ఇప్పటికన్న బాగుపడుతుంది ప్రతిపిలవాడు, పిల్ల బాలభటోద్యమంలో చేరితే దేశానికి మంచి భవిష్యత్తు ఉండగలదు "

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street Madras



కోదండం నుయ్యి పునరుద్ధరణ (బంగోలు)

ఏకైక జలాధారంగా వున్న కోదండనుయ్యి దగ్గిరికి బిందెలు బుచ్చుకుని తరలారుచున్న జనం.

కోదండం నూతినుంచి నీళ్లు తెచ్చుకుంటున్న జనం.

బావిదగ్గిర కలహాలు లేకుండా అందరికీ నీళ్లు అందేలాగు, అజమాయిషీ చేస్తున్న పురపాలకసంఘ బాధ్యులు — శ్రీ కె సత్యనారాయణగారు (కమిషనర్) శ్రీ కె వీరాస్వామినాయుడుగారు (కౌన్సిలర్)

ఒంగోలు నీటిఎద్దడి

ఒకే ఒక నుయిందారా ప్రజలకు జలాధారం

ఒంగోలు, మే 3 ఒంగోలు ప్రజలు అనుభవించుతున్న నీటి కరువును నివారించటానికి పురపాలక సంఘం అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు ఏనాటి నుంచో పాడుబడివున్న 'కోదండం నూతిని' అతి వ్యయప్రయాసల కోర్చి బాగు చేయించారు ఇది చాలా పెద్ద నుయ్యి దీనికి సుమారు 30 వేల గాలనుల వరకూ నీటిని అందించగలదు ప్రస్తుతం ఒంగోలు ప్రజలందరికీ ఈ నూతి నీరే ఆధారంగా వుంది

ఇదిగాక యితరత్రా నీరు లభించే పాత కొళాయిలను అన్వేషించటానికి గాను పురపాలక సంఘం ఒక ప్రత్యేక కమిటీని నియమించారు ఫలితాలు ఎక్కువ కలగకపోయినా వున్నా, చాలా ధనాన్ని వ్యయంపర్చి ఇంకా చాలా బావులను పునరుద్ధరించటానికి ప్రయత్నించుతున్నారు ఈ తరుణంలో ప్రభుత్వం గాని, మిలిటరీశాఖ గాని ఒకటి రెండు 'పవర్ డ్రిల్స్' పురపాలక సంఘానికి పంపితే అందజేసు గలిగితే యెక్కువ వీలుగా వుంటుంది (ఒక విలేఖరి)

ఇచ్చాపురం తాలూకాలో నీటి ఎద్దడి

ఇచ్చాపురం తాలూకా కాంగ్రెసు కార్యదర్శి ఎత్తివేసిన సమావేశం ఇటీవల శ్రీ పడ్డి రామచంద్రం గారి అధ్యక్షతను జరిగింది రాయలసీమ క్షామనివారణ గాను 80 వేల గాయతు తాలూకా మొత్తం ఒక కారం రోజులలో పూర్తిగా వసూళ్లు చేసి పంపించుటకు తీర్మానించారు

ఈ తాలూకాలో నీటి యెద్దడి చాలా విషమంగా పరిణమించుచున్నందున, యిచ్చాపురం బాహుదానది వద్ద టాంకు కట్టించి పైపులద్వారా యీ వూళ్ళకు త్రాగు నీటి సౌకర్యం కల్పించవలసి వచ్చినదని (ప్రభుత్వమును కోరుచూ తీర్మానించారు

అనంతపురం బ్యాంకులో చోరీ ప్రయత్నాలు

అనంతపురము, మే 5: అనంతపురము కో-ఆపరేటివు టవున్ బ్యాంకులో యీ 1 వ తేదీ రాత్రి ఎవరో ప్రవేశించి బీగములు తీసి ఇనుపపెట్టెలు తెరచి కాగితములు, రికార్డులు చిందర వందరచేసి పోయారు బ్యాంకులో పనగు గాని సొమ్ములు గాని ఏమీ యేమీ లేవు కాబ ఏమీ అపహరింప బడలేదని తెలిసినది మరుసటి ఉదయము పోలీసువారికి ఈ విషయము ఫిర్యాదు చేయబడినది

కృష్ణానది నీటిమట్టం

ఈ 8 వ తేదీ ఉదయం విజయవాడ వద్ద కృష్ణానది నీటిమట్టం అపాయట్టపు 2 3 అడుగులు దిగువగా ఉంది

ఆంధ్రభారతి హరిజనసంఘం

మద్రాసు, మే 5 ఆంధ్ర భారతి హరిజన సంఘమును పెరుమాళ్ కోయిలలో విధి అరుక పంగులోని 14 సెంటరు ఇంటికి మార్చుటకు కార్యవర్గం 4 తేదీన శ్రీ ఎ. రఘులు అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు.

కర్నూలుజిల్లాలో నీటికరవు నివారణకు సైనిక కృషి ప్రారంభం

ప్రజా సహకారానికై సైనికాధికార్ల విజ్ఞప్తి· కుల మత భేదాలు పాటించవద్దని హితవు

కర్నూలు, మే 5 ఈ జిల్లాలో క్షామపీడితమైన తాలూకాలలో నీటి ఎద్దడి నివారణకు, సైనికదళాల కృషి నేటినుంచి ప్రారంభమైంది

యే యే ప్రాంతాలలో యెన్నెన్ని బావులు లోతుగా త్రవ్వాల్సింది ఒక కార్యక్రమం తయారు చేసుకోడానికి గాను, జిలాకలెక్టరు పి మూర్తిరావు గారు, నిన్న క్షామప్రాంతాలడిప్యూటీ కలెక్టర్లను, తహసీల్దార్లను, తిదితర ఉద్యోగులను రావించి ఒక ప్రత్యేక సమావేశం యేర్పాటు చేశారు

సైనికాధికారులు, లెఫ్టినెంటు కర్నల్ ముతెశాన్స్, లెఫ్టినెంటు కర్నల్ ఎ ఎల్ తిర్వార్, లెఫ్టినెంట్ డి ఎస్ రావుగారలు యివాళ యిక్కడికివచ్చి యీ సమావేశంలో పాల్గొన్నారు అసిస్టెంటు కలెక్టరు వాసుదేవ్, మార్కాపురం డిప్యూటీ కలెక్టరు జి భీమశంకరన్ నంద్యాల డిప్యూటీ కలెక్టరు ఎ డి మాణిక్యమణి గారలు కూడా హాజరైనారు

జిల్లా కలెక్టరు మూర్తిరావుగారు సైనికాధికారులకు స్వాగతం చెబుతూ నీటి కరవు నివారణ కృషిలో సైనికులకు అధికారులు ప్రజలు సహకరించవలసినదని హామీ యిచ్చారు

స్వయం సహాయమే ముఖ్యం

రాయలసీమ క్షామ నివారణలో సైనిక సహాయ చర్యలను యాభత్తు బడిచే సర్వాధికారిగా నియమింప బడిన లెఫ్టినెంటు కర్నల్ ముతెశాన్స్ గారు సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజలు స్వయం సహాయంపై ఆధారపడాలని దానికి అంతా సైన్యమే చేసి పెడుతుందని చేతులు ముడుచుకొని కూర్చోవడం మంచిది కాదని అన్నారు బావులనుండి మిలిటరీ ట్రక్కులలో నీళ్లు నింపడంలోనూ, సైన్యం పనియై చేసే నీరిగాక ఎడ్లబండిపై నీళ్ళు తోలి తెచ్చుకొనుటలోనూ ప్రజలు సైనికులతో సహకరించవచ్చును పనిమీదపంపి ఉన్న బావులు మొదలైన వాటినుండి, సైన్యం ట్రక్కులలో, నీరులేని ప్రాంతాలకు నీరుపంపేయిచేస్తున్నది కొనిప్రజలు ఒక క్రమశిక్షణతో మెలగడం లేదు నీటి ట్రక్కు కనిపించగానే, కుండలతో బాలలతో ట్రక్కు పైకి ఎగబాకి, చాలా నీరు వృథా చేస్తున్నారు అంత తరపగా క్యూలో నిలబడితే ఎక్కడి వంతు వచ్చినప్పుడు వాళ్లకు నీరు సులభంగా దొరకుతుంది కాబట్టి క్రమశిక్షణతో క్యూలో నిలబడడం చాలా అవసరం" అని హెచ్చరించారు

నీరు పంపిణీచేసేముంగు అంగులో క్లోరిన్ కలపబడింది లేదనీ స్థానికోద్యోగులు తనిఖీ చేయాలని యీయన చెప్పారు

గ్రామస్థులలో కుల మత నిర్వేషాల పల మంచినీటి పంపకం విషయంలో సైన్యం ప్రయత్నిం క్లిష్టమౌతోందని నీటికరవు కోజిల్లోగూడా యీ విభేదాలు చాలా ఆశ్చర్యకరంగా ఉన్నవని లెఫ్టినెంట్ కర్నల్ తిల్వార్ అన్నారు

అందరికీ నీరుఅవసరమైనా హరిజనులకు ప్రత్యేకం బావులు ఉండాలనటంలో అర్థంలేదు ఊళ్ళో బావుల్లో హరిజనులకు నీళ్లు తోడు కోవిధ్వంసమైన, హరిజనవాడల్లో బావుల్నే సైనికులు ముందుగా లోతుచేస్తున్నారు ప్రజలు కుల మత స్వేషాలను త్యజించేట్లు, పరస్పర సహకారం అలవర్చుకునేట్లు అధికారులు తగు కృషి చేయాలి" అని యీయన హెచ్చరించారు,

బావుల త్రవ్వకం విషయం ప్రస్తావిస్తు యిలా అన్నారు కర్నూలుజిల్లాలో నూతులను లోతు చేయడానికి ఒక పటాలం ప్రత్యేకం పనిచేస్తుంది 3, 4 నెలల ఒక పర్యాయం నూతులనులోతు త్రవ్వే పని ప్రారంభిమవుతూంది బాంకరికి నిపుణులను మామూలు కూలీ పనికి నియోగించి వారికి కిస్తి వృథాచేయదలుచుకోలేదు కాబటి, మామూలు కూలీపనులకు అవసరమైనచోట్లా కూలీలు తగినంతి మంది దొరకే యేర్పాటు చేయాలి "

అని యీయన అధికారులను కోరారు

అతిరుపాతి, జిల్లాకలెక్టరు మూర్తిరావుగారు, ఆయా తాలూకాలలో లోతుగా త్రవ్వవలసిన బావులజాబితా యిచ్చారు ఈజాబితా ప్రకారం మొత్తం 60 బావులు లోతుచేయాల్సి ఉన్నవి అందులో మార్కాపురం తాలూకాలో 21, కంభం తాలూకాలో 32, కోయిలకుంట్ల తాలూకాలో 8, బనగానపల్లి సబ్ తాలూకాలో 4 సైనికులు యీ 60 బావులకు వచ్చే సెలలో పరాలు ప్రారంభిమయ్యేలా గా పూర్తిచేయగలిగితే కాలవలసినంత నీరు లభ్యమౌతుందని కలెక్టరు గారన్నారు మీ మీ ప్రాంతాలలో సైనికులకు కావలసిన సహకారం యాచిస్తూ ఇవ్వండని, సహకారానికి వచ్చిన అధికార్లకు, కలెక్టరు గారు అదేశాలిచ్చారు అంతటితో సమావేశం సమాప్తి అయింది

కర్నూలుజిల్లాలో బావులను లోతు చేసేపని రేపటినుంచి ప్రారంభిమవుతుందనీ, ముందు మార్కాపురం తాలూకాలో బావులను లోతుచేస్తామని లెఫ్టినెంట్ పణిక్కర్ అధిపత్యాన ఒక పటాలం సోమవారంనాడు మార్కాపురం చేరిందనీ కర్నూలు జిల్లాలో నీటిక్షామం తీవ్రంగా లేనందుకే అన్ని జిల్లాలకంటె, లభ్యమౌతూన్నదనీ ప్రారంభించబడుతున్నదనీ తిల్వార్ పలికారు వచ్చిన సెలలో పర్షాలు ప్రారంభమయ్యేదాకా పనిజరిగిస్తామని తిల్వార్ అన్నారు.

రాయలసీమ క్షామనిధి

సోంపేట తాలూకా పౌరుల విరాళాలు

సోంపేట, మే 2 ఈ తాలూకాలో రాయలసీమ క్షామనివారణ కమిటీవారు రాయలసీమ క్షామపీడితుల సహాయార్థం 150 బస్తాల ధాన్యము, 800 రూ ల రొక్కము వసూలు చేశారు (ఒ వి)

క్షామనివారణకు బళ్లారిజిల్లా బోర్డు విరాళం

బళ్ళారి, మే 1: ఈజిల్లా బోర్డు సమావేశం నిన్నటి రోజు మహాబలేశ్వరప్పగారి అధ్యక్షతన జరిగింది క్షామనివారణ నిధికి రు 2500 ఇస్తూ తీర్మానించారు వ్యవసాయ మంత్రి వాగనగౌడుగారి పటమును బోర్డు ధన సంలో వుంచటానికి తీర్మానించారు

మొన్నను మహాబలేశ్వరప్ప గారు గౌడుగారికి అల్పాహారమిందు చేశారు గౌడుగారు ఈజిల్లాబోర్డు అధ్యక్షుడుగా 3 సంవత్సరాలపాటు చేసిన సేవను శ్లాఘించారు రాయలసీమ క్షామనివారణకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమిస్తే బాగుంటుందని సూచించారు గౌడుగారి కృతజ్ఞతా వాక్యాలతో కార్యక్రమం ముగిసింది

ఆర్, ఏస్ ఎస్ వసూళ్లు

గుడివాడ, మే 1 ఈతాలూకా లింగవరంలో ఆర్ ఎస్ ఎస్ వారు ఈదుపవసూళ్ళు చేశారు కొండపల్లి కృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, హరిశ్చంద్రరెడ్డి, సుబ్బరామిరెడ్డి, నాదిరెడ్డి వెంకట్రావురెడ్డి, కాస్ట్రోలురెడ్డి మూలిరెడ్డి వరసింహారెడ్డిగార్లు తలా 1 బస్తా ధాన్యం గాదిరెడ్డి కృష్ణారెడ్డి, రామిరెడ్డి, సీతారెడ్డి, కొండపల్లి పరశురామరెడ్డి, కుటుంబరెడ్డి పోపాని జాగభూషణం, వొప్పుడి కోటయ్య, మూలిరెడ్డి రాఘవరెడ్డి, శోభనాదలపతి రెడ్డిగార్లు తలా 1 బ ధా మూలిరెడ్డి జాగభూషణ రెడ్డి పి శారదం, బ పవన్ముమధుసూదనరెడ్డి, గాదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, కోళ్లరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామిరెడ్డి కుమ్మరభద్రయ్య, చింతయ్య, సంపల్లి రంగారెడ్డి గార్లు తలా 1 బ ధా పోనూరి రఘువరెడ్డి రూ 9 మూలిరెడ్డి కుమారస్వామిరెడ్డి రూ 8 చొప్పర్ల వీరాస్వామి, వెంకయ్య, వెంకటేశ్వర్లు, పరశురామయ్యగార్లు తలా రూ 6 మూలిరెడ్డి గోపాలస్వామిరెడ్డి రూ 5 పరిపల్లి రంగారెడ్డి ధాన్యాన్ని అనంతపురం పంపించేందుకు గుడివాడ తాసిల్దారుగారికి విప్పచెప్పారు

కోటమ్మరెడ్డి (ఎం ఎల్ ఎ) గారి వసూళ్ళు

గుంటూరు, మే 1 ఎం ఎల్ ఎ, టి కోటమ్మరెడ్డిగారు గతి వారం తోటివూడి, మామిళ్లపల్లి దండుమూడి, గయారావారిపాలెంలో సంచారం చేశారు తోట్టెంపూడి గ్రామస్థులు 9 బ బియ్యం, మామిళ్ళపల్లి గ్రామస్థులు 30 బ ధాన్యం రాయలసీమ క్షామబాధితుల సహాయార్థ మిచ్చారు

ఒంగోలు ఆర్ యస్ యస్ వసూళ్ళు

ఒంగోలు, మే 1: రాష్ట్రీయ స్వయంసేవక సంఘమువారు ఇక్కడ యింటింటికి తిరిగి, రూ 500/ లు 7 బస్తాలు బియ్యం వసూలుచేశారు

కడప పట్టణ ఐక్యకరువు నివారణ సంఘం వసూళ్ళు

కడప, మే 1: పట్టణ ఐక్య క్షామ నివారణ కమిటి ఏప్రిల్ 26 వ పంగటి కేంద్రమును తెరచారు ప్రతిరోజు సుమారు 1,000 మందికి పెట్టుతున్నారు రోజుకు సుమారు రూ 55-లు ఖర్చు అవుతున్నది వీరికి ఇందు నిమిత్తం ఈ దినవారు ఆయా నిరాశ్రయులిచ్చారు కాలిటాక్సు (బదర్సు) రు 816 దోని పర్తి నారాయణశెట్టి రు 116, యం డి హుసేన్ & (బదర్సు) రు 116, పి జి యస్ మణి రు 50, పి రమణారెడ్డి లక్ష్మీనారాయణ ఫ్యాక్టరీ రు 100 లు (వ్యాపారము), సూడూరు శ్రీరాములుశెట్టి 2 బ రాగులు 1 బ జొన్నలు జక్కా సుబ్బరాయులుశెట్టి రాయలు అందు కో 75, కోటపాటి మున్నయ్య 2 బ జొన్నలు, యం రామసుబ్బారెడ్డి కోరసుంట్లపలి 1 బ జొన్నలు, 1 బ రాగులు, చిలర వసూళ్లు రు 7

8 మాసాలపాటు నిర్వహించబడిన ఈ కేంద్రానికి పురము లో యుండే దాతలు పుదారముగా ధాన్యము, వస్త్రాలు ఇతర వస్తువులుయిచ్చి అండగా నిలవాలని కమిటివారు ప్రార్థిస్తున్నారు విద్యార్థి ఫెడరేషన్, యువక మండలివారలు వలంటీర్లుగా పనిచేస్తున్నారు

పురం చేరిందని కర్నూలు జిల్లాలో నీటిక్షామం తీవ్రంగా లేనందుకే అన్ని జిల్లాలకంటె, లభ్యమౌతూన్నదనీ ప్రారంభించబడుతున్నదనీ తిల్వార్ పలికారు వచ్చిన సెలలో పర్షాలు ప్రారంభమయ్యేదాకా పనిజరిగిస్తామని తిల్వార్ అన్నారు.

రాయలసీమ క్షుధార్తులకు సహాయం

విజయవాడ, మే 2 రాష్ట్ర ఐక్య క్షామ నివారణ సంఘమునకు లోగడ ప్రకటించినవి కాక ఈ దిగువ విరాళములందినవి: యస్ సేతు మాధవరావు రూ 10, సి హెచ్ యేసుపాదం 40, జె వి కె బలభద్రరావు (తిరగపువలస తాలూకా కమ్యూనిస్టుపార్టీ ద్వారా) 25, వి రామచంద్రరావు 20, తెనాలి తాలూకా బోడిపాలెం గ్రామరైతు సంఘం కార్యదర్శిద్వారా 92-13-6, చింతల సీతారామయ్య 10 తేలప్రోలు రైతుసంఘంద్వారా వచ్చినవి 172 4 7, చిరిగాడురైతుసంఘంద్వారా 10 9-0 అభ్యుదయ బాలబృందం పెలి, కొకునూరు 5 2-0, అంగర హిందూ ఎయిడెడ్ వుపాధ్యాయులు 9, సూరపరెడ్డి రామయ్య 20, బత్తిన ఆదినారాయణ 5, చంద్రపూడెం, ఎలిమెంటరీ స్కూలు వుపాధ్యాయులు బాలురు 6 9 0, కర్నూలుజిల్లా ఆత్మకూరు కమ్యూనిస్టు పార్టీ 17-4 0, జగ్గయ్యపేట మోటారు వర్కర్సు, 'యూనియన్ 5 8-12 0, రాజాఖపట్నం పర్యాటకసంఘం ఉ జోగయ్యగారిద్వారా 18 2-0, పరమారు గ్రామస్థులు చెండుపూడి శివనారాయణరావు పాపోలు వెంకటాచలంగారు తెరి 15, కేరళ్ళ సాంబశివరావు, జాలగంటి ఆంజనేయులు, మామిడి పాటి వెంకటేశ్వరు అర్యపురి జ్ఞానయ్య, వేమూ వెంకటనారాయణగార్లు తలా 10, పూరా బసవయ్య, కొలంగి వెంకటప్పయ్య, తిరపతి రామదాసు, అన్నపరెడ్డి నారాయణ, మువ్వా వెంకటసుబ్బయ్య, కె కళ్ళా రావుగార్లు తలా 5, చిల్లర వసూళ్ళు 6, యస్ వెంకటరెడ్డి 8 పాడు మరియమ్మద్వారా, క్రైస్తవ భిక్షకూటము, కొయ్యూరు 15-2-0, పెనమ: మెట్లకోటయ్య పన్ను 15, జ్యోతి చెక్కయిలిచ్చ, పిచ్చుక పూర్ణచిన బసవయ్య అండ్ పన్ను, కొల్లిపర వెంకటప్ప, యర్రా సుబ్బరామయ్య అండ్ కో తలా 10, పోపూరి వెంకటేశ్వర్లు 5, వీరరూపు నిని కోటేశ్వరరావు 9, జక్కుల త్రిరంగం 5, శ్రీ అగస్త్యేశ్వర రైసుమిల్ 15, ధట్ట జగన్నాథరావు అండ్ కో 5, పుప్పాల కిరధయ్య 10, జంగాటకుల సుబ్బనాగన్న 15, నందిగామామురు 5, అమరావతి టెక్స్టైల్సు 5, ధట్ట సుబ్రహ్మణ్యం, పుప్పగెట్ల వెంకటేశ్వరరావు దళం వసూళు 28, చిల్లర వసూళ్లు 45 4 0, మొగల్ రాజపురం కాట్రగడ్డ మధుసూదనరావు 50 పర్వతినేని వరసింహారావు, కొల్లా సూర్యనారాయణ, పూరి లింగయ్య, పూలిపల్లి కోటేశ్వరరావు, గరికిపాటి సత్యనారాయణ, కనక మేడిల రామారావు, టి కె రామస్వామిగార్లు తలా 5, మూర్కొలుల బాగభూషణం 15, పెదర్ల చంద్రరావు 5, పూడివలి వెంకయ్య 10, కె మూర్తిరావు 5, కె. రాణి-(బదర్సు) 5, ఆర్ వెంక